ఆంధ్రజ్యోతి
www.andhrajyothy.com
నిజామాబాద్
20 మంగళవారం 29 ఆగస్టు 2017





అర్హులందరికీ బతుకమ్మ చీరలు

- జిల్లాకు రానున్న 5,13,739 బతుకమ్మ చీరలు
- 18, 19 తేదీల్లో అన్ని గ్రామాలు, మున్సిపాలిటీల పరిధిలో పంపిణీ చేయాలి
- ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేయాలి
- అధికారులను ఆదేశించిన ఇన్‌చార్జి కలెక్టర్

.....వివరాలు 20లో..



బ్యాంకుల రిక్తహస్తం

(...నేటికీ పూర్తికాని పంటల రుణ లక్ష్యం)


- పంట రుణాల పంపిణీలో బ్యాంకర్ల నిర్లక్ష్యం ◆ జిల్లాలో నేటికీ లక్ష్యాన్ని చేరుకోని వైనం
- ఖరీఫ్‌లో ఇవ్వాల్సింది రూ.1,560 కోట్లు ◆ ఇప్పటి వరకు ఇచ్చింది రూ.935 కోట్లే..
- కేవలం 60 శాతమే చేరిన లక్ష్యం ◆ పంటల బీమాపైనా కొరవడిన స్పష్టత
- అప్పు కోసం తప్పక వడ్డీ వ్యాపారుల వద్దకే పరుగులు పెడుతున్న రైతులు
- ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం, బ్యాంకర్లు స్పందించాలని కోరుతున్న జిల్లా రైతాంగం



ఖరీఫ్ మొదలై మూడు నెలలు గడిచిపోయింది. అయినా నేటికీ జిల్లాలో పంట రుణాల పంపిణీ లక్ష్యం పూర్తికాలేదు. బ్యాంకర్లు నిర్ణయించిన టార్గెట్‌ను చేరుకోలేదు. రైతులు నిత్యం బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నా రుణాల పంపిణీలో మాత్రం వేగం పెరగడం లేదు. వేసిన పంటలకు సైతం బీమా సౌకర్యాన్ని కల్పించడం లేదు. వివరాలు అందజేయడంలోనూ ఆయా బ్యాంకుల అధికారులు నిర్లక్ష్యం వీడడం లేదు. జిల్లాలో ఖరీఫ్‌లో 1560 కోట్ల రూపాయల రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా నిర్ణయించారు. కానీ, గడిచిన మూడు నెలల్లో 935 కోట్ల రూపాయలు మాత్రమే రుణాలుగా ఇచ్చారు. నిర్ణయించిన లక్ష్యంలో కేవలం 60 శాతమే పూర్తి చేశారు. సాధారణంగా రైతులకు ఖరీఫ్ సీజన్‌కు జూన్, జూలై, ఆగస్టు మాసాల్లోనే డబ్బుల అవసరం ఎక్కువగా ఉంటుంది. ఈ నెలల్లోనే రైతుల చేతికి డబ్బు అందకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇకనైనా బ్యాంకర్లు స్పందించి రుణాల పంపిణీని వేగవంతం చేయాలని రైతులు కోరుతున్నారు.

(ఆంధ్రజ్యోతి, నిజామాబాద్)

7లో




సమన్వయ సమితీలలో అధికార పార్టీదే హవా!

- త్వరలోనే గ్రామాల్లో రైతు సమన్వయ సమితిల ఏర్పాటు
- కీలకం కానున్న అధికారపార్టీ నేతల నిర్ణయం ● అనుచరులకే పదవులు!

గ్రామాలలో ఇక అధికార పార్టీ నాయకుల హవా కొనసాగనుంది. రైతు సమన్వయ సమితులు నామినేటెడ్ కావడంతో అధికార పార్టీ అనుబంధ రైతులకే అవకాశం దక్కనుంది. మండల, జిల్లా కమిటీలలో పార్టీ నేతలకే కీలక బాధ్యతలు రానున్నాయి. పార్టీలో ఉన్న కార్యకర్తలు, నాయకుల్లో ఎక్కువ మంది రైతులే ఉండడంతో వారికి కలిసిరానుంది. భవిష్యత్తులో ఈ పదవులే కీలకం కానున్నాయి. ఈ నేపథ్యంలో పలువురు నేతలు ఇప్పటి నుంచే కమిటీలలో స్థానం కోసం పోటీ పడుతున్నారు. ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలను ఎప్పటికప్పుడు కలుస్తూ మంతనాలు కొనసాగిస్తున్నారు.


7



మొరాయిస్తున్న చైల్డ్ ఇన్‌ఫో!

- విద్యార్థుల ఆన్‌లైన్ నమోదుకు తప్పని ఇబ్బందులు
- చైల్డ్ ఇన్‌ఫో వెబ్ సైట్‌ను పట్టించుకోని విద్యాశాఖ
- గడువు ముగుస్తుందని హడావిడి చేస్తున్న వైనం
- సమస్య పరిష్కారానికి చొరవ చూపని అధికారులు
- సైట్ పనిచేయక కో ఆర్డినేటర్లకూ తప్పని తప్పలు

2



సౌదీలో వలస కూలీల.. అగచాట్లు..

3లో

- స్వదేశానికి రావడానికి నానా తంటాలు పడుతున్న వైనం
- 44 మందికి ఔట్ పాస్‌పోర్ట్‌లు సిద్ధం చేసిన అధికారులు
- పోలీస్ స్టేషన్‌లలో ఇవ్వడానికి ప్రవాసుల వెనుకంజ
- తమవారిని తీసుకురావాలని బాధిత కుటుంబీకుల వినతి

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

టీయూ పరిధిలోకి నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాలు

● ప్రొఫెసర్ విద్యావర్ధిని, టీయూ రిజిస్ట్రార్



ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల కళాశాలలను టీయూ పరిధిలో చేర్చేందుకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని టీయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ విద్యావర్ధిని తెలిపారు. 'ఆంధ్రజ్యోతి'తో ఆమె మాట్లాడుతూ, ఇందుకు సబంధించి త్వరలో ఉత్తర్వులు కూడా రానున్నాయన్నారు. ఇందుకు టీయూ వైస్‌ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ సాంబయ్య చేస్తున్న కృషి మరువలేనిదన్నారు. ఇటీవలే యూనివర్సిటీ వీసీ, రిజిస్ట్రార్ల సమావేశంలో ఉన్నత విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి ఈ విషయంపై సానుకూలంగా స్పందించారన్నారు.

ఆంధ్రజ్యోతి: కొత్త కోర్సుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారా?

రిజిస్ట్రార్: విద్యార్థుల శ్రేయస్సును దృష్టిలోనుంచుకుని విశ్వవిద్యాలయంలో పూర్తిస్థాయిలో భవన నిర్మాణాలు పూర్తయిన అనంతరం కొత్త కోర్సులను అందుబాటులోకి తీసుకురానున్నాం. ఎమ్మెస్సీ జువాలజీ, పొలిటికల్ సైన్స్, హిస్టరీ కోర్సులను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు వీసీ సహకారంతో కృషిచేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: ప్రజాప్రతినిధుల సహకారం యూనివర్సిటీకి ఏ విధంగా ఉంది?

రిజిస్ట్రార్: డిప్యూటీ సీఎం, రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి, జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు యూనివర్సిటీ అభివృద్ధికి చొరవ చూపాలని ప్రతి సమావేశంలో కోరుతున్నాం. ప్రజాప్రతినిధులు విద్యార్థులకు ఉన్నత విద్యాభ్యాసమందించేందుకు కావాల్సిన సౌకర్యాలపై సీఎం దృష్టికి తీసుకురావడంతో సమస్య సత్వర పరిష్కారానికి సాధ్యమవుతుంది.

ఆంధ్రజ్యోతి: ఇప్పటివరకు యూనివర్సిటీ అభివృద్ధికి ఎన్ని కోట్ల నిధులు వచ్చాయి?

రిజిస్ట్రార్: యూనివర్సిటీ అభివృద్ధికి ఇప్పటివరకు 50.66 కోట్ల రూపాయల నిధులు మంజూరయ్యాయి. ఇందులో 20కోట్ల 66లక్షలు వేతనాలు, 30కోట్ల 6లక్షల రూపాయలు అభివృద్ధి పనుల కోసం వెచ్చించడం జరిగింది.

ఆంధ్రజ్యోతి: సైన్స్ బ్లాక్ కోసం ఎన్ని కోట్లతో ప్రతిపాదనలు పంపారు?

రిజిస్ట్రార్: టీయూలో సైన్స్ బ్లాక్ నిర్మాణానికి ఇటీవలే 24కోట్ల రూపాయలతో ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపడం జరిగింది. అంతేకాకుండా ఇంజనీరింగ్ కళాశాల అనుమతి కోసం ఈసీ సమావేశంలో నిర్ణయించాం. స్పోర్ట్స్ కాంప్లెక్స్ కోసం కూడా 3కోట్ల 10లక్షల రూపాయలతో ప్రతిపాదనలు అందజేయడం జరిగింది.

ఆంధ్రజ్యోతి: బిక్కనూరు సౌత్ క్యాంపస్‌లో ఫిజిక్స్ బ్లాక్‌కు ప్రతిపాదనలు పంపారా?

రిజిస్ట్రార్: బిక్కనూరు సౌత్ క్యాంపస్‌లో కెమిస్ట్రీ భవన నిర్మాణానికి రూ.4 కోట్లు, ఫిజిక్స్ బ్లాక్ నిర్మాణానికి రూ.3కోట్లు, జియో ఇన్ఫర్మేటిక్స్ భవనం, మాస్ కమ్యూనికేషన్ భవన నిర్మాణానికి రూ.2కోట్ల 50లక్షలతో ప్రతిపాదనలు పంపాం. అలాగే సౌత్ క్యాంపస్‌లో పరిపాలనా భవనానికి కోటీ 5లక్షల రూపాయల మంజూరుకు ప్రతిపాదనలు పంపించాం. ఇందులో కెమిస్ట్రీ, ఫిజిక్స్ బ్లాక్ పనులు ప్రారంభమయ్యాయి.

ఆంధ్రజ్యోతి: మెయిన్ క్యాంపస్‌కు పరీక్షల నియంత్రణ విభాగానికి అనుమతి కోరారా?

రిజిస్ట్రార్: విశ్వవిద్యాలయంలో ప్రధాన క్యాంపస్ డిచ్‌పల్లిలో పరీక్షల నియంత్రణ విభాగానికి 4కోట్ల రూపాయలు, గెస్ట్‌హౌస్ నిర్మాణానికి 2కోట్లు, క్యాంటీన్ నిర్మాణానికి 1.2 కోట్లు మంజూరుచేసే విధంగా ఈసీ సమావేశంలో ఉన్నతాధికారులకు నివేదికలు అందజేశాం. అంతేకాకుండా ఆడిటోరియం నిర్మాణానికి కూడా నిధులు ఇవ్వాలని కోరాం. వర్సిటీ ఉన్నతాధికారులు సానుకూలంగా స్పందించారు.

ఆంధ్రజ్యోతి: హెల్త్‌సెంటర్ పనులు ఏ విధంగా జరుగుతున్నాయి?

రిజిస్ట్రార్: రెండు కోట్ల రూపాయలతో టీయూ ప్రధాన క్యాంపస్‌లో అధునాతన విధానంలో నిర్మిస్తున్న హెల్త్ సెంటర్ నిర్మాణం పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. 1.6 కోట్ల నిధులతో వైస్ ఛాన్స్‌లర్ అతిథి గృహ నిర్మాణం పనులు కూడా ప్రారంభయ్యాయి. త్వరలో పనులు పూర్తికానున్నాయి.

ఆంధ్రజ్యోతి: విశ్వవిద్యాలయ పరిధిలోకి నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల కళాశాలలు ఎప్పుడు వచ్చే అవకాశం ఉంది?

రిజిస్ట్రార్: ఈ విద్యాసంవత్సరం నుంచే ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల డిగ్రీ కళాశాలలను టీయూ పరిధిలో కలిపేందుకు చర్యలు తీసుకుంటున్నాం. దేవాదాయశాఖమంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, అటవీశాఖమంత్రి జోగు రామన్న, ఎంపీ కల్వకుంట్ల కవిత ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు. ఇందుకు సంబంధించిన ఫైల్ సీఎం కార్యాలయంలో ఉంది.

ఆంధ్రజ్యోతి: హరితహారం మొక్కల సంరక్షణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

రిజిస్ట్రార్: కలెక్టర్ చొరవతో రెండులక్షల మొక్కలు హరితహారంలో నాటడం జరిగింది. విశ్వవిద్యాలయంలో భూమి అభివృద్ధి కోసం 20లక్షల రూపాయలు మంజూరుచేస్తానని కలెక్టర్ ఇటీవలే హామీ ఇచ్చారు. మొక్కల పెంపునకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. ఉపాధి హామీ సిబ్బంది ద్వారా మొక్కలకు ప్రతిరోజు కావాల్సిన నీటిని పైపుల ద్వారా అందిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: వర్సిటీ అభివృద్ధికి ప్రభుత్వం సహకారం అందిస్తుందా?

రిజిస్ట్రార్: తెలంగాణ పేరుతో ఉన్న యూనివర్సిటీని అభివృద్ధి పథంలోకి తీసుకువచ్చేందుకు కావాల్సిన చర్యలు ప్రభుత్వం తీసుకుంటుంది. ఇందుకోసం యూనివర్సిటీ సమావేశాలు, బడ్జెట్ వివరాలను ఎప్పటికప్పుడు అడిగితెలుసుకుంటుంది.

- డిచ్‌పల్లి

హరిత వనంలా ఏడో బెటాలియన్

● మంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకున్న కమాండెంట్ సాంబయ్య






బెటాలియన్‌లో మొక్కలు నాటుతున్న పోలీస్ సిబ్బంది

డిచ్‌పల్లి: ఒకవైపు శాంతిభద్రతల పరిరక్షణ కోసం అహర్నిశలు కృషిచేస్తూ, అదే స్థాయిలో హరితహారం కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తిచేసి, నాటిన మొక్కలను సంరక్షిస్తూ హరితహారం అవార్డును తెలంగాణ ఏడో బెటాలియన్ కైవశం చేసుకుంది. ఇందుకుగానూ, మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి చేతుల మీదుగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కమాండెంట్ సాంబయ్య అవార్డును అందుకుని మన్నలను పొందారు. ఇంతవరకు ఇక్కడ కలెక్టర్‌గా పనిచేసిన యోగితారాణా సూచన మేరకు బెటాలియన్‌లోని ఖాళీ స్థలాల్లో సుమారు 50వేల వరకు మొక్కలను నాటి, వాటి సంరక్షణ కోసం ప్రత్యేక చర్యలు బెటాలియన్ అధికారులు తీసుకుంటున్నారు. అంతేకాకుండా నాటిన ప్రతీ మొక్కను కాపాడేందుకు పోలీసులకు కూడా బాధ్యతలను అప్పగించారు. బెటాలియన్ చరిత్రలోనే మూ డో విడత హరితహారంలో 50వేల వరకు మొక్కలను నాటి, జిల్లాకే బెటాలియన్ అధికారులు ఆదర్శంగా నిలిచారు. నిజామాబాద్ రేంజ్ డీఐజీ శివశంకర్‌రెడ్డి, సీపీ కార్తికేయ, కలెక్టర్ యోగితారాణా, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, ఎమ్మెల్సీ వీజీగౌడ్ తదితరులతో మొక్కలు నాటించి, వారికి గుర్తుండే విధంగా నాటిన మొక్కల వద్ద వారి పేర్లను సైతం కమాండెంట్ సాంబయ్య ఏర్పాటుచేయించారు. శిక్షణ కానిస్టేబుళ్లతో ప్రతీరోజు నాటిన మొక్కలను కాపాడే విధంగా నీళ్లుపోయడం, వాటి సంరక్షణ బాధ్యతలు చూసే విధంగా ఐదుగురు పోలీసు అధికారులకు బాధ్యతలను అప్పగించి, మొక్కల పెంపకం పట్ల బెటాలియన్ కమాండెంట్ చూపుతున్న శ్రద్ధ అందరినీ ఆకర్షితులను చేస్తోంది. నాటిన మొక్కలు మూగజీవాల పాలుకాకుండా రక్షణ కోసం కంచెలను సైతం ఏర్పాటుచేయించి, మొక్కలను చిన్నపిల్లల్లా పోషిస్తున్నారు. గతంలో బెటాలియన్ కమాండెంట్‌గా పనిచేసిన గోపీనాథ్‌రెడ్డి బెటాలియన్‌కు వనమిత్ర అవార్డు తీసుకురాగా, ప్రస్తుత కమాండెంట్ సాంబయ్య హరితహారం అవార్డును అందుకోవడం గమనించదగిన విషయం. బెటాలియన్ ప్రధాన రహదారుల చుట్టూ, ఆసుపత్రి, పాఠశాల, బెటాలియన్ పరిపాలనా భవనం, స్వాగత తోరణాల వద్ద ఎక్కడ చూసినా పచ్చటి మొక్కలతో బెటాలియన్ హరిత వనంలా విరాజిల్లుతోంది. ప్రభుత్వం హరితహారం ఏర్పాటుచేయకముందే బెటాలియన్‌లో మొక్కల పెంపకాన్ని యుద్ధప్రాతిపదికన పోలీసు అధికారులు చేపట్టి కాలుష్య రహిత బెటాలియన్‌గా తీర్చిదిద్దడంలో ముందున్నారు. బెటాలియన్ నలువైపులా నాటిన వందలాది టేకు, మామిడి మొక్కలు ఎంతగానో ముచ్చటగొలుపుతున్నాయి.

ఏడో బెటాలియన్‌ను హరిత బెటాలియన్‌గా మార్చేందుకు పోలీస్ సిబ్బందితోపాటు విద్యార్థులు, మహిళలు, పోలీసు అధికారుల కృషి మరువలేనిది. అందుకే ఇంతవరకు ఇక్కడ కలెక్టర్‌గా పనిచేసి ఇటీవలే హైదరాబాద్‌కు బదిలీపై వెళ్లిన యోగితారాణా కమాండెంట్ కృషిని గుర్తించి మంత్రి చేతుల మీదుగా హరితహారం అవార్డును అందించడంలో సఫలీకృతులయ్యారు.

మొరాయిస్తున్న 'చైల్డ్ ఇన్‌ఫో'

● విద్యార్థుల సంఖ్య ఆన్‌లైన్‌కు తప్పని ఇబ్బందులు ● పట్టని విద్యాశాఖ



చైల్డ్ ఇన్‌ఫో సైట్ ఇదే..

బోధన్: జిల్లాలో ప్రతీయేటా విద్యాసంవత్సరం ప్రారంభంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థుల పేర్లను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాల్సివుంటుంది. ఇందుకోసం సర్వశిక్షాఅభియాన్ తరపున 'చైల్డ్‌ఇన్‌ఫో' అనే ప్రత్యేక సైట్‌ను ఏర్పాటుచేశారు. ప్రతీయేటా విద్యాసంవత్సరం ప్రారంభంలో పాఠశాలలో కొత్తగా చేరిన విద్యార్థులు, పాఠశాలల నుంచి వెళ్లిపోయిన విద్యార్థుల పేర్లను చైల్డ్‌ఇన్‌ఫో ద్వారా ఆన్‌లైన్ చేయడం, ఆన్‌లైన్ నుంచి తొలగించడం సహజమైన ప్రక్రియ. చైల్డ్‌ఇన్‌ఫో కోసం అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు యూజర్ ఐడీలు, పాస్‌వర్డ్‌ను విద్యాశాఖ కేటాయించింది. ఆయా పాఠశాలల యాజమాన్యాలు తమ పాఠశాలల యూజర్ ఐడీ, పాస్‌వర్డ్‌లకు వెళ్లి కొత్తగా పాఠశాలలో చేరిన విద్యార్థుల వివరాలను చైల్డ్‌ఇన్‌ఫోలో నమోదు చేయాల్సివుంటుంది. నెలరోజులుగా చైల్డ్ ఇన్‌ఫో ప్రక్రియ ప్రారంభమైంది. ఈ ప్రక్రియ ప్రారంభమైనప్పటినుంచి మొరాయిస్తూనే ఉంది. సర్వశిక్షాఅభియాన్ రూపొందించిన చైల్డ్‌ఇన్‌ఫో సైట్ ఎప్పుడుచూసినా పనిచేయడం లేదన్న సంకేతాలే వస్తాయి. చైల్డ్‌ఇన్‌ఫోను పర్యవేక్షించేందుకు ఎంఎస్‌ఐ కోఆర్డినేటర్లు, అన్ని మండలాల్లో విద్యాశాఖ తరపున పనిచేస్తున్నవారికి సైతం తలనొప్పి తప్పడం లేదు. చైల్డ్‌ఇన్‌ఫో సైట్ పనిచేయక ఎంఎస్ కోఆర్డినేటర్లు ఇబ్బందులు పడుతున్నారు. చైల్డ్‌ఇన్‌ఫో సైట్ పనిచేయకుండా ఆన్‌లైన్‌లో పిల్లల పేర్లు ఎలా నమోదు చేయాలని అటు ప్రభుత్వ ఉపాధ్యాయులు, ఇటు ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ప్రశ్నిస్తున్నాయి. చైల్డ్ ఇన్‌ఫో నమోదుకు ఆగస్టు 15 చివరి గడువంటూ విద్యాశాఖ ఉన్నతాధికారులు హడావిడి చేశారు. ఆ తర్వాత గడువు 20వ తేదీ వరకు పొడగించారు. చివరకు ఈ నెలాఖరంటూ ఆల్టిమేటం జారీ చేశారు. కానీ ఇరవై రోజులుగా అసలు చైల్డ్‌ఇన్‌ఫో సైటే పనిచేయడం లేదు. తాజాగా సెప్టెంబరు 5వ తేదీ వరకు గడువు పొడగిస్తున్నట్లు విద్యాశాఖ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. చైల్డ్‌ఇన్‌ఫో సైట్ పనిచేయకుండా గడువు ఎంత పొడగించినా ఏం లాభమని అటు ప్రభుత్వ ఉపాధ్యాయులు, ఇటు ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ప్రశ్నిస్తున్నాయి. చైల్డ్‌ఇన్‌ఫో సైట్ పనిచేయక ఆన్‌లైన్‌లో పిల్లల పేర్లు నమోదు చేసుకోలేక అటు ప్రభుత్వ, ఇటు ప్రైవేటు బడులు నానా అవస్థలు ఎదుర్కొంటున్నాయి. ఇవేవీ పట్టదన్నట్లుగా జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారులు మాత్రం చైల్డ్‌ఇన్‌ఫో నమోదుచేయని పాఠశాలలకు నోటీసులు జారీ చేస్తామని, కఠిన చర్యలు తీసుకుంటామని ప్రకటనలిస్తుండటం హాస్యాస్పందంగా మారింది. చైల్డ్‌ఇన్‌ఫో సైట్ పనిచేయడం లేదని క్షేత్రస్థాయి నుంచి ఫిర్యాదులు వస్తున్నా మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకోకుండా విద్యాశాఖ ఉన్నతాధికారులు హడావిడి ప్రకటనలు చేస్తుండటం గందరగోళానికి దారితీస్తుంది. ఇప్పటికైనా చైల్డ్‌ఇన్‌ఫో సైట్ సక్రమంగా పనిచేసేలా విద్యాశాఖ అధికారులు చర్యలు చేపట్టాల్సివుంది. హడావిడి ప్రకటనలు ఆందోళనలు కలిగించడం తప్పా ఎలాంటి ప్రయోజనం చేకూరదని విద్యాసంస్థల యాజమాన్యాలు పేర్కొంటున్నాయి.ఈ సైట్ సక్రమంగా పనిచేసేలా జిల్లా విద్యాశాఖాధికారులు చర్యలు చేపట్టాల్సివుంది. లేకుంటే నిర్ణీత గడువులోగా జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు చైల్డ్‌ఇన్‌ఫో నమోదు చేయడం అందని ద్రాక్ష అయ్యే అవకాశముంది.

ఆధ్యాత్మికం

ఆహారంలో ఆరోగ్యలక్ష్మి

నిజామాబాద్ కల్చరల్: ఆహారంలో మనసుకు హాయి, మనశ్శాంతిని కలిగించే సంపద దాగివుంటుంది. చమరు, పాయసం, చారు దంతాల్లోనుండే చెడు గుణాలను దూరం చేస్తాయి. నాలుకతో చప్పరించే లేహ్యములన్నీ ఆయుష్షును పెంచుతాయి. పాలు, కొబ్బరినీరు, మజ్జిగ, తీగల ద్వారా కాచే పండ్లలో ఆరోగ్యలక్ష్మి ఉండి, మనిషికి సంపద కలిగిస్తుంది. ఇలా ఆరోగ్యాన్ని, సంపదనిచ్చే ఆహారాన్ని తీసుకోవడంతో ఆరోగ్యలక్ష్మి సదా ఉంటుంది.

- విజయ్, పండితుడు

లీడర్ వాయిస్

పాత పెన్షన్ విధానాన్నే కొనసాగించాలి..

● దయాసింగ్, పీఆర్టీయూ మండల ప్రధాన కార్యదర్శి



ప్రభుత్వ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్నే కొనసాగించాలి. కొత్త పెన్షన్ విధానంతో 2003లో నియామకమైన ఉపాధ్యాయులకు తీవ్ర అన్యాయం జరుగుతుంది. అదేవిధంగా ప్రభుత్వ ఉపాధ్యాయులకు హెల్త్‌కార్డులు మంజూరుచేయడంతో పాటు ప్రతి జిల్లా కేంద్రంలో వెల్‌నెస్ సెంటర్లు ఏర్పాటుచేసి, ఉపాధ్యాయులకు చికిత్స అందించాలి. కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఔట్ పేషెంట్ విధానంలో ఉపాధ్యాయులకు సేవలందజేయాలి.

- డిచ్‌పల్లి

సౌదీలో వలసకూలీల అగచాట్లు

● స్వదేశం రావడానికి నానా తంటాలు

ఆర్మూర్: బతుకుదెరువు కోసం సౌదీ వెళ్లిన ప్రవాస భారతీయులు స్వదేశం రావడానికి నానా అగచాట్లు పడుతున్నారు. కంపెనీ వీసా మీద వెళ్లి ఇతర పనులు చేసుకుంటున్న వారు స్వస్థలాలకు రావడానికి ఇబ్బంది పడుతున్నారు. స్వస్థలానికి ఎలా వెళ్లాలో వారి తెలియడం లేదు. తెలంగాణకు చెందిన 44 మందికి ఔట్ పాస్‌పోర్టులను రియాద్‌లోని భారత రాయభార కార్యాలయం సిద్ధం చేసింది. వీటిని తీసుకెళ్లి సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఇవ్వాలి. అయితే, పోలీసులకు భయపడి ప్రవాసులు ఇవ్వలేకపోతున్నారు. ఔట్ పాస్‌పోర్టులను ఆయా పోలీస్ స్టేషన్‌లలో సమర్పిస్తే 44 మంది స్వస్థలాలకు చేరే అవకాశముంది. రెండు నెలల క్రితం కూడా ఇలాంటి పరిస్థితే ఎదురైంది. అప్పట్లో సుమారు 20 మందిని సౌదీ ప్రభుత్వం జైల్లో వేసింది. సౌదీలో ఉన్నవారిని స్వస్థలానికి తీసుకురావడానికి చర్యలు



తీసుకోవాలని బాధిత కుటుంబీకులు కోరుతున్నారు.

నితాఖత్ చట్టం అమలు..

సౌదీలో గతంలో ఉన్న పరిస్థితులు ప్రస్తుతం లేవు. నిరుద్యోగ సమస్య పెరగడంతో స్వదేశం వారికి ఉద్యోగాలు కల్పించాలనే ఉద్దేశంతో అక్కడి ప్రభుత్వం నితాఖత్ చట్టాన్ని అమలులోకి తెచ్చింది. ఈ చట్టం ప్రకారం ఆయా కంపెనీలలో సౌదీ దేశీయులకు 10శాతం ఉద్యోగాలివ్వాలి. సుమారు ఐదేళ్లక్రితం ఈ చట్టాన్ని తీసుకువచ్చింది. అంతేగాక అక్రమంగా సౌదీలో ఉంటున్నవారిపై నిఘా పెంచింది. గడువు దాటి ఉంటున్నవారిని గుర్తించి జైల్లో వేస్తున్నారు. నివాసాలలో సోదాలు చేస్తున్నారు. దీంతో అక్కడ ప్రవాసులు ఉండలేకపోతున్నారు. దీంతో స్వదేశం రావడానికి ప్రయత్నిస్తున్నారు.

వెలవెలబోయిన కలెక్టరేట్

● ప్రజావాణికి కేవలం 46 వినతులే ● స్వీకరించిన ఇన్‌చార్జి కలెక్టర్

నిజామాబాద్ అర్బన్: సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం ఫిర్యాదుదారులులేక వెలవెలబోయింది. ఉదయం 11గంటల వరకు ఫిర్యాదుదారులు రాకపోవడంతో ప్రగతిభవన్ బోసిపోయింది. 11గంటల తర్వాత కొద్దిగా ఫిర్యాదుదారులు పెరిగారు. ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి, ఇతర అధికారులు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ప్రజావాణిలో మొత్తం 46 వినతులు నమోదయ్యాయి. ప్రజావాణిలో నమోదైన ఫిర్యాదుల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఇన్‌చార్జి కలెక్టర్ అధికారులకు ఆదేశించారు.



వినతులు స్వీకరిస్తున్న ఇన్‌చార్జి కలెక్టర్

కుల బహిష్కరణను రద్దు చేయాలి..

తమ గ్రామంలోని మాల కుల సంఘాల పెద్దలు తమను అన్యాయంగా కుల బహిష్కరణ చేశారని, తమకు రక్షణ కల్పించి బహిష్కరణను రద్దు చేయాలని మోర్తాడ్ మండలం గాండ్లపేట్ గ్రామానికి చెందిన మామిడిగంగు ఇన్‌చార్జి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. తన కూతురు రమ్యను భర్త వేధించగా కులం పెద్ద మనుషుల వద్ద పంచాయితీ పెట్టానని, కానీ కులపెద్దలు ఒక్కటై తన కూతురు రూ.80 వేలు జరిమానా కట్టాలన్నారని, కానీ మేము ఒప్పుకోకుండా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని అందుకు కుల పెద్దలు కుల బహిష్కరణ చేశారని పేర్కొన్నారు. కలెక్టర్ చొరవచూపి తమకు న్యాయం చేయాలని కోరారు.

క్వారీని రద్దు చేయాలని వినతి..

కమ్మర్‌పల్లి మండలంలోని నర్సాపూర్ పోతుగుట్ట వద్ద సర్వే నెంబర్ 53లో అక్రమంగా నడుస్తున్న క్వారీని రద్దు చేయాలని, ఈ క్వారీకి గ్రామ పంచాయతీ నుంచి ఎలాంటి అనుమతి లేదని గ్రామ సర్పంచ్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.

మండళ్ల సమస్యలను పరిష్కరించాలి..

నగరంలోని అన్ని గణేష్ మండపాల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సార్వజనిక్ గణేష్ మండలి ఆధ్వర్యంలో ఇందూరు ఉత్సవ కమిటీ సభ్యులు ఇన్‌చార్జి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. గణేష్ మండపాల కరెంట్ బిల్ ప్రభుత్వమే భరించాలని, డిజే సౌండ్ సిస్టమ్ కోసం చెల్లించే రుసుము ప్రభుత్వమే భరించాలని కలెక్టర్‌ను కోరారు. మండపాల అధ్యక్ష కార్యదర్శుల ఆధార్‌కార్డు వివరాలు సేకరించడం మానివేయాలని, నగరంలోని రోడ్లకు మరమ్మతులు చేయాలన్నారు. గణేష్ మండళ్ల వాహనాలు గోల్ హన్‌మాన్ మీదుగా పూలాంగ్ చౌరస్తా నుంచి వెళ్లాలని, అన్ని విగ్రహాలు ఒకేచోట నిమజ్జనం చేసేలా చెరువు తవ్వించాలని కోరారు. కలెక్టర్‌ను కలిసినవారిలో ఉత్సవ కమిటీ సభ్యులు ధన్‌పాల్ సూర్యనారాయణగుప్త, బంటు గణేష్, శివకుమార్‌పవార్, శ్రీనివాస్, సతీష్ ఉన్నారు.

బీసీ కార్పొరేషన్ రుణాలు ఇవ్వాలి..

2014-15 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బీసీ కార్పొరేషన్ రుణాలు మంజూరు చేయాలని బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ఇన్‌చార్జి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. వ్యక్తిగత రుణాలతో పాటు 11 ఫెడరేషన్లకు రుణాలు ఇవ్వడం లేదని ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న రుణాలు ఇవ్వాలని వినతిపత్రంలో కోరారు.

పాత డిజైన్‌నే ఉంచాలి..

కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో మంచిప్ప వద్ద ప్రతిపాదించిన ప్రాజెక్టు నిర్మాణాన్ని రద్దుచేసి పాత ప్రాణహిత-చేవెళ్ల నమూనా ప్రకారమే నిర్మించాలని మంచిప్ప-కాళేశ్వరం ప్రాజెక్టు ముంపుగ్రామాల బాధితుల కమిటీ ప్రతినిధులు ఇన్‌చార్జి కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. కొత్త ప్రాజెక్టు వల్ల అనేక గ్రామాలు ముంపునకు గురయ్యే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు.

అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి

ధర్పల్లి: మండలంలోని దుబ్బాక గ్రామంలో సోమవారం గ్రామానికి చెందిన సింధు (22) అనే వివాహిత అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. వేల్పూర్ మండలం రామన్నపేట్ గ్రామానికి చెందిన సింధుకు ధర్పల్లి మండలం దుబ్బాక గ్రామానికి చెందిన ప్రవీణ్‌తో మూడు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. సోమవారం సింధు అనుమానాస్పద స్థితిలో మృతిచెందింది. అయితే, భర్త వేధింపులతో పాటు ప్రవీణ్ అక్రమ సంబంధాన్ని ప్రశ్నించిందనే అక్కసుతోనే తన కూతురిని హత్యచేసినట్లు సింధు తల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. సంఘటనా స్థలానికి తహసీల్దార్ రమేష్, ఎస్సై సురేశ్ చేరుకుని వివరాలను సేకరించారు. తహసీల్దార్ సమక్షంలో శవపంచనామా నిర్వహించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసిదర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సురేశ్ తెలిపారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

నిజామాబాద్ అర్బన్: నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగ అభ్యర్థులకు ఆరు నెలల పాటు రాష్ట్ర బీసీఆర్‌బీ, ఆర్ఆర్‌బీ, ఎస్సెస్సీ పోటీ పరీక్షల కోసం ఉచిత శిక్షణకు వచ్చేనెల 8వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి మోహన్‌రెడ్డి ఒక ప్రకటనలో సూచించారు. అర్హతగల అభ్యర్థులు టీఎస్ఎస్ స్టడీసర్కిల్.ఇన్ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. అక్టోబరు మొదటి వారంలో శిక్షణ ప్రారంభం అవుతుందని, మార్చి 2018 వరకు కొనసాగుతుందని, సెప్టెంబరు 17న జరిగే పోటీ పరీక్షల ద్వారా వంద మంది అభ్యర్థులను ఎంపిక చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

డీ ఫార్మసీ సీట్లకు 1న స్పాట్ అడ్మిషన్లు..


ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో మిగిలిన డీఫార్మసీ సీట్లకు సెప్టెంబరు 1న స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ సరస్వతి ఒక ప్రకటనలో తెలిపారు. బైపీసీ, ఎంపీసీలకు అర్హత కలిగిన మహిళలు మాత్రమే ఈనెల 30, 31 తేదీల్లో కళాశాలలో దరఖాస్తులు పొంది 31 సాయంత్రంలోగా అందజేయాలన్నారు. సెప్టెంబరు 1న ఉదయం 10గంటల నుంచి స్పాట్ అడ్మిషన్ నిర్వహించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె కోరారు.

ఓనం పండుగ సందర్భంగా..

1 నుంచి శబరిమలకు ప్రత్యేక రైలు

ఇందూరు: ఓనం పండుగను పురస్కరించుకుని వచ్చేనెల సెప్టెంబరు 1 నుంచి నిజామాబాద్ నుంచి కొట్టయాంకు ప్రత్యేక రైలును రైల్వేశాఖ నడుపనుందని రైల్వే సలహాసంఘం సభ్యుడు మనోహర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రైలు నిజామాబాద్ స్టేషన్ నుంచి ఉదయం 9.15 నిమిషాలకు బయలుదేరుతుందన్నారు. గత కొన్ని రోజులుగా రైల్వే శాఖకు విజ్ఞప్తులు పంపడంతో రైల్వేశాఖ ప్రత్యేక రైలును కేటాయించిందన్నారు. ప్రత్యేక రైలు నిజామాబాద్, సికింద్రాబాద్ మీదుగా కొట్టయాంకు చేరుకుంటుందని తెలిపారు. ప్రజలు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

••• ప్రాజెక్టుల సమాచారం •••



	గరిష్ట మట్టం (అడుగుల్లో)	ప్రస్తుత మట్టం (అడుగుల్లో)	గరిష్ట నిల్వ (టీఎంసీల్లో)	ప్రస్తుత నిల్వ (టీఎంసీల్లో)	నీటి చేరిక (క్యూసెక్కుల్లో)	విడుదల (క్యూసెక్కుల్లో)
శ్రీరాంసాగర్	1,091.90	1,070.00	90.31	28.871	10,305	50
నిజాంసాగర్	1,405.00	1,385.42	17.802	2.483	1165	611

డయల్ యువర్ సీపీలో ఆరు ఫిర్యాదులు నమోదు

ఖిల్లా: జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ సీపీలో మొత్తం ఆరు ఫిర్యాదులు నమోదైనట్లు పోలీస్ కమిషనర్ కార్తికేయ తెలిపారు. ఉదయం 10గంటల నుంచి 11గంటల వరకు నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ల పరిధిలోని ప్రజల నుంచి వివిధ రకాల సమస్యలపై ఫిర్యాదులు రావడం జరిగిందన్నారు. ఫిర్యాదుదారులతో తాను స్వయంగా సంభాషించి వారి ఇబ్బందులను తెలుసుకున్నానన్నారు. సమస్య పరిష్కారానికి ఆయా ప్రాంతాల పోలీస్ సిబ్బందిని ఆదేశించామన్నారు. అంతేకాకుండా ఫిర్యాదుల పట్ల అధికారులు స్పందించిన తీరును తెలుసుకోవడం జరుగుతుందన్నారు. ఫిర్యాదుల పట్ల స్పందించని అధికారులను ఎందుకోసం జాప్యం జరిగిందో పూర్తిగా కనుకొని వారిని మందలించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్‌పెక్టర్ చామకూరి వెంకన్న పాల్గొన్నారు.



బంగారం ధరలు

బిస్కెట్ బంగారం	10 గ్రాములకు	రూ. 30,400
ఆర్నమెంట్ బంగారం	10 గ్రాములకు	రూ. 30,000
వెండి	10 గ్రాములకు	రూ. 425

సినిమా గైడ్ నిజామాబాద్



లలితమహల్	:	జయ జానకి నాయక 11.15, 2.15, 6.15, 9.15
అశోక్	:	వివేకం - 11.15, 2.15, 6.15, 9.15
నటరాజ్	:	నేనే రాజు నేనే మంత్రి - 11.15, 2.15, 6.15, 9.15
విజయ్	:	ఫిదా - 11.15, 2.15, 6.15, 9.15
శ్రీదేవి	:	ఆనందోబ్రహ్మ - 11.15, 2.15, 6.15, 9.15
దేవి	:	అర్జున్‌రెడ్డి - 11.15, 2.15, 6.15, 9.15

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్

స్క్రీన్ 1 - వివిఐపి-2 - 10.50, 7.35, 10.35
ఆనందో బ్రహ్మ - 1.30. అర్జున్‌రెడ్డి - 4.00
స్క్రీన్ 2 - అర్జున్‌రెడ్డి - 10.20 వివేకం - 04.40
జయ జానకి నాయక - 1.40, 7.40
ఆనందోబ్రహ్మ - 10.30
స్క్రీన్ 3 - అర్జున్‌రెడ్డి - 9.50, 1.20, 7.25, 10.45
నేనే రాజు నేనే మంత్రి - 4.35

- నిజామాబాద్ అర్బన్

హలో..హలో..

ఆర్మూర్ పట్టణ అధికారుల ఫోన్ నెంబర్లు

కమిషనర్	9849904276	ఆర్వో	9849981964	ఏసీపీ	9440795404
మేనేజర్	9849981643	టీపీబీవో	9849370736	ఎస్‌హెచ్‌వో	9440795411
డీఈఈ	9849371147	ఏటీవో	8099867771	ఎస్సై	9440795434
ఎంఏఈ	9849981642	ఎస్‌టీవో	9866809387	ఎంపీడీవో	9849900107
టీపీవో	9849981642	సబ్ రిజిస్ట్రార్	9849031470	ఎంఈవో	9440899033

ఇంటర్వ్యూ

ఇంటి పన్ను వసూళ్లలో వందశాతం లక్ష్యాన్ని చేరుకున్నాం



సుధాకర్‌రెడ్డి, జీపీ కార్యదర్శి, సుర్బిర్యాల్

ఆంధ్రజ్యోతి:సుర్బిర్యాల్ గ్రామ పంచాయతీ డిమాండ్ ఎంత ఉంది. ?

కార్యదర్శి: సుర్బిర్యాల్ గ్రామ పంచాయతీ వార్షిక డిమాండ్ 9లక్షల 79 వేల 78 రూపాయలుంది.

ఆంధ్రజ్యోతి:ఇంటి పన్నుల వసూళ్ల ఎలా ఉన్నాయి ?

కార్యదర్శి: మార్చి నెల 31వ తేదీ వరకు వందశాతం ఇంటిపన్నులు వసూలు చేశాం.వందశాతం ఇంటి పన్నులు చెల్లిస్తే ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు ఫర్ ఫార్మెన్స్ గ్రాటు 2లక్షల 72 వేలు అందజేస్తుందని ప్రజలకు అవగాహన కల్పించాం.వందశాతం లక్ష్యానికి చేరుకున్నాం.

ఆంధ్రజ్యోతి:14వ ఆర్థిక సంఘ నిధులు ఎన్ని మంజూరయ్యాయి. ?

కార్యదర్శి:14వ ఆర్థిక సంఘం నిధులు రూ.12లక్షలమంజూరయ్యాయి. వీటితో డ్రైనేజీలు, పారిశుధ్యం పనులు చేపడుతున్నాం. చెత్త తరలించడానికి ఆటో ట్రాలీని కొనుగోలు చేయనున్నాం.

ఆంధ్రజ్యోతి: సరిపడా పారిశుధ్య సిబ్బంది ఉన్నారా ?

కార్యదర్శి: జీపీకి ప్రస్తుతం ఉన్న పారిశుధ్య సిబ్బందితో పూర్తిస్థాయిలో పని సాధ్యం కావడం లేదు.

ఆంధ్రజ్యోతి: హరిహారంలో లక్ష్యాలను చేరుకున్నారా ?

కార్యదర్శి: తెలంగాణ హరితహారంలో భాగంగా గ్రామానికి 40 వేల మొక్కలు నాటాలని లక్ష్యం కాగా పూర్తిస్థాయిలో మొక్కలు నాటడం జరిగింది.

ఆర్మూర్ రూరల్

రోడ్లు ఇలా.. ప్రయాణం ఎలా ?



ఇదీ రైల్వే బ్రిడ్జివద్ద రోడ్డు దుస్థితి



గోవింద్‌పేట్ వెళ్లే రోడ్డుపై గుంత ఇలా..

ఆర్మూర్ రూరల్ : ఆర్మూర్ మండలం మామిడిపల్లి శివారులో రోడ్లు గుంతల మయంగా ప్రయాణికులకు ఇబ్బందిగా మారింది. ఆర్మూర్ నుంచి భీమ్‌గల్ వెళ్లే రోడ్డుకు పలు చోట్ల గుంతలు వర్షపు నీరు నిలుస్తున్నాయి. గుంతలో నిలిచిన నీరు వచ్చి పోయో వాహనదారులపై పడడం వల్ల అసౌకర్యంగా మారింది. మామిడిపల్లి శివారులో రైల్వేట్రాక్ నిర్మాణంలో ఉంది. ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటు చేసినా తాత్కాలిక రోడ్డు గుంతలు పడి అందులో వర్షపు నీరు నిలిచి వాహనాల రాకపోకలకు వాహనదారులు అవస్థలు పడుతున్నారు. రైల్వే బ్రిడ్జి పనులు సైతం మందకోడిగా సాగుతుండడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. మార్చి 31 తేదీ నాటికి రైల్వే పనులు పూర్తి అయి రైలు సేవలు ప్రారంభమైనప్పటికి బ్రిడ్జి పనులు ఇప్పటికి పూర్తికాలేదు. దీంతో వాహనదారులకు అసౌకర్యంగా వుంది. అదే విధంగా గోవింద్‌పేట్ శివారులో బైపాస్ రోడ్ బ్రిడ్జి సమీపంలో బీటిరోడ్డు గుంతలు పడి వాహన దారులకు తిప్పలు తప్పడం లేదు. ఈ ప్రాంతంలో పలు చోట్ల రోడ్డుకు గుంతలు పడి వర్షపు నీరు నిలుస్తున్నాయి. గతంలో ఒకసారి గుంతలు పూడ్చినప్పటికి కొద్ది కాలంలోనే మళ్లీ యధావిధిగా తయారైంది. సంబంధిత అధికారులు స్పందించి రోడ్డును బాగు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

గుంతల రోడ్డుతో ఇబ్బందులున్నాయి..



మామిడిపల్లి నుంచి గోవింద్‌పేట్ వెళ్లె రోడ్డు గుంతల మయంగా మారింది. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందువల్ల గుంతల్లో నీరు నిలిచి వాహన దారులకు ఇబ్బందిగా మారింది. కొన్ని నెలలుగా పరిస్థితి ఇలాగే ఉన్న అధికారులు మరమ్మత్తులు చేయించలేదు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్లపై గుంతలు పూడ్చివేయించాలి.

- రాజేశ్ , మామిడిపల్లి

పాఠశాల అభివృద్ధికి రూ.12వేల నగదు అందజేత

మాక్లూర్: మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల అభివృద్ధికోసం ఫ్రెండ్లీ యూత్ క్లబ్ సభ్యులు 12వేల నగదును పాఠశాల హెచ్‌ఎం శ్రీహరికి అందజేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ నర్సాగౌడ్, గ్రామస్థులు రమణరావ్‌లతో పాటు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీ ఆకస్మిక తనిఖీ

మాక్లూర్: మండలకేంద్రంలోని కస్తూర్బా బాలికల విద్యాలయాన్ని సోమవారం మండల విద్యాధికారి రాజగంగారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు ప్రభుత్వం అందించాల్సిన భోజనం మెనూ ప్రకారం అందజేస్తున్నారా. అలాగే త్రిఆర్ కార్యక్రమంపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ మెను ప్రకారమే భోజనాన్ని అందిస్తున్నారని త్రీఆర్ ప్రోగాంపై సలహాలు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారి, సిబ్బంది ఉన్నారు.



భోజనాన్ని పరిశీస్తున్న ఎంఈవో

మండల సమావేశాన్ని బహిష్కరించిన ఎంపీటీసీ సభ్యులు

మాక్లూర్ : మాక్లూర్ మండల ఎంపీడీవో సక్రియ నాయక్ విధుల్లో ఉన్నన్ని రోజులు అభివృద్ధి పనులు జరుగవని ఆయనను వెంటనే తప్పించాలని డిమాండ్ చేస్తు ఎంపీటీసీ సభ్యులు తీర్మాణం చేసి సభనుంచి వెళ్లిపోయారు. సోమవారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ గురిజాల శిరీష అధ్యక్షతన ప్రారంభమయ్యింది. ఇట్టి సమావేశానికి అధికారుల తో పాటు సర్పంచ్‌లు , ఎంపీటీసీ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సక్రియనాయక్ హరితహారం పనులపై కొందరు అధికారులు మాత్రమే నివేదిక అందజేశారని మిగితా వారు అందజేయాలని కోరారు. దీంతో ఎంపీటీసీ సభ్యులు లేచి ఆయన ప్రసంగాన్ని అడ్డుకుని తమకు నిధులు లేక ఎలాంటి అభివృద్ది పనులు చేయలేక ప్రజల ఓట్లతో గెలిచినా తాము వారిముందు తలెత్తుకోలేక పోతున్నామని వాపోయారు. అంతే కాకుండా అధికారులు కూడా తమకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని సనీసం అభివృద్ధి పనుల విషయంలో కూడా సమాచారం కూడా అందజేయడం లేదన్నారు. గత మూడు సంవత్సరాలుగా ఒక్క పైస కూడా నిధులు లేక గ్రామాల్లో తిరుగలేని దుస్థితి నెలకొందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఎంపీడీవో సక్రియనాయక్ తమను నిర్లక్ష్యం చేస్తు పైరవికారులకే పెద్ద పీఠ వేస్తున్నారన్నారు. తాము ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ఆయన దగ్గరకు వెళ్తే పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీడీవో ను బదిలీ చేసేంతవరకు తాము ఎటువంటి సమావేశాలకు హాజరు కావద్దని నిర్ణయించుకున్నామని వారు విలేకరులతో తెలిపారు. అంతేకాకుండా ఇట్టి విషయాన్ని జిల్లా కలెక్టర్‌కు కూడా వినతి పత్రం అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అడయందర్, ఎంపీటీసీ సభ్యుల కోరం అధ్యక్షుడు నర్సాగౌడ్, నిలగిరి ధర్మారావు, జంగిడి సతీష్, వినోద, మాలావత్ దేవి, చందర్ నాయక్, షేక్‌హైమత్, గంగాధర్, కోర్డినేటర్ సభ్యులు గౌడ్‌పాష పాల్గొన్నారు.



సమావేశాన్ని బహిష్కరించి విలేకరులతో మాట్లాడుతున్న ఎంపీటీసీ సభ్యులు

బీడీ కార్మికులకు జీవన భృతి పంపిణీ

ఆర్మూర్ రూరల్ : ఆర్మూర్ మండలం దేగాం గ్రామంలో మంగళవారం ప్రభుత్వం మంజూరు చేసినా జీవనభృతి పించన్లను సర్పంచ్ బియాంక్ గణేష్ పంపిణీ చేశారు. గ్రామంలో 40 మంది బీడీ కార్మికులకు జీవనభృతి పింఛన్లు మంజూరు కాగా వాటిని మహిళలకు అందజేశారు. మరో 20 మంది మహిళలకు బీడీ పింఛన్లు మంజూరు రావాల్సి ఉందని సర్పంచ్ తెలిపారు. పింఛన్లు మంజూరు ఇప్పించిన ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

అక్రమ కట్టడాలను నిలిపివేయాలని ఆర్డీవోకు వినతి

ఆర్మూర్ అర్బన్ : ఆర్మూర్ మండలం మామిడిపల్లి చౌరస్తాలో డ్రైనేజీపై నిర్మిస్తున్న అక్రమ కట్టడాన్ని నిలిపివేయాలని సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం ఆర్మూర్ తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావాణిలో ఆర్డీవో శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి దుకాణాలు నిర్మిస్తున్న ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని వెంటనే స్పందించి అక్రమ కట్టడాన్ని నిలిపివేసి యజమానులపై చర్యలు తీసుకోవాలని, ఈ స్థలాన్ని స్వయం కృషిమినిగూడ్స్ ట్రాలిఅడ్డ ,,, కేటాయించాలని మెమోరాండంలో పేర్కొన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఏఐటీయూసీ డివిజన్ కార్యదర్శి ఆరెపల్లి సాయిలు, పింజ శ్రీనివాస్, మన్నాన్, రషీద్, నవాబ్, నాగయ్య, రాజు, లక్ష్మణ్, మారుతి, నరేష్ గౌడ్, విజయ్, శంకర్ పాల్గొన్నారు.



శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు

‘దాడి చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటాం’



ఐలాపూర్‌లో ప్రిన్సిపాల్‌ను విచారిస్తున్న రీజనల్ డైరెక్టర్ సుహాసిని

నంది పేట: ప్రిన్సిపాల్ యాఖినుద్దిన్‌పై దాడి చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఇంటర్మీడియట్ బోర్డు రీజనల్ డైరెక్టర్ సుహాసిని తెలిపారు. సోమవారం నందిపేట మండలం ఐలాపూర్ గ్రామంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆమె సందర్శించారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రిన్సిపాల్ యాఖినుద్దిన్‌పై స్థానికులు దాడి చేసిన ఘటనపై విచారణ జరిపారు. బాధితుడిని విచారించారు. అనంతరం కళాశాల సిబ్బంది, విద్యార్థుల ద్వారా పూర్తి వివరాలు సేకరించారు. అనంతరం ఆమె విలేఖరలతో మాట్లాడుతూ యాఖినుద్దిన్ ప్రిన్సిపాల్‌గా రావడంతోనే విద్యార్థుల శాతం పెరిగిందని, విద్యావ్యవస్థ మెరుగు పడిందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇండియన్ అసోసియేషన్ రాష్ట్ర శాఖ ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టినట్లు సుహసిని తెలిపారు. నివేధికను విద్యాశాఖ కమీషనర్‌కు నివేధిస్తున్నట్లు ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఐవో ఒడ్డెన్న, గ్రామ సర్పంచ్ మీసాల సుదర్శన్ తదితరులు ఉన్నారు.

లెన్స్ స్టోరీ

మూలమలుపుతో ప్రమాదకరం..



ఆర్మూర్ మండలం గోవింద్‌పేట్ శివారులో ఉన్న మూలమలుపు ప్రమాద కరంగా ఉంది. గోవింద్‌పేట్, జాన్కంపేట్ గ్రామాల వద్ద ఉన్న ఈ మూలమలుపు వద్ద అదుపుతప్పి పడిపోయి పలువురు గాయాలపాలయ్యారు. ఆర్మూర్ నుంచి మండల శివారు వరకు గల మూలమలుపులను సరిచేసి ప్రమాదాలను నివారించాలని ప్రజలు కోరుతున్నారు.

ఆర్మూర్ రూరల్

సమ్మె నోటీసు అందజేసిన మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులు

ఆర్మూర్ అర్బన్: తమ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల నేటి నుంచి సమ్మె చేపట్టనున్నట్లు మున్సిపల్ స్టాఫ్, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం ఆర్మూర్ మున్సిపల్‌లో మున్సిపల్ మేనేజర్ రామకృష్ణకు సమ్మెనోటీస్ అందజేశారు. గతంలో ప్రభుత్వం హామి మేరకు సమ్మె విరమించామని, ప్రస్తుతం రెండేళ్ళు గడుస్తు న్నా కార్మికుల సమస్యలు పరిష్కరించకపోవడంతో సమ్మె చేపట్టనున్నట్లు సమ్మె నోటీసులో పేర్కొన్నారు. నోటీసు అందజేసిన వారిలో యూనియన్ నాయకులు ఆరెపల్లి సా యిలు, లింగాపురం బాబారావ్, అర్జున్ , నర్సయ్య, అశోక్, జగర్ , వెంకటేశ్ నవాబ్, పాల్గొన్నారు.

విద్యార్థులకు మీజిల్స్, రుబెల్లా టీకాలు

మాక్లూర్ : మండలంలోని ఏలియానాయక్ తండాలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సోమవారం మీజిల్స్, రుబెల్లా టీకాలు వేసినట్లు వైద్యాధికారి డాక్టర్ సంజీవ్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బందితో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

జాగృతి మండలయూత్ కో-కన్వీనర్‌గా మహ్మద్ మోహిన్

నందిపేట: మండలానికి చెందిన రజినీకాంత్‌ను తెలంగాణ జాగృతి మండల యూత్ కో-కన్వీనర్‌గా నియమితులైనారు. సోమవారం నిజామాబాద్ ఎంపీ కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు జిల్లా యూత్ కో-కన్వీనర్ హరీష్ యాదవ్, పీఆర్‌వోశ్రీకాంత్, ఆర్మూర్ నియోజక వర్గం యూత్ కన్వీనర్ అజాం, మండలయూత్ కన్వీనర్ మోహిన్ ఆధ్వర్యంలో ఎన్నికలు జరిగాయి. అలాగే కంఠం, చింరాజ్‌పల్లి, కుద్వాన్‌పూర్, దత్తాపూర్, సిర్పూర్, మారంపల్లి, తొండాకూర్, శాపూర్, అయిలాపూర్, నూత్‌పల్లి, లక్కంపల్లి, గంగాసామంధర్,వెల్మల్ వన్నెల్(కె) గ్రామ శాఖ కన్వీనర్లకు నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జాగృతి సభ్యులు తదితరులు ఉన్నారు.

విద్యుత్ ఉద్యోగుల వేధింపులను నిరసిస్తూ రాస్తారోకో

ఆర్మూర్ అర్బన్ : గణేష్ మండపాల విద్యుత్ ఉద్యోగుల వేధింపులను నిరసిస్తూ వివిధ యువజన గణేష్ మండపాల సభ్యులు సోమవారం ఆర్మూర్‌లో రాస్తారోకో నిర్వహించారు. గణేష్ మండపంలో విద్యుత్ బిల్లుల విషయమై వేధింపులకు గురి చేస్తున్నారని, మండంలోని మైక్‌సెట్లను లాకెళ్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తూ రాస్తారోకో చేశారు. తీసుకెళ్లిన మైక్‌సెట్లను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. చిన్నాగణేష్ మండపాలకు విద్యుత్‌చార్జిల నుంచి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాస్తారోకోలో అధిక సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి. ట్రాన్స్ కో ఏఈ నటరాజ్ వచ్చి చిన్నా మండపాలకు విద్యుత్ విషయంలో మినహాయింపునకు పై అధికారుల దృష్టికి తీసుకెళ్తాని హామీ ఇవ్వడంతో రాస్తోరోకో విరమించారు. రాస్తారోకోలో గణేష్ మండపాల సభ్యులు నర్మెనవీన్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

'రాష్ట్ర ప్రభుత్వంపై బీసీలతో కలిసి సమైక్య పోరాటం'

నందిపేట: రాష్ట్ర ప్రభుత్వంపె త్వరలోనై ఎస్సీ, బీసీలతో కలిసి సమైక్య పోరాటం చేస్తామని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ తెలిపారు. సోమవారం నందిపేట మండలంలోని వెల్మల్ గ్రామంలో నూతనంగా నిర్మించిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, బాబు జగ్జివన్ రామ్ విగ్రహాలను తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధికార అధికార ప్రతినిధి రాజారాం యాదవ్‌తో కలిసి మంద కృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌లో రెడ్డిహాస్టల్‌కు భూమిని కేటాయించిన సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కంటే గొప్పవాడు భాగ్యరెడ్డేనని ప్రకటించడం హాస్యస్పదమన్నారు. ఈ ప్రకటన దళితులను కించపరచడమేనని ఆయన దుయ్య బట్టారు. కనీసం అంబేడ్కర్, బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకల్లో సీఎం కేసీఆర్ పాల్గొనలేదని తెలిపారు. దీనిపై బీసీలతో కలిసి సమైక్య పోరాటం చేస్తామని మంద కృష్ణ మాదిగ హెచ్చరించారు. ప్రతీ ప్రభుత్వంలో ఇప్పటి వరకు సాంఘీక శాఖకు దళిత ఎమ్మెల్యేనే ప్రతినిధిగా చేస్తారు. కాని టీఆర్‌ఎస్ హయంలో మాత్రమే రెడ్డి వర్గానికి చెందిన జగదీశ్వర్ రెడ్డిని మంత్రి చేశారని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఉపాధ్యక్షుడు తెడ్డు రవి కిరణ్, స్థానిక సర్పంచ్ దొబ్బల రాజు, ఉప సర్పంచ్ వన్నెల్‌దాస్ శేఖర్, మాజీ జడ్పీ చైర్మన్ గంట సదానందం, ఆర్మూర్ జడ్పీటీసీ సభ్యులు సాందన్న, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కలిగోట సంతోష్, జిల్లా ఉపాధ్యక్షులు మోతె భూమన్న, తధితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న మంద కృష్ణ మాదిగ

గణపతి మండపాల వద్ద ప్రత్యేక పూజలు, అన్నదానాలు

నందిపేట: మండలంలోని బజార్ కొత్తూర్ గ్రామంలో సోమవారం ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో గణేష్ మండపం వద్ద స్థానిక యువకులు అన్నదానం నిర్వహించారు. వినాయక చవితి సందర్భంగా యూత్ సభ్యులు గణేష్ విగ్రహాన్ని ప్రతిష్టాపించారు. దీంట్లో భాగంగా అన్నదానం చేశారు. ఈ సందర్భంగా భక్తులు భజన, భక్తి పాఠలతో ఆది దేవున్ని వేడుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు సాయాగౌడ్, ఆకుపత్రి రాంబాబు, యువకులు ధశరత్, ప్రణీత్, చరణ్, అఖిలేష్, గుణ, కిరణ్ తదితరులు ఉన్నారు.

నందిపేటలో పద్మశాలీ ఆధ్వర్యంలో...

నందిపేట మండల కేంద్రంలోని పాతూర్‌లో పద్మశాలీ గణేష్ మండలి ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. పద్మశాలీ సంఘంలో పాతూర్ ప్రజలకు భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ సంఘం ప్రతినిధులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

బాల్కొండలో..

బాల్కొండ: వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిష్టించిన గణపతి మండపాల వద్ద నిర్వాహాకులు సోమవారం నిత్య పూజలు, అన్నదానాలు నిర్వహించారు. బాల్కొండ, ముప్కాల్ మండలాల్లోని వివిధ గ్రామాల్లో అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. ముప్కాల్ మండల కేంద్రంలో సుమారు 55 సంవత్సరాలుగా శ్రీ రాజరాజేశ్వర గణేష్ మండలి ప్రతిష్టిస్తున్న గణేష్ మండపం వద్ద నిర్వాహాకులు అన్నసత్రం చేశారు. అంతకు ముందు మండపంలో పూజ, మంగళహారతి, నైవేద్యాలను సమర్పించారు. బాల్కొండ మండలం వన్నెల్(బి)లో న్యూవిజన్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన భారీ విగ్రహం వద్ద సత్యనారాయణ వ్రతం, అన్నదానం చేశారు. కిసాన్‌నగర్ వీరా యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణేష్ మండపం వద్ద మహిళలు కోలాటం ఆడారు.



బజార్ కొత్తూర్‌లో అన్నదానం చేస్తున్న నిర్వాహకులు



అన్నదానంలో పాల్గొన్న భక్తులు

క్షత్రియలో వ్యక్తిత్వ వికాసంపై వర్క్‌షాప్

ఆర్మూర్ రూరల్: ఆర్మూర్ మండలం చేపూర్‌లోని క్షత్రియ ఇంజ నీరింగ్ కళాశాలలో సోమవారం తెలంగాణ అకాడమి ఫర్ సిల్క్ అండ్ నాలెడ్జి (టాస్క్) ఆధ్వర్యంలో పర్సనాలిటీ డెవలప్‌మెంట్ అనే అంశంపై వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా టాస్క్ ప్రతినిధి కిరణ్ మాట్లాడుతూ పీడీపీ ట్రైనింగ్ ద్వారా టైమ్ మేనేజ్‌మెంట్, ఇంటర్వ్యూ స్కిల్స్ , ఇండస్ట్రికి కావాల్సిన నైపుణ్యతలు నేర్చుకున్నప్పుడే ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. నాలుగు రోజుల పాటు నిర్వహిస్తున్న వర్క్‌షాప్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి అల్జాపూర్ దేవెందర్, డైరెక్టర్ ఎం. వెంకటేశ్వర్లు , డీన్‌రాంప్రసాద్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులకు శిక్షణనిస్తున్న టాస్క్ ప్రతినిధి

'భార్యను హత్యచేసిన భర్తను కఠినంగా శిక్షించాలి'

ఆర్మూర్ అర్బన్ : వేల్పూర్ మండలం రామన్నపేట్ గ్రామానికి చెందిన ప్రీతిసింధుజాను వేధింపులకు గురి చేసి హత్యచేసినా భర్త ప్రవీణ్ అత్తమామలపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ప్రగతి శీల మహిళ సంఘం ఆర్మూర్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు భాగ్య, కె. శోభ డిమాండ్ చేశారు. ఆర్మూర్ లో సోమవారం మాట్లాడుతూ ధర్పల్లి మండలం దుబ్బాక గ్రామానికి చెందిన ప్రవీణ్ వీరు కుటుంబ సభ్యులు ఆదివారం రాత్రి సింధుజను వేధించి ఆత్మహత్య చేశారన్నారు. అన్యాయంగా సింధుజను హత్య చేసినా వారిపై వరకట్నం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

నేడు మండలంలో ఎంపీ, ఎమ్మెల్యే పర్యటన

● ఎంపీ కల్వకుంట్ల కవిత హాజరు

నందిపేట: మండలంలో మంగళవారం నిజామాబాద్ ఎంపీ కల్వకుంట్ల కవిత, ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డిలు పర్యటిస్తారని మండల టీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు నక్కల భూమేష్ తెలిపారు. ముందుగా నందిపేటలో స్త్రీ శక్తి భవనాన్ని ప్రారంభిస్తారని, మండల సాధారణ సర్వసభ్య సమావేశంలో పాల్గొంటారని, గొల్ల, కుర్మలకు గొర్రెల పంపిణీ చేస్తారని వివరించారు. అలాగే డొంకేశ్వర్ గ్రామంలో మన ఊరు-మన ఎంపీ కార్యక్రమంలో భాగంగా ఆర్‌వీఎం కింద రూ.10లక్షలతో నిర్మించిన పాఠశాల భవనం, రూ.16లక్షలతో నిర్మించిన ఒహెచ్‌ఎస్‌ఆర్ ప్రారంభానికి అలాగే మిషన్ భగీతధ కింద మంజూరైన ఒహెచ్‌ఎస్‌ఆర్, రూ.22.50లక్షలతో నిర్మించనున్న ఎల్లమ్మ ఆలయం, సెంటర్ లైటింగ్ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమానికి వివిధ శాఖల అధికారులు, పార్టీ ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని మండల టీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు నక్కల భూమేష్ కోరారు.


మొక్కజొన్న పంటకు చీరల రక్ష !

వేల్పూర్ : విత్తు విత్తిన నాటినుంచి మొదలుకొని పంట చేతికందే వరకు రైతులు అష్టకష్టాలు పడుతుంటారు. ఈ నేపథ్యంలో అడవి పందుల బారినుంచి మొక్కజొన్న పంటను కాపాడుకునేందుకు రైతులు పలు విదాల సస్యరక్షణ చర్యలు చేపడుతున్నారు. జిల్లాలో అడవి పందుల బెడద ఎక్కువగా ఉన్న పలు మండలాలలో సాగుచేస్తున్న మొక్కజొన్న పంట చుట్టు పాతచీరలు, జీఐ తీగెలను ఏర్పాటు చేస్తూ వాటికి పాత చీరలను కట్టడం వల్ల అడవిపందులు రాత్రివేళల్లో పంటపై దాడి చేసే సమయంలో చీరల స్పర్శతగిలి మనుషులు ఉన్నట్లు బావించి భయంతో దూరంగా పరుగెత్తుతాయని రైతులు అంటున్నారు. మరికొందరు రైతులు పంట చుట్టు ఒక్క అడుగు దూరంలో జీఐ తీగెను భూమికి ఒక్క అడుగు ఎత్తులో మూడు వరుసలు కంచె మాదిరిగా ఏర్పాటు చేసుకుంటున్నారు. దీంతో తీగెలు తగిలి వెంటనే అడవి పందులు భయంతో పంటలోపలికి ప్రవేశించ లేవని రైతులు తెలిపారు. ఇలాంటి రక్షణ చర్యలు చేపట్టని పంటలను అడవి పందులు ధ్వంసం చేస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



జాన్కంపేట్ గ్రామ శివారులో మొక్కజొన్న పంట చుట్టూ కట్టిన పాతచీరలు

దారి కనుక్కోండి



జంబ్లింగ్ వర్డ్స్

1. LBIL ▶ ....
2. DEIS ▶ ....
3. WLLA ▶ ....
4. DERI ▶ ....

జంతర్ మంతర్

1. బంనుఅధం ▶ ....
2. తరంనిరం ▶ ....
3. లపాపాడి ▶ ....
4. చపందార ▶ ....

మీకు తెలుసా?



ఇంగ్లాండ్‌కు 600 ఏళ్లపాటు 'ఫ్రెంచ్' అధికార భాషగా కొనసాగింది.

టంగ్ ట్విస్టర్స్

1. A big black bug bit a big black bear and made the big black bear bleed blood.
2. Larry Hurley, a burly squirrel hurler, hurled a furry squirrel through a curly grill.
3. The king would sing, about a ring that would go ding.
4. National Sheepshire Sheep Association

ఔనా!



కవలలకు కూడా వేలిముద్రలు ఒకేలా ఉండవు.

సూక్తి

ఏ పనిలోనైనా అత్యుత్తమ ప్రదర్శన చూపించు. అప్పుడు ఒక విజయం మరో విజయానికి పునాదిగా నిలుస్తుంది.

ఆకాశమే హద్దుగా..



నిండైన ఆత్మవిశ్వాసంతో.. ఏదైనా చేయగలను.. ఎప్పటికైనా సాధించగలను అని అడుగు ముందుకు వేస్తే... విధి వెక్కిరించినా.. సంకల్పంతో అనుకున్నది సాధిస్తే.. ఈ ప్రపంచమే నీకు సలామ్ చేస్తుంది. సమాజం కీర్తిస్తుంది. ప్రతి ఒక్కరూ నిన్ను చూసి స్ఫూర్తి పొందుతారు. పుట్టుకతోనే రెండు చేతులు లేకపోయినా ఏనాడూ అధైర్యపడలేదా చిన్నారి. వెనక్కి తిరిగి చూసుకోలేదు. ఐదేళ్లకే సైకిల్ నేర్చుకుని ఔరా అనిపించుకుంది రూత్ ఎల్లిన్ ప్రాంకే.



ఆమె పేరు రూత్ ఎల్లిన్ ప్రాంకే. పుట్టుకతోనే చేతులు లేవు. కానీ ఆ చిన్నారిలో పట్టుదల మాత్రం కొండంత ఉంది. ఏదైనా చేయగలను అనే ఆత్మవిశ్వాసం ఆమె సొంతం. అందరిలానే తాను అన్ని పనులు చేసుకోగలదు. బ్రష్ చేసుకుంటుంది, బొమ్మలకు రంగులేస్తుంది, హోంవర్క్ అయితే సరేసరి! అన్నం కూడా తింటుంది. ఇటీవలే తాను సైకిల్ రైడ్ చేయడం కూడా నేర్చుకుంది. వైద్యులు ప్రత్యేకంగా రూపొందించిన 'బ్రేసెస్' ఆధారంగా రూత్ సైకిల్ హ్యాండిల్ చేస్తుంది. అమెరికాలోని మిన్నసోటాలో రూత్ కుటుంబం ఉంటుంది.

రూత్ సంకల్పానికి ఆమే కారణం

జెస్సికా కాక్స్‌కు కూడా పుట్టుకతోనే రెండు చేతులు లేవు. జీవితంలో ఎన్నో అవరోధాలు దాటి తనకంటూ ఓ స్థానం సంపాదించుకున్న ధీర వనిత ఆమె. ప్రపంచంలోనే తొలి 'ఆర్మ్‌లెస్ ఎయిరోప్లేన్ పైలట్'గా చరిత్ర సృష్టించింది. గ్రాడ్యుయేట్ డిగ్రీతో పాటు, తైక్వాండోలో బ్లాక్ బెల్ట్ సాధించింది. మోటివేషన్ స్పీకర్‌గా ఎంతోమందిలో స్ఫూర్తినింపుతోంది. 'దివ్యాంగుల'కు మెంటర్‌గా వ్యవహరిస్తోంది. పియానో అద్భుతంగా ప్లే చేస్తుంది. జెస్సికా జీవితకథ 'రైట్ ఫుటెడ్' పేరుతో డాక్యుమెంటరీగా వచ్చింది. రూత్ తల్లి కర్లీన్ 'జెస్సికా' గురించి చెప్పడంతో రూత్ ఆలోచనల్లో ఎంతో మార్పు వచ్చింది. ఆ చిన్నారి ఆ రోజు నుంచి జెస్సికాను కలవాలని ఉవ్విళ్లూరింది.

కల ఫలించింది.




కర్లీన్ తన కూతురు కోరిక తీర్చడానికి జెస్సికా గురించి గూగుల్‌లో ఎంతో శోధించింది. జెస్సికా ఫేస్‌బుక్ అకౌంట్ తెలుసుకుని తనతో మాట కలిపింది. తన కూతురు పరిస్థితి గురించి జెస్సికాకు వివరించింది. ఆ చిన్నారి కోరికనూ తెలియజేసింది. రూత్‌ను కలవడానికి జెస్సికా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అంతే కూతురిని తీసుకుని కర్లీన్ అరిజోనాకు బయలుదేరింది. రూత్ కల ఫలించే సమయం రానే వచ్చింది. రూత్‌కు వంద అడుగుల దూరంలో జెస్సికా నిలుచుంది. ఒకరినొకరు చూసుకున్న ఆ ఇద్దరూ కొన్ని సెకన్ల పాటు నిశ్శబ్దంగా ఉండిపోయారు. రూత్, జెస్సికా దగ్గరికి ఆప్యాయంగా పరుగెత్తింది. చేతులు లేకపోతేనేం.. ప్రేమతో ఇద్దరూ ఆలింగనం చేసుకున్నారు. ఈ ఫొటో నెట్‌లో ప్రస్తుతం వైరల్‌గా మారింది.

'రూత్‌ను చూడగానే నా చిన్నతనం గుర్తుకు వచ్చింది. నన్ను నేను మరోసారి తనలో చూసుకున్నాను. ఎంతో దూరం ప్రయాణించి నన్ను కలవడానికి వచ్చారు. ఆ ప్రేమను మాటల్లో చెప్పలేను. రూత్‌ను నాతో ఎంతో ఆప్యాయంగా మాట్లాడింది. "నువ్వు నడిపే ఎయిర్‌ప్లేన్ ఏదీ" అని అడిగింది. వెంటనే తనను అక్కడికి తీసుకువెళ్లాను. అది చూసి రూత్ ఎంతో ఆనందించింది.'

- జెస్సికా కాక్స్

రంగులు వేయండి



నవ్వుల్ నవ్వుల్

శ్రీధర్ : అలా వర్షంలో తడిసి వచ్చేకంటే ఓ గొడుగు కొనుక్కొని రావచ్చు కదా!

మిస్టర్ మేధావి : కొన్నాను. కొత్తది కదా.. తీస్తే తడిసిపోతుందని... వాడలేదు.

శ్రీధర్ : !!!!!!!!

చెప్పగలరా?

చీరలో ఉన్నా కానీ
మూరలో లేను
కరువులో ఉన్నా కానీ
ఎరువులో లేను
తాటిలో ఉన్నా కానీ
తారులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో
చెప్పగలరా?

జవాబులు

చెప్పగలరా? : చీకటి

జంతర్‌మంతర్:

1. అనుబంధం 2. నిరంతరం

3. పాలపొడి 4. పంచదార

జంబ్లింగ్ వర్డ్స్:

1. BILL 2. SIDE

3. WALL 4. RIDE

చుక్కలు కలపండి



లక్ష్యాన్ని చేరుకోని పంటరుణాలు

● నిజామాబాద్ జిల్లాలో ఇప్పటి వరకు ఇచ్చింది రూ. 935 కోట్ల రుణాలే! ● పంటల బీమాపైనా కొరవడిన స్పష్టత

(ఆంధ్రజ్యోతి - నిజామాబాద్)

ఖరీఫ్ మొదలై మూడు నెలలు గడిచిపోయింది. ఇప్పటికీ రుణాల పంపిణీ పూర్తికాలేదు. నిర్ణయించిన లక్ష్యం చేరుకోలేదు. రైతులు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నా పంపిణీలో మాత్రం వేగం లేదు. వేసిన పంటలకు బీమా సౌకర్యం కల్పించలేదు. రుణాలు ఇచ్చే వారందరికీ బీమా సౌకర్యం కల్పిస్తామని చెబుతున్నా ఇప్పటి వరకు మాత్రం ఆయా బ్యాంకుల అధికారులు మాత్రం వివరాలు ఇవ్వలేదు. ఏ పంటలకు బీమా చెల్లించారో వెల్లడించలేదు. నిజామాబాద్ జిల్లాలో రెండు దఫాలుగా పడిన వర్షాలతో రైతులు సాగును పెంచారు. రుణాల కోసం ఎదురుచూస్తున్నారు. మంత్రితో సహా కలెక్టర్ ఎన్నిమార్లు సమీక్షించినా ఫలితం మాత్రం మారడం లేదు. గ్రామస్థాయిలో అదేవిధంగా కొనసాగుతుంది. రుణాల పంపిణీకి మరో నెల మాత్రమే మిగిలి ఉండటంతో రైతుల్లో నిరాశ కనిపిస్తోంది. ఇప్పటి వరకు కౌలు రైతులకు మాత్రం ఎలాంటి రుణాలు పంపిణీ చేయలేదు. జిల్లాలో ఈ యేడాది ఖరీఫ్‌లో నిర్ణయించిన లక్ష్యానికి అనుగుణంగా పంటల సాగు కాలేదు. అధికారులు నిర్ణయించిన లక్ష్యం ప్రకారం సాగు పెరగలేదు. ఈ యేడాది ఖరీఫ్‌లో 4.82 లక్షల ఎకరాల్లో సాగు అవుతుందని వ్యవసాయ అధికారులు అంచనా వేశారు. ఆ పంటలకు అనుగుణంగా విత్తనాలతో పాటు ఎరువులను అందుబాటులో ఉంచారు. జూన్, జూలై మాసాల్లో వర్షాలు ఎక్కువగా పడకపోవడం వల్ల పంటల విస్తీర్ణం పెరగలేదు. కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలతో వరి విస్తీర్ణం బాగా పెరిగింది. జిల్లాలో ఈ ఖరీఫ్‌లో ఇప్పటి వరకు 3.91 లక్షల ఎకరాల్లో పంటలు సాగయ్యాయి. జిల్లాలో అత్యధికంగా వరిసాగు ఎక్కువగా అయ్యింది. మొదట బోర్లకింద సాగు చేసిన రైతులు ఆ తర్వాత నిజాంసాగర్ ఆయకట్టు పరిధిలో గుత్ప, అలీసాగర్ లిఫ్టుల కింద కూడా వరి సాగు చేస్తున్నారు. జిల్లాలో ఈ ఖరీఫ్‌లో ఇప్పటి వరకు 2లక్షల 524 ఎకరాల వరిసాగు చేశారు. ఈనెలలో కురిసిన రెండు భారీ వర్షాలతో వరిసాగు పెరిగింది. వరిసాగు తర్వాత అత్యధికంగా జిల్లాలో సోయాబీన్‌ను వేశారు. లక్షా 3వేల 686 ఎకరాల్లో ఈ పంటను సాగు చేశారు. 46వేల 455 ఎకరాల్లో మొక్కజొన్నను సాగు చేశారు. వీటితో పాటు ఇతర పంటలను రైతులు వేశారు. జూన్, జూలైలో వర్షాలు లేకపోవడం ఎండ భారీగా ఉండటంతో అతి కష్టం మీద రైతులు పంటలను కాపాడుకున్నారు. వర్షాలు పెరిగిన సగటుకు చేరుకోలేదు. అయినా ప్రస్తుతం పడిన వర్షాలతో రైతులు ఖరీఫ్ పంట నుంచి బయటపడే అవకాశం ఏర్పడింది. చెరువులకు నీళ్లు రావడం వల్ల భూగర్భ జలాలు పెరిగాయి. జిల్లాలో రైతులు డబ్బుల కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నా బ్యాంకర్ల నుంచి రుణాల పంపిణీ మాత్రం పెరగలేదు. జిల్లాలో ఈ ఖరీఫ్‌లో 1,560 కోట్ల రూపాయల రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా నిర్ణయించారు. ఈ మూడు నెలలో మాత్రం ఇప్పటి వరకు 935 కోట్ల రూపాయలు మాత్రమే రుణాలుగా ఇచ్చారు. నిర్ణయించిన లక్ష్యంలో కేవలం 60 శాతం వరకే రుణాల పంపిణీ పూర్తి చేశారు. ఇప్పటి వరకు నిర్ణయించిన లక్ష్యాన్ని చేరుకోలేదు. రైతులకు ఖరీఫ్‌లో ఎక్కువగా జూన్, జూలై, ఆగస్టు నెలల్లోనే డబ్బులు అవసరం ఎక్కువగా ఉంటుంది. సెప్టెంబరు నెలలో రుణాలు అవసరం తక్కువగా ఉంటుంది. ఈ మూడు నెలలే రైతులకు కీలకం. ఈ సమయంలోనే బ్యాంకుల నుంచి రుణాలు అందితే రైతులు ప్రైవేటు అప్పులకు పోకుండా ఉండే అవకాశం ఉంది. ఈ సమయంలోనే బ్యాంకు అధికారులు ఇతర పథకాల పేరుమీద పంపిణీ వేగంగా చేయకపోవడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వీటితో పాటు పలు పంటలకు బీమా సౌకర్యాన్ని కల్పించాలి. చాలా పంటలకు ఆగస్టు 15తోనే గడువు ముగిసింది. వరిపంటకు ఈ నెలాఖరుతో గడువు ముగియనుంది. కానీ ఇప్పటి వరకు మాత్రం బ్యాంకు అధికారులు ఎంతమంది రైతులు వేసిన పంటకు భీమా సౌకర్యం కల్పించారో వివరాలను అందించ లేదు. నిజామాబాద్ జిల్లాలో ఎక్కువగా వరి, మొక్కజొన్న, సోయా పంటలనే రైతులు వేశారు. ఈ పంటలకే బీమా అవసరం ఎక్కువగా ఉంటుంది. వీటితో పాటు పసుపు సాగును రైతులు చేశారు. ఈ పంటలకు బీమా వర్తింపజేస్తే నష్టపోయిన రైతులకు పరిహారం అందే అవకాశం ఉంటుంది. గత సంవత్సరం ఒకే పంటకు నిజామాబాద్ జిల్లాలో ఎక్కువగా బీమా చేయడం వల్ల కేంద్ర ప్రభుత్వం ఈ చర్యను తప్పుపట్టింది. పరిహారం చెల్లింపులో కూడా ఇబ్బందులు ఎదురయ్యాయి. గత సంవత్సరం రైతులు వరి వేసినా కూడా సోయా, ఇతర పంటలకు బీమా కల్పించారు. వరి పంట వేసిన రైతులు పంట నష్టపోతే పరిహారం అందించని పరిస్థితులు ఏర్పడ్డాయి. ప్రస్తుతం రైతులు వేసిన పంటలకే బీమా సౌకర్యం కల్పిస్తే రైతులకు మేలు జరుగనుంది. జిల్లా బ్యాంకర్ల సమావేశం నిజామాబాద్ జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నేడు జరుగనుంది. ఈ సమావేశంలో బ్యాంక్ శాఖల ఆధారంగా సమీక్ష నిర్వహిస్తే జిల్లాలోని రైతులకు మేలు జరుగనుంది. వారు వేసిన పంటలకు బీమా సౌకర్యం అందనుంది. రైతులకు కూడా రుణాలు అందే అవకాశం ఏర్పడుతుంది. ఇప్పటికైనా బ్యాంకు అధికారులు వేగంగా రుణాలు పంపిణీ చేస్తే నిజామాబాద్ జిల్లాలోని రైతులకు మేలు జరుగనుంది.



రాష్ట్రంలో దళితులపై దాడులు పెరిగాయి

●ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ



మాట్లాడుతున్న మందకృష్ణ మాదిగ

ఆర్మూర్ : రాష్ట్రంలో దళితులపై దాడులు పెరిగిపోయాయని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ అన్నారు. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మండలం మంథని గ్రామంలో సోమవారం అంబేద్కర్ సంఘ భవనంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో దళితులపై అధిక సంఖ్యలో దాడులు జరుగుతున్నప్పటికీ డీజీపీ తప్పుడు లెక్కలు చెప్తున్నారు. ఆర్మూర్ సబ్ డివిజన్‌లోని గ్రామాలలో వీడీసీల దౌర్జన్యాలు పెరిగిపోయాయని ప్రజాస్వామ్యం బద్ధంగా ఎన్నికైన ప్రజాప్రతినిధుల సహితం నియంత్రించే స్థాయిలో ఉన్నారన్నారు. మంథనిలో ఇటీవల దళితులకు సాంఘిక బహిష్కరణ విధించడమే ఇందుకు నిదర్శనమన్నారు. వీడీసీలో సాంఘిక బహిష్కరణ విధించిన వెంటనే స్పందించడంలో పోలీసులు జాప్యం చేశారని అన్నారు. వీడీసీలను రద్దు చేయాలని డిమాం టడ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని ఆయన అన్నారు. మంథనిలో దళితులకు సాంఘిక బహిష్కరణ చేసిన వీడీసీ సభ్యులపై కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలన్నారు. అంతకుముందు జాతీయ నాయకుల విగ్రహాలకు పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు సాందన్న, మాజీ జడ్పీ చైర్మన్ గంట సదానందం, ఉప సర్పంచ్ మెట్టు సంతోష్, ఎమ్మార్పీఎస్ నాయకులు తెడ్డు రవికిరణ్, మైలారం బాలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమన్వయ సమితీల్లో అధికార పార్టీదే హవా!

❖ ఇప్పటి నుంచే ప్రయత్నాలు మొదలుపెట్టిన నేతలు ❖ మంత్రి పోచారం నేతృత్వంలో ఉభయ జిల్లాల్లో నియామకాలు

(ఆంధ్రజ్యోతి - నిజామాబాద్)

గ్రామాల్లో అధికార పార్టీ హవా కొనసాగనుంది. రైతు సమన్వయ సమితిలలో నామినేటెడ్ కావడంతో వారిదే నడవనుంది. అధికార పార్టీ సానుభూతి రైతులకే అవకాశం పెరగనుంది. మండల, జిల్లా కమిటీలలో పార్టీ నేతలకే కీలక బాధ్యతలు రానున్నాయి. పార్టీలో ఉన్నవారందరిలో ఎక్కువ మంది రైతులే ఉండటంతో వారికి అవకాశం రానుంది. భవిష్యత్తులో ఈ పదవులే కీలకం కానున్నాయి. మంత్రి పోచారం నేతృత్వంలో జరిగే ఈ నామినేటెడ్ కార్యక్రమాల్లో ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు కీలకం కానున్నారు. వారి ఆధ్వర్యంలోనే ఈ సమితుల నియామకాలు కానున్నాయి. జిల్లా కలెక్టర్ నోడల్ అధికారిగా వ్యవహరించే ఈ నియామకాల్లో వ్యవసాయ అధికారి సహాయకులుగా ఉండనున్నారు. ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో నిర్ణీత సమయంలో పూర్తి చేసేందుకు యంత్రాంగం కసరత్తు చేయనుంది. మంత్రి ఆధ్వర్యంలో జరిగే సమావేశం అనంతరం ఈ రైతుసమన్వయ సమితులను నియమించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబరు 9లోపు రైతుసమన్వయ సమితులకు రైతులను నామినేటెడ్ చేయాలని ఆదేశాలు ఇచ్చింది. రాష్ట్ర మంత్రులను ఆయా జిల్లాలకు ఇన్‌చార్జిలుగా నియమించింది. నిర్ణీత సమయంలో పూర్తిచేయాలని ఆదేశాల్లో పేర్కొంది. గ్రామ, మండల, జిల్లా సమితులకు ఎంతెంత మంది ఉండాలో ఆ ఉత్తర్వులో పేర్కొంది. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల పరిధిలో సుమారు 785 గ్రామాలకు పైగా ఉన్నాయి. వీటితో పాటు ఆమ్లెట్ గ్రామాలు ఉన్నాయి. ఉభయ జిల్లాల పరిధిలో 4.3లక్షలకు పైగా రైతులు ఉన్నారు. వీరికి వచ్చే సంవత్సరం ఖరీఫ్ నుంచి ప్రభుత్వం నుంచి ప్రోత్సాహకాలు అందనున్నాయి. వాటికోసం ఇప్పటి నుంచే ఈ సమితుల కోసం ఏర్పాట్లు చేస్తున్నారు. భవిష్యత్తులో ఈ సమితుల ద్వారా వ్యవసాయానికి సంబంధించిన కీలక పథకాలను అమలు చేయనున్నారు. వచ్చే ఖరీఫ్ నుంచి ప్రతీ ఎకరాకు 4వేల రూపాయల ప్రోత్సాహాన్ని ప్రభుత్వం ఇవ్వనుంది. రబీలో కూడా మరో రూ. 4వేలు అందించనుంది. ప్రతీ రైతుకు ఈ ప్రోత్సాహకాలు అందించేందుకు అన్ని గ్రామాల్లో గ్రామ రైతు సమన్వయ సమితులను ఏర్పాటు చేస్తోంది. ఈ సమితులలో ప్రతీ గ్రామంలో 15 మందిని నామినేట్ చేస్తారు. వీరిలో మూడో వంతు మహిళలను నియమిస్తారు. ఈ సమితులలో అన్ని కులాలకు ప్రాధాన్యత కల్పిస్తారు. మండల రైతు సమన్వయ సమితిలో 24 మంది, జిల్లా సమన్వయ సమితిలో 24 మందికి అవకాశం కల్పిస్తారు. ఈ రైతు సమన్వయ సమితికి నామినేటెడ్ అయ్యే వారికి తప్పనిసరి భూమి ఉండాలి. అతని పేరుమీద పట్టా ఉండాలి. వారినే నియమించాలనే నిబంధన ఉంది. జిల్లా మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ రెండు జిల్లాల్లో నియామకం చేయనున్నారు. ఉభయ జిల్లాల పరిధిలో నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం మినహా నిజామాబాద్ రూరల్, ఆర్మూర్, బాల్కొండ, బోధన్, కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ, జుక్కల్ నియోజకవర్గాల్లో ఈ రైతు సమన్వయ సమితీలకు సభ్యులను నామినేటెడ్ చేస్తారు. అర్బన్ నియోజకవర్గం పరిధిలో గ్రామాలు లేనందున ఇక్కడ సమితులకు అవకాశం లేదు. ఈ సమితులకు ఎంపికైన వారిని మండల స్థాయిలో నామినేటెడ్ చేస్తారు. జిల్లా సమితిలోనూ అవకాశం కల్పిస్తారు. ఈ రెండు జిల్లాల పరిధిలో ఇప్పటి వరకు అన్ని పదవుల్లోను అధికార పార్టీ టీఆర్ఎసే ఉంది. ఎన్నికలు జరిగినప్పుడు కాంగ్రెస్‌తో పాటు ఇతర పార్టీలకు గ్రామస్థాయిలో కొంతమంది ప్రజాప్రతినిధులు ఉన్నారు. తర్వాత వారిలో కొంతమంది అధికార పార్టీలో చేరారు. ఇప్పటికి కూడా కాంగ్రెస్‌తో పాటు ఇతర పార్టీలకు కొద్దిస్థాయిలో ప్రజాప్రతినిధులు ఉన్నారు. ప్రస్తుతం అధికార పార్టీ నేతలే ఆయా గ్రామాల్లో కీలకంగా వ్యవహరిస్తున్నారు. రాబోయే రోజుల్లో ఈ గ్రామ రైతు సమన్వయ సమితులు కీలకం కానున్నాయి. ఈ సమితులకు అధికారికంగా సభ్యులను ప్రభుత్వం నామినేటెడ్ చేస్తోంది. వీరి ఆధ్వర్యంలోనే కీలక పథకాలు అమలు కానున్నాయి. రాష్ట్రస్థాయిలో 500 కోట్ల రూపాయలను అ సమితుల కోసం ప్రభుత్వం కేటాయించింది. వ్యవసాయాన్ని ఆధునీకంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం పలు పథకాలను అమలు చేయనుంది. వచ్చే ఏడాది నుంచి ఈ సమితుల ద్వారానే అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. రైతులకు రెండు పంటలకు ప్రోత్సాహకాలు ఇవ్వడంతో పాటు మార్కెటింగ్ సౌకర్యం కూడా ఈ సమితుల ద్వారానే కల్పించేందుకు ఏర్పాట్లను చేస్తోంది. ప్రస్తుతం అధికార పార్టీలో చాలా మంది నేతలు పదవుల కోసం ఎదురు చూస్తున్నారు. కొంతమందికి రాష్ట్ర, జిల్లా స్థాయిలలో పదవులు వచ్చాయి. మరికొంత మంది నామినేటెడ్ పోస్టుల కోసం ఎదురు చూస్తున్నారు. గ్రామ, మండల స్థాయిలో పనిచేస్తున్న నేతలకు ఈ గ్రామ రైతు సమన్వయ సమితులు వరంగా మారనున్నాయి. జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో జిల్లా మంత్రి నేతృత్వంలో జరిగే నామినేటెడ్ నియామకాల కోసం అధికార పార్టీకి చెందిన గ్రామ, మండల స్థాయి నేతలు ఎదురుచూస్తున్నారు. ఎలాగైనా నామినేటెడ్ అయ్యేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. 9లోపే సభ్యులను నియమించనున్నారు. ఈ నామినేటెడ్ సభ్యుల నియామకాలపై ఒకటి రెండు రోజుల్లో మంత్రి ఆధ్వర్యంలో రెండు జిల్లాల పరిధిలో సమావేశాలు నిర్వహించనున్నారు. ఆ తర్వాత గ్రామస్థాయిలో ఈ రైతు సమన్వయ సమితీలకు నామినేటెడ్ చేస్తారు. రాబోయే రోజుల్లో కీలకం కావడంతో ఇప్పటి నుంచే సమితీలో ఉంటే గ్రామ స్థాయిలో పని చేసే అవకాశం ఉంటుందని కొంతమంది నేతలు తెలిపారు. మహిళా రైతులకు కూడా అవకాశాలు రానున్నాయి. సమితుల నియామకాలు మాత్రం పారదర్శకంగా గ్రామాల్లోని అన్ని వర్గాలకు అవకాశం వస్తుందని అధికారులు తెలిపారు. రెండు రోజుల్లో పూర్తి క్లారిటీ వస్తుందని వారు తెలిపారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 2, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సమావేశాలు, వేడుకల్లో ఆశాభంగం కలుగుతుంది. వృత్తి, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు ఆటంకాలు ఎదరయ్యే అవకాశం ఉంది. ఉన్నత విద్య కోసం చేసే ప్రయత్నాలు ఫలించకపోవచ్చు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ప్రియతముల ఆరోగ్యం కలవరపెడుతుంది. ఖర్చులు అంచనాలు మించుతాయి. పెట్టుబడులు, పొదుపు పథకాల విషయంలో ఆచితూచి వ్యవహరించాలి. ఆర్థిక లావాదేవీల్లో గత అనుభవం ఉపయోగపడుతుంది.

మిథునరాశి: (మే21-జూన్21): శ్రీవారు, శ్రీమతి వైఖరి ఆవేదన కలిగిస్తుంది. వేడుకలకు ఏర్పాట్లలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది. బంధుమిత్రుల కారణంగా మనస్తాపానికి గురవుతారు. అనుబంధాలు విస్తరిస్తాయి.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఇంటర్వ్యూలలో నిరాశ ఎదురవుతుంది. వైద్యం, పరిశ్రమలు, హోటల్, రిటైల్ రంగాల వారికి ఒక సమాచారం కలవరం కలిగిస్తుంది. సన్నిహితుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి. విందుల్లో ఖర్చులు అధికం.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ప్రియతముల కోసం ఖర్చులు అంచనాలు మించుతాయి. పెట్టుబడుల్లో ఆచితూచి వ్యవహరించాలి. విద్యార్థులకు అవసరమైన నిధులు అందడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): బదిలీలు, మార్పులు అసౌకర్యం కలిగిస్తాయి. రియల్ ఎస్టేట్, గృహనిర్మాణ రంగా వారు కీలక నిర్ణయాలు వాయిదా వేయడం మంచిది. కుటుంబ సభ్యుల వైఖరి గురించి ఆలోచిస్తారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశం ఉంది. స్టేషనరీ, రవాణా, బోధన, రచనా రంగాల వారికి ఆటంకాలు ఎదురవుతాయి. వాగ్వివాదాలకు దూరంగా ఉండాలి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆర్థిక సంస్థలతో పనులు పూర్తి కావడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. ఖర్చులు అంచనాలు మించే అవకాశం ఉంది. బృందకార్యక్రమాలకు అవసరమైన నిధులు సర్దుబాటు కావడంలో ఆలస్యం జరుగుతుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): కొత్త ప్రాజెక్టుల ప్రారంభానికి తగిన సమయం కాదు. వృత్తి, వ్యాపారాల్లో ప్రయోగాలను వాయిదా వేయండి. పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో ఊహించని అవాంతరాలు ఎదురవుతాయి. ప్రయాణాలు, చర్చలు ఫలించకపోవచ్చు. దూరంలో ఉన్న వ్యక్తులకు సంబంధించిన సమాచారం కలవరపెడుతుంది.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): సమావేశాలు, వేడుకలు, బృందకార్యక్రమాల కోసం ఖర్చులు అధికం. ఆర్థిక విషయాల్లో ఆచితూచి వ్యవహరించాలి. పూర్వ మిత్రులను గుర్తు చేసుకుంటారు. విలువైన వస్తువుల కొనుగోలు సమయంలో జాగ్రత్త అవసరం.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఉన్నత పదవుల విషయంలో నిరాశకు గురవుతాయి. పెద్దలు, పైఅధికారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. సమావేశాల్లో ఈ గౌరవ, మర్యాదలకు భంగం కలిగే పరిణామాలు చోటుచేసుకుంటాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

భూ వివాదాలకు చెక్!



- భూముల సర్వేకు శ్రీకారం చుట్టిన రాష్ట్ర ప్రభుత్వం
- భూ రికార్డుల ప్రక్షాళనకు కసరత్తు ప్రారంభం
- కామారెడ్డి జిల్లాలో 473 గ్రామ యూనిట్ల గుర్తింపు

ఆంధ్రజ్యోతి-కామారెడ్డి: భూముల వివాదాలకు చెక్ పెట్టడానికి, భూ రికార్డులు పకడ్బందీగా ఉంచేందుకు.. రిజిస్ట్రేషన్‌లను సులభతరం చేసేందుకు.. ఆన్‌లైన్‌లో భూ వివరాలు పొందుపరిచేలా రాష్ట్ర ప్రభుత్వం భూ సర్వేకు శ్రీకారం చుట్టింది. ఈ భూసర్వే ద్వారా జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ భూముల లెక్కలు తెలనున్నాయి. అధికారులు, ప్రజాప్రతినిధులు గ్రామాలకు వెళ్లి భూ సర్వేలో పాల్గొని భూ వివాదాలు తెల్చే విధంగా కార్యక్రమాలు చేయ్యాలని ఇటీవల సీఎం కేసీఆర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ భూ సర్వే సెప్టెంబరు నుంచి డిసెంబరు వరకు నిర్వహించాలని దానికి తగ్గట్టుగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆయా జిల్లాలకు ప్రభుత్వం ఆదేశించింది. ప్రతీ రెవెన్యూ గ్రామానికి ఒక యూనిట్‌గా పరిణలోకి తీసుకొని ప్రణాళిక బద్ధంగా భూ సర్వే చేయనున్నారు. జిల్లాలో 473 గ్రామ యూనిట్‌లను పరిగణలోకి తీసుకోని భూ రికార్డుల ప్రక్షాళన చేయనున్నారు. ఈ భూ సర్వేకు జిల్లా యంత్రాంగం కసరత్తు చేస్తోంది.

సెప్టెంబరు నుంచి భూ సర్వే..

భూముల లెక్కలు తెల్చుడానికి రాష్ట్ర ప్రభుత్వం భూ సర్వేకు శ్రీకారం చుట్టింది. ఈ భూసర్వేను సెప్టెంబరు నుంచి డిసెంబరు లోగా పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలు జారీ చేశారు. సెప్టెంబరు 1వ తేదీ నుంచి 9వ తేది వరకు గ్రామ రైతు సమన్వయ కమిటీలు, సెప్టెంబరు 10వ తేదీ నుంచి 15 వరకు మండల రైతు సమన్వయ సమితులను ఏర్పాటు చేసుకోవాల్సి ఉంది. గ్రామాల్లో వ్యవసాయ భూమి కలిగిన రైతులందరూ రైతు సమన్వయ సమితిలో సభ్యులుగా ఉండాలి. సమన్వయ సదస్సు నిర్వహించుకున్న తర్వాత ఒక్కో గ్రామంలో రెవెన్యూ అధికారి, వ్యవసాయాధికారి, గ్రామ రైతు సమన్వయ సమితి సమన్వయంతో ఒక్కో గ్రామంలో ఒక్కో బృందం నెల రోజుల పాటు రికార్డులను సరి చేయాల్సి ఉంటుంది. రైతుల సహకారం తీసుకోని గ్రామ సభలు నిర్వహించాలి. అందరి అంగీకారంతో భూముల రికార్డులను సవరించాల్సి ఉంటంది. 3 నెలల్లో 3 గ్రామాల్లో ఒక బృందం సర్వే చేసి రికార్డులు సరి చేస్తారు. ఎలాంటి వివాదాలు లేని భూములు 95శాతం వరకు ఉంటాయని అధికారులు అంచనా వేస్తున్నారు. ముందుగా వివాదాలు లేని భూ రికార్డులు సవరించిన తర్వాత ఇతర భూములు, కోర్టు కేసు భూములు జోలికెళ్తారు. ఇలా అన్నింటిని డిసెంబరు నెల వరకు క్రోడికరించి ఆన్‌లైన్‌లో పొందుపరచాల్సి ఉంటుంది. రెండు విడతల్లో భూ భాగం సర్వే కొత్త మ్యాప్‌ల తయారు చేయడంతో పాసు పుస్తకాలతో పాటు పహానీల నిర్వహణ కూడా సులభతరమవుతుంది.

రికార్డుల ప్రక్షాళన..

ప్రతీ రెవెన్యూ గ్రామాన్ని ఒక యూనిటుగా తీసుకోని భూ సర్వే చేయాలని సీఎం కేసీఆర్ రెవెన్యూ అధికారులకు జిల్లా యంత్రాంగాలకు ఆదేశించారు. దీంతో కామారెడ్డి జిల్లాలో 473 రెవెన్యూ గ్రామాలున్నాయి. ప్రతీ రెవెన్యూ గ్రామాన్ని ఒక యూనిట్‌గా పరిగణలోకి తీసుకోవాలనే నేపథ్యంలో జిల్లాలోని 473 యూనిట్లుగా పరిగణించి భూ రికార్డుల ప్రక్షాళన జిల్లా యంత్రాంగం చేయనుంది. జిల్లా వ్యాప్తంగా 5.80లక్షల ఎకరాల భూమి ఉంది. రైతు సమగ్ర సర్వే ద్వారా 5.20లక్షల ఎకరాల వ్యవసాయ భూమిగా గుర్తించారు. ఈ సాగు భూమికి సర్వే ద్వారా 2.92లక్షల మంది రైతులు ఉన్నట్లు తేలింది. వీటికి సంబంధించిన తహసీల్దార్, నయాబ్ తహసీల్దార్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన మూడు బృందాలు గ్రామల్లో తిరుగుతారు. ఇప్పటికే గ్రామ స్థాయిలోని రికార్డులను ఈ బృందాలు పరిశీలిస్తున్నాయి. మరో 10, 15 రోజుల్లోగా ఈ పరిశీలన పూర్తి కానుంది. ఇటీవల సీఎం జారీ చేసిన భూ సర్వే మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లా యంత్రాంగం ప్రక్రియ నిర్వహిస్తారు. ఈ రికార్డులు ప్రధానంగా వ్యవసాయానికి పెట్టుబడి, డబ్బుల పంపిణీ పథకానికి ఉపయోగపడనుంది.

భాగస్వాములు కానున్న ప్రజాప్రతినిధులు..

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్నా భూ సర్వేలో ప్రజాప్రతినిధులు కూడా భాగస్వాములు కావాలని సీఎం కేసీఆర్ ఆదేశించారు. మంత్రితో మొదలుకోని సర్పంచ్ వరకు భూ సర్వేలో భాగంగా మూడు గ్రామాలకు బాధ్యతలు తీసుకోని అధికారులతో కలిసి సర్వే చేయాలని కేసీఆర్ సూచించారు. అధికారులతో కలిసి ప్రజాప్రతినిధులు ఆయా గ్రామాల్లో పర్యటించి రైతులతో మాట్లాడి వ్యవసాయ, వ్యవసాయేతర భూముల వివరాలను పకడ్బందీగా నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. అదే విధంగా రికార్డులను పరిశీలించాల్సి ఉంటుంది. ఈ భూ సర్వే కార్యక్రమాన్ని సెప్టెంబరు 15వ తేదీన ప్రజా ప్రతినిధులతో పెద్ద ఎత్తున ప్రారంభించనున్నారు. దీంతో జిల్లాలోని మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచ్‌లు ఈ భూ సర్వేలో పాల్గొని బాధ్యతలు తీసుకోనున్నారు.

తేలనున్న భూముల లెక్కలు..

ఈ భూ సర్వే ద్వారా ఎన్నో సంవత్సరాలుగా వివాదంలో ఉన్న భూముల లెక్కలు తేలనున్నాయి. రెవెన్యూ గ్రామం యూనిట్‌గా చేసుకోని గ్రామ గ్రామానా భూసర్వే చేయనున్నారు. గ్రామంలో ఎంత భూమి ఉంది? ఏ భూమి ఎవరి పేరు మీద ఉంది.? ప్రభుత్వ భూమి ఎంత? అటవి భూమి, దేవాదాయ భూములు ఎన్ని ఉన్నాయి అనే విషయం స్పష్టంగా ఈ సర్వేలో వెలువడనుంది.

జనం నుంచే జానపదం

- కామారెడ్డి కలెక్టర్ సత్యనారాయణ

కామారెడ్డి: జనం నుంచి వచ్చిందే జానపదమని కలెక్టర్ సత్యనారాయణ అన్నారు. సోమవారం రాత్రి కామారెడ్డి పార్శిరాములు కల్యాణ మండపంలో నిర్వహించిన జానపద కళకారుల ఉత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జానపదానికి అంతం ఉండదని అన్నారు. ప్రజల గొంతులో జానపదం నిత్యం నానుతుందని అన్నారు. తన చిన్నతనంలో జానపద కళకారులకు గ్రామాల్లో ప్రత్యేక గుర్తింపు అభిమానం ఉండేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జానపద కళకారులను ఆదుకునేందుకు కృషి చేస్తుందన్నారు. అందులో భాగంగానే ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. 50 సంవత్సరాలు దాటిన జానపద కళకారులకు పించన్ సౌకర్యాన్ని కూడా ప్రభుత్వం కల్పించిందన్నారు. పించన్ రాని కళకారులు జిల్లా పౌర సరఫరాల శాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాల ని కోరారు. అంతకు ముందు జానపద కళకారులు తమ వేశధారణాలతో ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల నుంచి ర్యాలీగా పార్శిరాములు కల్యాణ మండపం వరకు వచ్చారు. అనంతరం కళకారులు తమ విన్యా సాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో జేసీ సత్తయ్య, డీఆర్వో మణిమాల, జిల్లా సంక్షేమ అభివృద్ధి అధికారులు దేవీదాస్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



కళాకారుల ప్రదర్శన



మాట్లాడుతున్న కలెక్టర్ సత్యనారాయణ

'హరితహారం లక్ష్యాన్ని పూర్తి చేయాలి'

కామారెడ్డి: హరితహారం స్పెషల్ అధికారులు తమకు కేటాయించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని కలెక్టర్ సత్యనారాయణ అదేశించారు. సోమవారం సాయంత్రం జనహిత సమావేశం మందిరంలో నిర్వహించిన సమన్వయ సమావేశంలో వివిధ శాఖల అధికారుల పని తీరును సమీక్షించారు. ఈ సందర్భంగా జనహితకు వచ్చిన ఫిర్యాదులపై సంబంధిత అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జేసీ సత్తయ్య, సీపీవో శ్రీనివాస్, ఉద్యానవన శాఖ ఏడీ శేఖర్, పరిశ్రామల శాఖ జీఎం వెంకటేశ్వర్లు, డీఎఫ్‌వో బాలమణి తదితరులు పాల్గొన్నారు.

జర దేఖో


ట్యాంకర్ వద్ద నీరు పట్టుకుంటున్న గడ్కోల్ గ్రామస్థులు

వర్షాకాలంలోనూ..

● గ్రామంలో వట్టిపోయిన బోర్లు
● ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా
● వృథాగా మారిన నీటి ట్యాంకులు

తాగునీటికి కటకట

సాధారణంగా ఎండాకాలంలో గ్రామాల్లో తాగునీటి సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటారు. నీటి సమస్యను పరిష్కరించేందుకు అధికారులు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసి సమస్యను కొంత వరకు పరిష్కరించే దిశగా చర్యలు చేపడుతుంటారు. కానీ ఈ గ్రామంలో మాత్రం వర్షాకాలంలోనూ ప్రజలు బిందెలతో రోడ్డెక్కాల్సిన పరిస్థితి. తాగునీటి కోసం తంటాలు పడక తప్పని దుస్థితి. ట్యాంకర్ వచ్చే వరకు ఎదురు చూస్తూ పనులు సైతం మానుకోవాల్సిందే. ఇక గ్రామంలో ఏవైన శుభకార్యాలు ఉంటే నీటి కోసం పడే పాట్లు అన్నీఇన్నీ కావు. ఇదీ సిరికొండ మండలంలోని గడ్కోల్ గ్రామస్థుల గడ్డు పరిస్థితి.

సిరికొండ : వర్షాకాలంలోనూ నీటి కోసం పరుగులు తీయాల్సిన పరిస్థితి మండలంలోని గడ్కోల్ గ్రామస్థులది. గ్రామంలో ట్యాంకులు ఉన్నా.. బోర్లు ఉన్నా.. ఉపయోగం లేకుండా పోయింది. బోర్లన్నీ వట్టిపోవడమే ఇందుకు ప్రధాన కారణం. ఒక వైపు తేలిక పాటి వర్షాలు కురుస్తున్నా గ్రామంలో గల బోరుబావుల్లో మాత్రం చుక్క నీరు రావడం లేదు. అన్ని వట్టిపోయి నీళ్లందక ప్రజలు తిప్పలు పడుతున్నారు. దీంతో పంచాయతీ పాలక వర్గం ప్రతీ ట్యాంకర్ ద్వారా ప్రజలకు తాగునీటిని సరఫరా చేస్తోంది.

● నీటి కోసం ఇబ్బందులు పడుతున్న ప్రజలు..

గ్రామంలో ఉన్న ట్యాంకుల్లోకి నీళ్ల రాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. తాగడానికి నీళ్ల లభించడం లేదు. గ్రామంలో ఎవరైనా సొంతగా వేల రూపాయలు ఖర్చు చేసి వందలాది అడుగుల లోతు బోరు బావి తవ్వుకుంటే తప్ప నీళ్ల లభించడం లేదు. గ్రామంలో కొందరి ఇళ్లల్లో ఉన్న సొంత బోరుబావుల నుంచి కొందరు నీరు తెచ్చుకుంటున్నారు. కాగా కొందరు బోరు యజమానులు సైతం కరెంట్ బిల్లు అధికంగా వస్తుందంటూ.. నీటిని ఇచ్చేందుకు నిరాకరిస్తున్నారు. పొలాల వద్దకు వెళ్దామన్నా.. పొలాల్లోనే నీరు పారక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ఎవరైనా వెళ్తే రానివ్వడం లేదని గ్రామస్థులు చెబుతున్నారు. ఇక గ్రామంలో ఏదైనా ఫంక్షన్ జరిగినా, ఎవరైనా చనిపోయినా స్నానాలు చేసేందుకు సైతం నీరు లభించక గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారు.

● ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా..

గ్రామస్థులు నీటి కోసం ఎదుర్కొంటున్న తిప్పలను కొంతైనా తగ్గించేందుకు పంచాయతీ పాలక వర్గం ఈ నెల 12వ తేదీ నుంచి ట్యాంకర్‌ద్వారా నీటి సరఫరా ప్రారంభించింది. ప్రతీ రోజు ఉదయం నుండి సాయంత్రం వరకు 25వేల లీటర్ల నీటిని సరఫరా చేస్తున్నారు. వర్షాకాలం సగం గడిచినప్పటికి భారీ వర్షాలు కురువక పోవడం వల్ల భూగర్భ జలాలు తగ్గిపోయి తాగునీటికి ఎద్దడి నెలకొంది. గ్రామానికి పక్కనే కప్పల వాగు ఉన్నా వర్షాలు లేక పోవడంతో కళావిహీనంగా దర్శనమిస్తోంది. గ్రామంలోని తవ్విన బోర్లలలో మోటార్లను దించినా నీరు రాని పరిస్థితి నెలకొంది. వర్షాకాలంలోనే పరిస్థితి ఇలా ఉంటే ఎండాకాలంలో ఎలా ఉంటుందోనని ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

● నిరుపయోగంగా మారిన ట్యాంకులు..

గ్రామంలో 3223 మంది జనాభా ఉంది. గ్రామంలో నీటి సరఫరాకు గాను 60 వేల లీటర్ల సామర్థ్యం గల ట్యాంకులు 2, మినీ ట్యాంకులు 12 ఉన్నాయి. ఎస్సీ కాలనీలో మిషన్‌భగీరథ పథకంలో నూతనంగా 60 వేల లీటర్ల సామర్థ్యంలో ట్యాంకు నిర్మాణం చేపట్టారు. కానీ ఇంకా కనెక్షన్ ఇవ్వలేదు. ట్యాంకుల్లో నీరు నింపడానికి పది బోరుబావులు ఉన్నా.. అందులో కేవలం రెండు బోరుబావుల్లో మాత్రమే నీళ్ల ఉన్నాయి. ఈ రెండు బావుల్లో కేవలం 1.5హెచ్‌పీ మోటర్లు బిగించి ట్యాంకర్ల ద్వారా ప్రజలకు తాగు నీటిని అందిస్తున్నారు. అన్ని ఉన్నా.. అల్లుని నోట్లో శని ఉన్నట్లు బోరు బావులు, ట్యాంకులు ఉన్న భూగర్భ జలాలు లేకపోవడం వల్ల గడ్కోల్ గ్రామంలో నీటి కటకట తీవ్రమయింది. పరిస్థితి ఇలాగే ఉంటే రానున్న రోజుల్లో ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కోక తప్పని పరిస్థితి నెలకొంది.

● చెక్ డ్యాంలు ఉన్నా.. పెరగని భూగర్భ జలాలు..

పదిహేనేళ్ల క్రితం గ్రామ పక్కనే ప్రవహించే కప్పల వాగులో సబ్ సర్ఫేస్ చెక్ డ్యాంను అప్పటి ప్రభుత్వం నిర్మించింది. అయిన భూగర్భ జలాలు పెరగక పోవడం పట్ల ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఇటీవల అదే కప్పల వాగుపై నాలుగున్నర కోట్లతో చెక్ డ్యాంను నిర్మించారు. కాగా ఈ ఏడాది వర్షాలు ఆశించిన స్థాయిలో కురవకపోవడంతో నీరు చేరలేదు.

● బోరుబావుల తవ్వకానికి నిధులు మంజూరు చేయాలి..

గ్రామంలో తాగునీటికి గడ్డు పరిస్థితులు నెలకొన్న దృష్ట్యా అదనంగా బోరుబావులు తవ్వేందుకు నిధులు మంజూరు చేయాలని ప్రజలు కోరుతున్నారు. అధికారులు ,ప్రజాప్రతినిధులు స్పందించి అదనపు బోరుబావులు తవ్వేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. వాగుల్లోనే బావులు తవ్వించి ప్రజలకు నీళ్ల అందించడానికి జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ప్రభుత్వం ఆదుకోవాలి..

మా గ్రామంలో తాగునీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పది బోరుబావులు ఉన్నా.. అవి నిరుపయోగంగా ఉన్నాయి. కేవలం రేండు బోర్లు మాత్రమే నీరు అందిస్తున్నాయి. అవి కూడా అంతంత మాత్రంగానే. దీంతో ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ప్రతిరోజూ ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. అయినా సమస్యలు తప్పడం లేదు. మా గ్రామంలో నెలకొన్న పరిస్థితి దృష్ట్యా ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయించి ఆదుకోవాలి. తాగునీటి కోసం తిప్పలు పడుతున్న గ్రామస్థులను ఆదుకోవాలి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌ను కలిసి గ్రామంలో నెలకొన్న తాగునీటి ఎద్దడి తీవ్రతను వివరించాము. తక్షణ సహాయంగా 1.5 హెచ్‌పీ మోటార్లను ఇప్పించాలని అడిగాం. మిషన్ భగీరథ పథకంలో భాగంగా గ్రామంలో ట్యాంకు నిర్మించినా.. ఇంకా నీరు చేరలేదు. కానీ ఇప్పుడు మాత్రం గ్రామంలో తాగునీటి కోసం తిప్పలు తప్పడం లేదు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి గ్రామంలో అదనంగా బోరుబావులు తవ్వేందుకు చర్యలు తీసుకోవాలి. వర్షాకాలంలోనే పరిస్థితి ఇంత తీవ్రంగా ఉంటే వచ్చే ఎండాకాలంలో నీటి తిప్పలు ఏ స్థాయిలో ఉంటాయోనని ప్రజలు భయాందోళన చెందుతున్నారు.

- సీతారాంనాయక్, సర్పంచ్, గడ్కోల్

పూర్తయ్యేదెన్నడో ?

● జిల్లాలో నియోజకవర్గానికో క్యాంపు కార్యాలయం మంజూరు
● ఎల్లారెడ్డి, బాన్సువాడలో శంకుస్థాపనకే పరిమితం

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాల నిర్మాణం..

ఎల్లారెడ్డి టౌన్ : నియోజకవర్గంలోని ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసేందుకుగానూ రాష్ట్ర ప్రభుత్వం శాసన సభ్యుల కోసం ప్రతీ నియోజకవర్గాల కేంద్రాలలో క్యాంపు కార్యాలయాలను నిర్మించి ఇవ్వాలని నిర్ణయించింది. ఇందులో భాగంగానే జిల్లాలోని కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ, జుక్కల్ నియోజకవర్గానికో క్యాంపు కార్యాలయాన్ని మంజూరు చేసింది. ఇందుకోసం నిధులు కూడా మంజూరు చేసింది. అయితే ఇప్పటి వరకు వీటి నిర్మాణపు పనులు కొన్నిచోట్ల మందకొడిగా సాగుతుండగా, మిగతా చోట్ల కేవలం శంకుస్థాపనలకే పరిమితమయ్యాయి. ఈ పనులకు పునాది రాళ్ళు ఎప్పుడు పడతాయో కూడా తెలియని పరిస్థితి నెలకొంది. దీంతో క్యాంపు కార్యాలయాలను వచ్చే నెల సెప్టెంబర్ దసరాలోపు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్న ప్రభుత్వ లక్ష్యం ఎప్పుడు నెరవేరుతుందోనని ప్రజలు ఎదురుచూస్తున్నారు.

● ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు ఏర్పాటు..


నియోజకవర్గంలోని ప్రజలకు స్థానిక ఎమ్మెల్యేలు అందుబాటులో ఉండి వారి సమస్యలను తక్షణమే పరిష్కారం అయ్యేలా చూసేందుకు నియోజకవర్గానికో క్యాంపు కార్యాలయాన్ని నియోజకవర్గ కేంద్రాలలో ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. నియోజకవర్గాలలో నుండి ఎమ్మెల్యేను కలిసేందుకు దూర ప్రాంతాలకు వెళ్ళే ప్రజలకు వీటి ఏర్పాటుతో ప్రజలు ఎదుర్కొనే సమస్యలు వెంటనే పరిష్కారం అయ్యే అవకాశం ఉందని భావించిన ప్రభుత్వం ఒక్కో నియోజకవర్గానికి కోటి రూపాయల చొప్పున నిధులను కూడా మంజూరు చేసింది. వీటి నిర్మాణాలను త్వరిత గతిన పూర్తి చేయాలని రోడ్లు భవనాల శాఖకు అప్పగించింది. నిర్మాణాల కోసం ఇప్పటికే ప్రభుత్వం నిధులను కూడా మంజూరు చేసింది. జిల్లాలోని కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ, జుక్కల్ నియోజకవర్గాలలో వీటిని నిర్మించాల్సి ఉంది. చాలా వరకు వీటి నిర్మాణపు పనులు ఇంకా ప్రారంభం కాకపోవడంతో స్థానిక ఎమ్మెల్యేలు హైదరాబాద్ నుంచి వచ్చి ఇక్కడ పలు అభివృద్ధి కార్యక్రమాలకు హాజరైనప్పుడు, విశ్రాంతి తీసుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారు.

● జిల్లాలో శంకుస్థాపనలకే పరిమితం..

జిల్లాలోని 4 నియోజకవర్గాలకు ఒక్కో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఏర్పాటుకు ప్రభుత్వం కోటి రూపాయల చొప్పున నిధులు మంజూరు చేసింది. జిల్లాలోని ఎల్లారెడ్డి నియోజకవర్గ కేంద్రంలో క్యాంపు కార్యాలయ నిర్మాణం కోసం కోటి రూపాయలను ప్రభుత్వం కేటాయించింది. ఇందుకోసం పట్టణ శివారులోని స్థలాన్ని ఎంపిక చేయగా, భవన నిర్మాణ పనులకు స్థానిక నేతలు, ఆర్‌అండ్‌బీ అధికారులు శంకుస్థాపన చేశారు. ఇక్కడ పనులు ఏమాత్రం ప్రారంభం కాలేదు. కామారెడ్డి నియోజకవర్గ కేంద్రంలోని క్యాంపు కార్యాలయం పిల్లర్లను పూర్తి చేయగా స్లాబ్ స్థాయిలో ఉంది. ఇక బాన్సువాడ నియోజకవర్గ కేంద్రంలో క్యాంపు కార్యాలయం కేవలం శంకుస్థాపనకే పరిమితమైంది. ఇక్కడ సదరు కాంట్రాక్టర్ పునాది పనులను ప్రారంభించి పనులను వదిలేయగా ఇప్పటికీ ఎలాంటి కదలికలు లేవు. జుక్కల్ నియోజకవర్గ కేంద్రంలోని బిచ్కుంద మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయం మాత్రం గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటు మొదటి అంతస్తు పనులు పూర్తి అవ్వగా గ్రౌండ్‌ఫ్లోర్‌లో ఇటుకతో గోడల నిర్మాణం చేపట్టి వదిలేశారు. ఇదివరకు ఇక్కడ పనులు చురుగ్గా సాగినా ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు తోడు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా పనులు నిలిచిపోయాయి. అయితే దసరాలోపు క్యాంపు కార్యాలయ భవన నిర్మాణ పనులు పూర్తి చేయాలన్న ప్రభుత్వ లక్ష్యం ఎప్పటికి నెరవేరుతుందోనని ఆయా నియోజకవర్గాల ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నిర్మాణ పనులు చేపట్టేల చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

'ఆంధ్రజ్యోతి' ఫోకస్


ఎల్లారెడ్డిలో శిలాఫలకానికి పరిమితమైన క్యాంపు కార్యాలయ నిర్మాణం



బీడీ కార్మికుల పిల్లలు ఉన్నత చదువులు చదువుకునేందుకు, ఆర్థికంగా అండగా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం ఉపకార వేతనాలు అందజేస్తోంది. గతంలో బీడీ కార్మికులు చదివే పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలే నేరుగా సంబంధిత శాఖ అధికారులకు ఒకేసారి దరఖాస్తులు అందచేసేవి. తాజాగా ప్రభుత్వం కొత్త విధానం ప్రవేశపెట్టింది. ఆయా పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలకు సంబంధం లేకుండా నేరుగా బీడీకార్మికులే దరఖాస్తు చేసుకోవాలి. అదీ ఆన్‌లైన్ విధానంలోనే. దీంతో నిరక్షరాస్యులైన బీడీ కార్మికులు ఇబ్బందులు పడుతున్నారు. ఎలా దరఖాస్తు చేసుకోవాలో అర్థం కాక సతమతం అవుతున్నారు. పైగా అధికారులు సైతం దీనిపై అవగాహన కల్పించడంలో చర్యలు తీసుకున్నదీ లేదు.

బీడీ కార్మికుల ఉపకార వేతనాలకు నమోదు..

ఆన్‌లైన్‌లోనే !

● పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు ఇక నుంచి నేరుగా దరఖాస్తు చేసుకోవాల్సిందే.. ● కొత్త విధానంతో విద్యార్థులకు ఇబ్బందులు

కామారెడ్డి: కామారెడ్డి జిల్లాలో వ్యవసాయం తర్వాత ఎక్కువ మంది బీడీ పరిశ్రమ పైనే ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు. రోజంతా రెక్కలు ముక్కలు చేసుకొని కూర్చుంటే చేసే వెయ్యి బీడీలకు వారికి వచ్చేది కేవలం రూ.173లు మాత్రమే. కంపెనీలు పని చేసేది నెలలో 20 రోజులకు మించి ఉండదు. ఈ లెక్కన నెలకు వచ్చేది రూ.3460లు మాత్రమే. దీనికి తోడు ఆరోగ్య సమస్యలు వెంటాడుతునే ఉంటాయి. క్షయ, క్యాన్సర్, కళ్ల జబ్బులతో బతుకులు పొగబారుతున్నాయి. దీంతో పిల్లల చదువులకు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అయితే కేంద్ర కార్మిక సంక్షేమ శాఖ ప్రతీ సంవత్సరం బీడీ కార్మికుల పిల్లల చదువుల కోసం ఉపకారవేతనాలు మంజూరు చేస్తోంది. ఈ సారి దరఖాస్తు విధానం మారడంతో పాటు ప్రచార లోపం కారణంగా ఎక్కువ మంది బీడీ కార్మికులు దరఖాస్తులు ఎలా చేయాలో తెలియక అవస్థలు పడుతున్నారు.

● కొత్తగా ఆన్‌లైన్ విధానంలో..

గతంలో బీడీ కార్మికులు తమ పిల్లలు చదువుకునే పాఠశాలలు, కళాశాలల నుంచి దరఖాస్తులు చేసుకున్నారు. పాఠశాల, కళాశాల యాజమాన్యాలు ఈ దరఖాస్తుల జాబితాను ఒకే సారి బీడీ సంక్షేమ శాఖ కార్యాలయానికి అందించేవి. అయితే ఈ సారి విద్యా సంస్థల ప్రమేయం లేకుండా నేరుగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే విధానాన్ని ప్రవేశ పెట్టారు. 1వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులకు జూలై 15 నుంచి సెప్టెంబర్ 30వ తేది వరకు ఇంటర్, డిగ్రీ చదివే విద్యార్థులు అక్టోబర్ 3 1వ తేది వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు. అయితే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసే విధానంపై నిరక్షరాస్యులైన బీడీ కార్మికులకు అవగాహన లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

● ప్రచార లోపంతో స్పందన కరువు..

కామారెడ్డి జిల్లాలో 90వేలు, నిజామాబాద్ జిల్లాలో 89వేలు మంది బీడీ కార్మికులు ఉన్నారు. బీడీలు చుడితే వచ్చే ఆదాయం కుటుంబ పోషణకు సరిపోతుంది. పిల్లల చదువులకు ఆర్థిక ఇక్కట్లు ఎదురవుతున్నాయి. ప్రతీ సారి ప్రభుత్వం మంజూరు చేసే బీడీ కార్మికుల పిల్లల ఉపకారవేతనాలతో ఎంతో కొంత ఆర్థికంగా ప్రయోజనం కలిగేది. ఈ సారి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఉండటం, దీని పై బీడీ కార్మికులకు తెలియకపోవడంతో దరఖాస్తు చేసుకోవడానికి ఆసక్తి చూపడం లేదు. మారిన దరఖాస్తు విధానం పై ప్రచార లోపం స్పష్టంగా కనిపిస్తోంది. కామారెడ్డి జిల్లాలో 45వేలు, నిజామాబాద్ జిల్లాలో 48 వేల మంది బీడీ కార్మికుల పిల్లలు 1వ తరగతి నుంచి ఉన్నత చదువులు అభ్యసిస్తున్నారు. ఇంటర్, డిగ్రీ, డిప్లొమా విద్యార్థులకు ఆన్‌లైన్ దరఖాస్తు విధానం పై అవగాహన ఉన్నా ప్రచారం లేని కారణంగా వారు కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం కోల్పోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. బీడీ కార్మికుల పిల్లల ఉపకార వేతనాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని గత నెల 15న కేంద్ర బీడీ కార్మిక సంక్షేమ శాఖ ప్రకటన జారీ చేసింది. నెల 15రోజులు కావస్తున్నా ఆన్‌లైన్ దరఖాస్తు విధానం పై ప్రచారం లేకపోవడంతో ఉపకార వేతనాల కోసం బీడీ కార్మికుల పిల్లలు దరఖాస్తులు చేసుకోవడం లేదు. అయితే దరఖాస్తులు తక్కువగా వచ్చే విషయాన్ని గమనించిన బీడీ కార్మిక సంక్షేమ శాఖ అధికారులు ఆన్‌లైన్ దరఖాస్తు విధానం పై విస్తృత ప్రచారం చేయించాలని ఆయా జిల్లాల కార్మిక శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. పాఠశాలలు, కళాశాలల్లో ఈ దరఖాస్తు విధానం పై ప్రచారం కల్పిస్తూ అవగాహన కల్పించాలని సూచించారు.

● దరఖాస్తు విధానం ఇలా..

బీడీ కార్మికుల పిల్లల ఉపకార వేతనాల కోసం దరఖాస్తు చేసుకునే బీడీ కార్మికులు దరఖాస్తు ఫారంతో పాటు తమ పీఎఫ్ కార్డు, విద్యార్థికి చెందిన గత ఏడాది తరగతి మార్కుల మెమో, ఆధార్ కార్డు బ్యాంకు పాసుపుస్తకం, బీడీ కార్మికురాలి సంవత్సర ఆదాయం ధృవీకరణ పత్రం, విద్యార్థి పాస్‌పోర్టు సైజ్ ఫొటో, బీడీ కంపెనీ గుర్తింపు కార్డును జతచేయాలి. ఈ పత్రాలను నేషనల్ స్కాలర్ షిప్ పోర్టల్, వెబ్ సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసి విద్యార్థి పేరిట లాగిన్ కావాల్సి ఉంటుంది.

ఆన్‌లైన్ దరఖాస్తు విధానం గురించి తెలియదు..



నాకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నారు. గత సంవత్సరం బీడీ కార్మికుల పిల్లల స్కాలర్ షిప్ కోసం పాఠశాల వారే దరఖాస్తు చేశారు. ఈ సారి కూడా అలాగే ఉంటుందని అనుకున్నాం. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలనే విషయం తెలియదు. పాఠశాల ఉపాధ్యాయులు కూడా తెలుపలేదు. అయితే దరఖాస్తు చేసుకోకుండా ఆర్థికంగా నష్టపోయే వాళ్లం. ఇప్పుడు తెలిసింది. కానీ ఆన్‌లైన్ విధానం గురించి అవగాహన లేదు.

- దేవుపల్లి నవీన, బీడీ కార్మికురాలు, అన్నారం

అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి..

బీడీ కార్మికుల పిల్లల ఉపకార వేతనాలు పొందేందుకు ఈ సారి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ఈ విషయమై అన్ని పాఠశాలలకు, కళాశాలలకు సమాచారం అందించాం. విద్యాసంస్థలతో సంబంధం లేకుండా బీడీ కార్మికులే ఆన్‌లైన్‌లో అన్ని వివరాలతో దరఖాస్తులు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ అవకాశాన్ని బీడీ కార్మికులు సద్వినియోగం చేసుకోవాలి. వివరాలకు కామారెడ్డిలోని సుభాష్ థియేటర్ సమీపంలోని బీడీ కార్మిక సంక్షేమ ఆస్పత్రిలో, లేదా హైదరాబాద్‌లోని లేబర్ వెల్ఫేర్ కమిషనర్, లేబర్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ కార్యాలయంలో అందుబాటులో ఉంచిన 040-24658026నెంబర్‌ను సంప్రదించాలి.

- గోపిరెడ్డి, కార్మిక శాఖ అధికారి, కామారెడ్డి

రైతు సమాచారం


పత్తి పంటను పరిశీలిస్తున్న ఏవో వెంకటేష్

పత్తిలో పింక్ పురుగు

● ఎండిపోయి రాలిపోతున్న ఆకులు
● రైతుల్లో ఆందోళన

సిరికొండ : వాతావరణంలో మార్పుల వల్ల పత్తిపంటను గులాబీ(పింక్) రంగు పురుగు ఆశించింది. దీంతో ఆకులు క్రమంగా ఎండిపోయి రాలిపోతున్నాయి. ఫలితంగా పంట దెబ్బతింటోందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పురుగు ప్రస్తుతం ప్రాథమిక దశలో ఉన్నందున రైతులు తక్షణమే నివారణ చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచిస్తున్నారు. పది రోజుల క్రితం వరకు పత్తి పంటకు అనుకూలమైన వాతవరణం ఉండడంతో రైతుల్లో ఆనందం నెలకొంది. అడపా దడపా వర్షాలు కురుస్తుండడంతో పత్తి పంట బాగా పెరిగింది. ఎలాంటి చీడపీడలు ఆశించకపోవడంతో రైతులు సంతోషంగా ఉన్నారు. వారం రోజుల నుంచి మబ్బుల కారణంగా పత్తిని గులాబీరంగు పురుగు ఆశించింది. ఆకులు ఎర్రగా మారడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. పంట చేతి కందుతుందా. లేదా ? అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆకులు రాలిపోతుండటంతో పూత, కాయ రాని పరిస్థితులు నెలకొన్నాయని వాపోతున్నారు.


గులాబీ పురుగుతో వాడిపోయిన ఆకు

నివారణ చర్యలు చేపట్టాలి..

పత్తి పంటను గులాబీ రంగు పురుగు ఆశించింది. ప్రస్తుతం ప్రాథమిక దశలోనే ఉన్నందున రైతులు వెంటనే నివారణ చర్యలు తీసుకోవాలి. లేదంటే చేనంతా వ్యాప్తి చెంది ఆకుల రసాన్ని పీల్చేస్తాయి. రసాన్ని పీల్చడం వల్ల ఆకులు ఎండిపోయి రాలిపోతాయి. గులాబీరంగు పురుగు నివారణకు మోనోక్రొటోఫాస్ 1.6 మిల్లీ లీటర్లు లేదా ఎసిపేట్ 1.5 గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి. పురుగు ఎక్కుగా ఉంటే ఎసిటామిప్రిడ్ 0.2 గ్రాములు లేదా ఇమిడాక్లోప్రిడ్ 0.25 మిల్లీ లీటర్లు లేదా ఫ్లోనికోమిడ్ 0.3 గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

- వెంకటేశ్, ఏవో, సిరికొండ

"ఆనందోబ్రహ్మ" హిట్ తరువాత వస్తున్న మరో "హర్రర్ కామెడీ థ్రిల్లర్"

సెప్టెంబర్ 1న బ్రహ్మాండమైన విడుదల



Lakshmikala Cinepride - లక్ష్మీకళ సినీప్రైడ్ మల్టీప్లెక్స్ ఎ/సి - మూసాపేట్
BVK Multiplex - విజయలక్ష్మి మల్టీప్లెక్స్ ఎ/సి - ఎల్.బి.నగర్
మీరజ్ శాలిని శివాని ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
PVR - ఫోరం మాల్ మల్టీప్లెక్స్ ఎ/సి - కూకట్‌పల్లి
PVR - సెంట్రల్ మాల్ మల్టీప్లెక్స్ ఎ/సి - పంజాగుట్ట
PVR - ఇన్ ఆర్బిట్‌మాల్ మల్టీప్లెక్స్ ఎ/సి - మాదాపూర్
Big Cinemas Ameerpet - బిగ్‌సినిమాస్ మల్టీప్లెక్స్ ఎ/సి - అమీర్‌పేట్
INOX - జి.వి.కె. మాల్ మల్టీప్లెక్స్ ఎ/సి - బంజారాహిల్స్
మరియు మీ అభిమాన థియేటర్లలో

CONTACT: 9154578901

సెప్టెంబర్ 2న బ్రహ్మాండమైన విడుదల



PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్	T ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్	లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
PVR సెంట్రల్ మాల్ - పంజాగుట్ట	ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్	ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా
INOX ఎం.పి మాల్ - కాచిగూడ	ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
Big Cinemas బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్	Cinetown సినీటౌన్ ఎ/సి - మియాపూర్
Big Cinemas లియోనియో - శామీర్‌పేట్	BVK Multiplex విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
Cinépolis మంజీరా మాల్ - కూకట్‌పల్లి	ASIAN Shah Shahenshah షా షహెన్‌షా ఎ/సి చింతల్
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి	ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్	GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్	SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి	S2 ఎస్2 సినిమాస్ - వరంగల్
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	మరియు మీ అభిమాన థియేటర్లలో

ప్రేమికుడే సైనికుడయితే జయ జానకి నాయకుడవుతాడు

విజయవంతమైన 3వ వారం



సంధ్య 35 -ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మల్లిఖార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
SVC **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 2.15PM
SVC **సంగీత** - ఆర్.సి.పురం 11.30,2.30,6.30,9.30
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

PVR Forum Mall - 2.00PM	ASIAN Cine Square - 10.40, 1.40,7.25PM	T 11.15,6.15
INOX ఎ/సి - 1.35, 4.25,10.15PM	Cine Planet - 1.20	ASIAN - 10.40, 4.30,10.25PM
ASIAN GPR Multiplex - 4.40PM	BVK Multiplex - 10.15PM	SVC - 4.30,10.25
ASIAN - 1.40,7.30	GEETHA ASIAN ఎ/సి - 1.40, 4.30,7.40PM	S2 - 12.10, 3.15,6.25,9.40
ASIAN RADHIKA - 7.40PM		

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
ఇంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
విష్ణు - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
లక్ష్మి - శంషాబాద్ 11.30,2.15,6.30,9.15
వెంకటసాయి - కీసర 11.00,2.00,6.00,9.00

వరంగల్
రాధిక ఎ/సి - వరంగల్
S2 సినిమా - వరంగల్
అశోక - హన్మకొండ
ముకుంద్ - మహబూబాబాద్
SVC కృష్ణ K.M - జనగాం
అరవింద్ - నర్సంపేట్
ఊర్వశి - భూపాల్‌పల్లి
జయ డీలక్స్ - పరకాల
అశ్విని కళామందిర్ - తొర్రూర్

ఖమ్మం
శ్రీ తిరుమల - ఖమ్మం
పూర్ణ ఎ/సి - కొత్తగూడెం
గోపాలకృష్ణ - భద్రచలం
శ్రీనివాస ఎ/సి - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
లలిత ఎ/సి - ఇల్లందు
శాంతి ఎ/సి - మధిర
వెంకటదుర్గా - అశ్వరావుపేట

కరీంనగర్
శివ ఎ/సి - కరీంనగర్
ఊర్వశి - గోదావరిఖని
నటరాజ్ - జగిత్యాల
నటరాజ్ - సిరిసిల్లా
అన్నపూర్ణ - హుజూరాబాద్
అన్నపూర్ణ - జమ్మికుంట

శ్రీరాజరాజేశ్వరి - వేములవాడ

నిజామాబాద్
లలిత మహల్ - నిజామాబాద్
దర్శన్ ఎ/సి - కామారెడ్డి
వెంకటేశ్వర - బాన్సువాడ
రాజారమేష్ - ఆర్మూర్
వెంకటేశ్వర - బోధన్

మహబూబ్‌నగర్
తిరుమల - మహబూబ్‌నగర్
పరమేశ్వరా - షాద్‌నగర్
శ్రీరామా ఎ/సి - వనపర్తి
శ్రీనివాస ఎ/సి - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
రాఘవేంద్ర ఎ/సి - జడ్చర్ల
శ్రీసాయిరామ్ - అచ్చంపేట్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
భవాని ఎ/సి - కొత్తకోట
నేషనల్ ఎ/సి - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లపూర్
శివసాయి ఎ/సి - ఐజా

నల్గొండ
నటరాజ్ ఎ/సి- నల్గొండ
రాఘవ - మిర్యాలగూడ
శకుంతల ఎ/సి - కోదాడ
ఓంకార్ - భువనగిరి
వెంకటేశ్వర - నరికేల్

వెంకటేశ్వర - దేవరకొండ

ఆదిలాబాద్
నటరాజ్ డీలక్స్ - ఆదిలాబాద్
వెంకటేశ్వర - మంచిర్యాల
వెంకటేశ్వర - నిర్మల్
వెంకటేశ్వర - కాగజ్‌నగర్
బాలాజీ ఎ/సి - బెల్లంపల్లి

మెదక్
శ్రీనివాస ఎ/సి - సిద్దిపేట
నటరాజ్ - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట
అనురాగ్ - జహీరాబాద్
సంతోష్ ఎ/సి - గజ్వేల్
సాయి డీలక్స్ - నర్సాపూర్
సినీమ్యాక్స్ ఎ/సి - మెదక్

రంగారెడ్డి
చంద్ర ఎ/సి - తాండూర్
శారద ఎ/సి - పరిగి
సాయిబాబా - శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ల
సినీమ్యాక్స్ - వికారాబాద్

రాయచూర్
చంద్రహాస్ - గంగావతి

విజయవంతమైన 3వ వారం



శాంతి

70 ఎంఎం ఎ/సి - నారాయణగూడ
11.15,2.15,6.00,9.00

అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
11.30,2.30,6.30,9.30

రాజధాని కాంప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
11.00,2.00,6.00,9.00

Lakshmikala Cinepride - మూసాపేట్ 2.40,9.00	Cinépolis కూకట్‌పల్లి - 7.40PM
ASIAN GPR Multiplex - కూకట్‌పల్లి 1.40,10.25	Cinépolis మల్కాజ్‌గిరి - 4.30PM
ASIAN అత్తాపూర్ 1.15,10.20	Cinépolis అత్తాపూర్ - 4.30PM
ASIAN RADHIKA రాధికా - కాప్రా 1.40PM	TIVOLI - 1.20,7.00,10.15
ASIAN Cine Square - ఉప్పల్ 10.50,4.40,7.25	Cine Planet కొంపల్లి 1.10,7.25PM
PRASADS మల్టీప్లెక్స్ - 2.40,7.15	దిల్‌సుఖ్‌నగర్ ఎ/సి - 5.00PM
PVR మాదాపూర్ - 10.40PM	T ఇసిఐఎల్ రోడ్స్ 2.15,9.15
PVR పంజాగుట్ట - 4.00PM	BVK Multiplex ఎల్.బినగర్ - 4.15PM
PVR కూకట్‌పల్లి - 10.00,7.30PM	ASIAN హన్మకొండ 7.40, 10.40
INOX బంజారాహిల్స్ - 7.05PM	GEETHA ASIAN - నిజామాబాద్ 4.35PM
INOX కాచిగూడ - 2.05PM	S2 - వరంగల్ 12.10,3.35,6.45PM
Big Cinemas Ameerpet అమీర్‌పేట్ - 1.40PM	SVC ప్రతిమ - కరీంనగర్ 10.40PM

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
శ్రీదేవి - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00



PRASADS ఎ/సి - 1.15,4.15,10.45	
PVR ఎ/సి - 1.35,7.20,10.20	
PVR బంజారాహిల్స్ 1.50,7.45,11.00	
PVR - పంజాగుట్ట 1.45,4.30,10.20	
PVR 10.30,2.20,4.30,7.35,10.45	
INOX ఎ/సి - 2.00,4.35,10.15	
INOX ఎ/సి - కాచిగూడ 1.55,8.10	
Cinemas Ameerpet అమీర్‌పేట్ - 1.40,7.40	
Cinemas Shameerpet ఎ/సి - శామీర్‌పేట్ 7.40	
Cinépolis కూకట్‌పల్లి 11.30,5.00,10.20	
Cinépolis ఎ/సి - 10.35,4.50,11.00	
Cinépolis ఎ/సి - 1.30,10.20	
Cine Planet కొంపల్లి 10.50,7.00,10.20	
దిల్‌సుఖ్‌నగర్ - 2.00,8.00	
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్స్ 11.15,6.15	
ASIAN ఉప్పల్ 1.20,4.40,10.20	
ASIAN - కూకట్‌పల్లి 4.50,7.50	
ASIAN - అత్తాపూర్ 1.30,10.20	
ASIAN రాధిక - కాప్రా 4.45,10.30	
MULTIPLEX BVK ఎల్.బి.నగర్ - 11.00,4.30	
ASIAN శ్రీదేవి - హన్మకొండ	
GEETHA ASIAN ఎ/సి - నిజామాబాద్	
SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్	
ఎస్2 సినీమాస్ ఎ/సి - వరంగల్	

దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.15,5.45,9.15
Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 6.00,9.00
శివపార్వతి - కూకట్‌పల్లి 11.15,2.15,6.15,9.15
వెంకటాద్రి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
లక్ష్మీకళా ఎ/సి - మూసాపేట్ 11.15,6.15,9.15
గంగ - గడ్డిఅన్నారం 2.15,9.15 | షెహన్ షా - హెచ్ఎంటి చింతల్ 9.30
టివోలి మల్టీప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్ 1.45,7.45,10.15
సినీటౌన్ మల్టీప్లెక్స్ ఎ/సి - మియాపూర్ 9.30PM
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15
మంజు 70 ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి 70 ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
సెలక్ట్ ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 2.15,9.00
వెంకటేశ్వర 70 ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా ఎ/సి - నాగారం 11.00,2.00,6.00,9.00

జెమిని కాంప్లెక్స్- వరంగల్	కృష్ణప్రియ ఎ/సి - కోదాడ	రంగా 70 ఎ/సి - వనపర్తి	మురళీ డీలక్స్ - జమ్మికుంట
సుందర్ మ్యాక్స్ - ఖమ్మం	సీతారామా - మణుగూరు	భవాని 70 ఎ/సి - పరిగి	దేవి 70 ఎ/సి - జడ్చర్ల
సాయికృష్ణ - కరీంనగర్	విశ్వరూప ఎ/సి - కొత్తగూడెం	కేజేఆర్ ఎ/సి భువనగిరి	మహేశ్వరి - నారాయణ్‌పేట్
శ్రీనివాస - మహబూబ్‌నగర్	అలంకార్ - సూర్యాపేట	విమల్ ఎ/సి - సిరిసిల్ల	కళాంజలి ఎ/సి - ఇల్లందు
శ్రీదేవి ఎ/సి - నిజామాబాద్	వెంకటేశ్వర - నల్గొండ		

SUPER HIT... నేడే చూడండి



సంధ్య 70 ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

PRASADS ఎ/సి - 1.00,4.00 తమిళ్: 1.45,7.45	ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 9.15PM
PVR మాదాపూర్ 10.30,1.20,7.10,10.50	ASIAN ఎ/సి - ఉప్పల్ 10.40,4.35,10.40
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్ 10.30,7.35	లక్ష్మీకళా - మూసాపేట్ 11.15,6.15
PVR ఎ/సి - పంజాగుట్ట 10.25,7.00,10.50	ASIAN - కూకట్‌పల్లి 10.40AM, 10.30PM
PVR 10.20,4.40,7.50,11.00 తమిళ్: 2.20PM	ASIAN ఎ/సి - అత్తాపూర్ 10.40AM, 4.40PM
INOX బంజారాహిల్స్ 11.15,4.35,7.20,10.20	ASIAN రాధికా ఎ/సి - కాప్రా 10.40,4.40
INOX కాచిగూడ - 12.35,5.10,10.00PM	ASIAN గంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15AM
Cinemas ఎ/సి - అమీర్‌పేట్ 10.10,4.20,10.40	Cinetown సినీటౌన్ - మియాపూర్ 11.30,6.30
Cinemas ఎ/సి - శామీర్‌పేట్ 10.50,1.30,7.55	ASIAN షెహన్ షా - చింతల్ 11.30,2.45
Cinépolis 11.00AM, 11.00PM, తమిళ్: 4.35PM	ASIAN - హన్మకొండ 10.30,4.40,7.05
Cinépolis 11.00AM, 10.10PM, తమిళ్: 1.30,7.05PM	GEETHA ASIAN - నిజామాబాద్ 10.40, 4.40PM
Cinépolis 11.10, 8.00 తమిళ్: 4.50,10.30	SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
TIVOLI ఎ/సి - సికింద్రాబాద్ 11.00,4.45	ఎస్2 సినీమాస్ - వరంగల్ 12.45,3.30,9.30
Cine Planet సినీప్లానెట్ - కొంపల్లి 10.40,4.20PM	
దిల్‌సుఖ్‌నగర్ 10.30,4.35,10.30	

MULTIPLEX BVK విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00,7.30
SVC మహాలక్ష్మి 70 ఎ/సి - కొత్తపేట 11.15,2.15
సప్న 70 ఎంఎం ఎ/సి - అబిడ్స్ 11.15,2.15,6.00,9.00
గెలాక్సి 70 ఎ/సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
శ్రీనివాస 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
నర్తకి 70 ఎంఎం ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
ఆరాధన 70 ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00
స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,6.00
కళ్యాణి 70 ఎ/సి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ ఎ/సి - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
శారదా 70 ఎంఎం ఎ/సి - కాప్రా 11.00,2.00
మెట్రో 70 ఎంఎం ఎ/సి - బహుదూర్‌పుర 11.00,2.00

కిషోర్ ఎ/సి - సూర్యాపేట్	రఘు పిక్చర్ ప్యాలెస్ - చర్ల	శివే 70 ఎ/సి - గంగావతి
కిన్నెరసాని - ఖమ్మం	వెంకటేశ్వర - తొర్రూర్	కూడలిసంఘమేశ్వర - సింధనూర్
సాయికృష్ణ ఎ/సి - కోదాడ	సినీమ్యాక్స్ - జహీరాబాద్	అపర్ణ 70 ఎ/సి - మాన్వి
శాంతి ఎ/సి - కామారెడ్డి	శ్రీనివాస ఎ/సి - తాండూర్	శ్రీలక్ష్మి 70 ఎ/సి - డోర్నకల్
రాఘవేంద్ర ఎ/సి - జడ్చర్ల	అశోకా - నిజామాబాద్	సువర్ణ - నారాయణ్‌ఖేడ్
శాంతి ఎ/సి - మర్రిపెడ	రామకృష్ణ - నాగర్‌కర్నూల్	లక్ష్మీ - మహబూబాబాద్
సాయికృష్ణ ఎ/సి - పరిగి	రాజశ్రీ ఎ/సి - రాయకల్	కృష్ణ టాకీస్ - సత్తుపల్లి
వెంకటేశ్వర - తిరుమలగిరి	పద్మనాభ - రాయచూర్	



అంజలి - సికింద్రాబాద్
PVR - కూకట్‌పల్లి | Cinépolis - కూకట్‌పల్లి
Cinemas - అమీర్‌పేట్ | Cine Planet - కొంపల్లి
అలంకార్ 70 ఎంఎం ఎ/సి - సూర్యాపేట
లక్ష్మి 70 ఎంఎం ఎ/సి - శంకరంపేట్
తిరుమల 70 ఎంఎం ఎ/సి - గజ్వేల్
శ్రీనివాస 70 ఎంఎం ఎ/సి - ఆమనగల్
విశ్వరూప 70 ఎంఎం ఎ/సి - కొత్తగూడెం
ASIAN శ్రీదేవి మల్టీప్లెక్స్ ఎ/సి - హన్మకొండ
GEETHA ASIAN గీతా మల్టీప్లెక్స్ ఎ/సి - నిజామాబాద్
వెంకటేశ్వర 70 ఎంఎం ఎ/సి - మర్రిపెడ
వెంకటేశ్వర 70 ఎంఎం ఎ/సి - తిరుమలగిరి

ఆంధ్రజ్యోతి
16 6
బాల్కొండ
నిజామాబాద్ । మంగళవారం 29 ఆగస్టు 2017
బాల్కొండ । కమ్మర్‌పల్లి । వేల్పూర్ । మోర్తాడ్ । భీమ్‌గల్ । మెండోర । ముప్కాల్ । ఏర్గట్ల

హలో..హలో..

కమ్మర్‌పల్లి మండల అధికారుల ఫోన్ నెంబర్లు

ఎంపీడీవో	9989050835	ఏపీఎం	8790990172	ఏఈ ట్రాన్స్‌కో	9440811640
తహసీల్దార్	9491036906	ఏపీవో	7095510115	ఏవో	7288894583
ఈవోపీఆర్డీ	8333852397	ఎంఈవో	7396245978	ఉ.తహసీల్దార్	9721824174
ఎస్సై	9440795458	ఏఈపీఆర్	9848423005	కస్తూర్బా స్కూల్ ప్రత్యేకాధికారి	9493548697
ఎఫ్ఆర్‌వో	7382633362	ఏఈ ఇరిగేషన్	9704917669		

ఇంటర్వ్యూ

మరుగుదొడ్లు నిర్మించుకోక పోతే ప్రభుత్వ పథకాలు వర్తించవు



లక్ష్మీనర్సింహాచారి, ఈవోపీఆర్డీ, భీమ్‌గల్

ఆంధ్రజ్యోతి:మరుగుదొడ్ల నిర్మాణాలు ఏ స్థాయిలో ఉన్నాయి. ?

ఈవోపీఆర్డీ: అక్టోబర్ 2 నాటికి అన్ని గ్రామాల్లో మరుగుదొడ్లు నిర్మించుకోవాలి. లబ్ధిదారులు వాటిని కట్టుకోకపోతే ప్రభుత్వం ద్వారా వచ్చే రేషన్, పెన్షన్, కరెంట్‌ను నిలిపివేయడం జరుగుతుంది.

ఆంధ్రజ్యోతి: ప్రస్తుతం గ్రామాల్లో మీరు చేపడుతున్న పనులు ఏవి ?

ఈవోపీఆర్డీ:వర్షాకాలం సీజన్‌ను దృష్టిలో పెట్టుకుని సానిటేషన్, ఇంటిపన్నుల వసూళ్లు, రిజిష్టర్స్ పూర్తి చేయడం, డిమాండ్ నోటీసులు ఇస్తున్నాం. వచ్చేనెల 15 నుంచి పన్నుల వసూళ్ల కార్యక్రమం చేపడుతున్నాం.

ఆంధ్రజ్యోతి:ఇంటిపన్నుల వసూళ్ల కోసం ఎలాంటి చర్యలు చేపడుతున్నారు?

ఈవోపీఆర్డీ: ఇంటి పన్నులు చెల్లించకుండా బకాయిలు ఉన్నవారికి సంబంధించి ధ్రువీకరణ పత్రాలు కావాల్సినప్పుడు ఇంటిపన్నులు చెల్లించే వరకు ఇవ్వడం లేదు.

ఆంధ్రజ్యోతి:మండలంలో ఉత్తమ జీపీలుగా వేటిని గుర్తించారు. ?


ఈవోపీఆర్డీ:మండలంలో వందశాతం పన్నులు చెల్లించిన వాటిని ఉత్తమ పంచాయితీలుగా గుర్తించాం. వాటిలో పిప్రి, బాబాపూర్, రహత్‌నగర్, కుప్కల్, బాబా నగర్‌లను గుర్తించాం.

ఆంధ్రజ్యోతి:మండలంలో ఎంతమంది కార్యదర్శులు ఉన్నారు? ఈవోపీఆర్డీ : 18 గ్రామ పంచాయితీలకు గాను కేవలం 5 గురు కార్యదర్శులున్నారు.

- భీమ్‌గల్

లెన్స్ స్టోరీ

ఎస్టీవో కార్యాలయం చుట్టూ పిచ్చిమొక్కలు



భీమ్‌గల్‌లోని సబ్ ట్రెజరీ కార్యాలయం చుట్టు ఇటీవల పిచ్చిమొక్కలు పెరిగిపోయి ఇబ్బందికర వాతావరణం ఏర్పాడుతున్నా సంబంధిత శాఖ వారు ఏమాత్రం పట్టించుకోక పోవడం విచారకరం. కార్యాలయం చుట్టూ పెరిగిన పిచ్చిమొక్కలు తొలగించి మంచి వాతావరణం కల్పించాలని కార్యాలయానికి వచ్చే వివిధ శాఖల సిబ్బంది ప్రజలు కోరుతున్నారు.

- భీమ్‌గల్

ప్రారంభానికి నోచుకోని అంగన్‌వాడీ భవనం

భీమ్‌గల్ : స్త్రీశిశు సంక్షేమ శాఖ పరిధిలోని చిన్నారులకు ఆటపాటలు నేర్పేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసి భవన నిర్మాణం చేపట్టి మూడేళ్లైనా ఇంతవరకు ఆ శాఖవారు ఆధీనంలోకి తీసుకోకపోవడం విచారకరం. భీమ్‌గల్ పట్టణ శివారులోని సంతోష్ నగర్ తండాలో గిరిజన చిన్నారుల కోసం అంగన్‌వాడీ భవనం మంజూరయ్యింది. నాల్గు లక్షల రూపాయల నిధులతో ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఈ భవనాన్ని మూడేళ్ల క్రితం నిర్మించారు. భవనం నిర్మాణం పూర్తయినప్పటికి చిన్నారులు పాత భవనంలో విద్యను అందిస్తున్నారు. కొత్త భవనంలో అయితే ఆటపాటలకు అనుకూలంగా ఉంటుంది. నిర్మాణం పూర్తయిన భవనం వాడుకలో లేకపోవడంతో చుట్టూ పిచ్చిమొక్కలు పెరిగిపోయాయి. అయినా అటుస్త్రీ శిశుసంక్షేమ శాఖ , ఇటు నిధులు మంజూరు చేసే పంచాయిత్ రాజ్‌శాఖ వారు ఈ భవనాన్ని ఆధీనంలోకి తీసుకోకపోవడంతో వృథాగా పడి ఉంది. లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని ఆ శాఖ అధికారులు వెంటనే ఆధీనంలోకి తీసు కుని వినియోగంలోకి తేవాలని తల్లిదండ్రులు, సంతోష్‌నగర్ తాండావాసులు కోరుతున్నారు.

వెంటనే ప్రారంభించాలి..



మూడేళ్ల కింద కట్టిన అంగన్‌వాడీ స్కూల్ బిల్డింగ్ ఇంకా చాలు అయితలేదు. బిల్డింగ్ వట్టిగానే ఉంది. చుట్టూ చెట్లు మొలిచినవి. నిన్ననే మేము ఈ స్కూల్ లో మొలిసిన చెట్లను తీపించాం. అధికారులు వెంటనే ఈ స్కూల్ చాలు చేస్తే పిల్లగాళ్లకు మంచి గుంటది.

- ఎంజె నాయక్, సంతోష్‌నగర్ తండా



వృథాగా మారిన అంగన్‌వాడీ భవనం

ఉద్యానవనశాఖ ఎగ్జిబిషన్‌కు తరలివెల్లిన ఉప్లూర్ రైతులు

కమ్మర్‌పల్లి: హైదరాబాద్‌లో సోమవారం నుండి ఈ నెలాఖరువరకు ఉద్యానవనశాఖ ఆధ్వర్యంలో నిర్వహింపబడుతున్న ఎగ్జిబిషన్‌కు సోమవారం మండంలోని ఉప్లూర్, హసాకొత్తూర్, చౌట్‌పల్లి, బషీరాబాద్ గ్రామాల రైతులు బాల్కొండ హార్టికల్చర్ అధికారి రోహిత్ ఆధ్వర్యంలో తరలివెల్లారు. ఎగ్జిబిషన్‌కు చేరుకుని అక్కడ ఏర్పాటు చేసిన 130 యంత్రికవ్యవసాయ పరికరాలు స్టాల్లను వారు సందర్శించారు. ఇలాంట ఎగ్జిబిషన్‌వల్ల రైతుల్లో వ్యవసాయ యంత్రికరణ మంచి అవగాహనకలుగుతుందని రైతుల మోమన్ రెడ్డి తెలిపారు. గ్రామానికి చెందిన బోనగిరి భాస్కర్, కొమ్ముల దేవేందర్, ఏనెడ్ల ప్రసాద్, బక్కూరి గోపి, మరో 10 మంది రైతులు ఎగ్జిబిషన్‌కు తరలివెల్లారు.


యంత్ర పరికరాలను పరిశీలిస్తున్న కమ్మర్‌పల్లి మండల రైతులు

'సీపీఎస్‌ను రద్దు చేయాలని వినాయకుడికి వినతి'


వినాయకుడికి వినతి పత్రం అందజేస్తున్న పీఆర్టీయూ నాయకులు


ఉపాధ్యాయ విద్రోహ దినానికి మద్దుతు తెలుపుతున్న తపస్ ఉపాధ్యాయులు

ఏర్గట్ల: మండల కేంద్రంలో సోమవారం సామాజిక భద్రత లేని సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని వినాయకుడికి వినతి పత్రాన్ని అందజేసినట్లు మండల పీఆర్టీయూ అధ్యక్షుడు ఆర్ భాస్కర్, ప్రధాన కార్యదర్శి కంఠం భార్గవ తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పెన్షన్ హక్కు లను కాలరాసే విధంగా కేంద్రం ప్రవేశ పెట్టిన సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు పర్చాలని వారు కోరారు. టీటీజేఏసీ నిర్ణయం మేరకు సెప్టెంబర్ 1న భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు, ఉద్యోగులందరు నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన కార్య క్రమాలు చేపట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గణేష్, బాలయ్య, రమేష్, పాల్గొన్నారు.

మోర్తాడ్‌లో..

మోర్తాడ్: ప్రభుత్వం సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 1న ఉపాధ్యాయులు నిర్వహిస్తున్న సామూహిక సెలవుకు తెలంగాణ ప్రాంతీయ ఉపాధ్యాయ సంఘం మద్దతు తెలుపుతున్నదని మోర్తాడ్, ఏర్గట్ల మండలాల అధ్యక్షుడు గుండోజీ రవీందర్, ఎల్ గంగాధర్‌లు తెలిపారు. సోమవారం మోర్తాడ్‌లోని విద్యా వనరుల కేంద్రం వద్ద తపస్ ఉపాధ్యాయులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీపీఎస్ విధానం వల్ల రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయుల భవిష్యత్తు అంధకారంలోకి ఎత్తివేయ బడిందని వారు ఆరోపించారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 1న సెలవు పెట్టి నిరసన కార్యక్రమంలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తాపస్ నాయకులు రాజు, రాజనర్సయ్య, జిల్లా బాధ్యులు అరుణ్, కిషన్, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

నంద్యాల గెలుపుతో టీడీపీ నాయకుల సంబరాలు

బాల్కొండ: ఆంధ్రప్రదేశ్‌లో ఎంతో ఉత్కంఠగా కొనసాగిన నంద్యాల ఉప ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ భారీ మెజార్టీతో గెలుపొందడంతో ముప్కాల్ టీడీపీ పార్టీ నాయకులు సోమవారం రెంజర్లలో సంబరాలు జరుపుకున్నారు. సంక్షేమం ,అభివృద్ధి, టీడీపీ సిద్ధాంతమని, ప్రజలు చారిత్రక తీర్పు ఇచ్చారని హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా టపాకాయలు కాల్చి, మిఠాయిలు పంచిపెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గంగశ్రీను, నాయకులు నిమ్మల శ్రీనివాస్, మహేందర్ రెడ్డి, కె. ముత్యం రెడ్డి, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు వేల్పూర్ మండల సర్వసభ్య సమావేశం

వేల్పూర్: వేల్పూర్ మండల సర్వసభ్య సమావేశం మంగళవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రాజ్‌వీర్ తెలిపారు. ఎంపీపీ రజిత బాల్‌రాజ్ అధ్యక్షతన ఉదయం 11 గంటలకు ప్రారంభం కానున్న మండల సభకు మండల పరిధిలోని గ్రామాల సర్పంచ్‌లు , ఎంపీటీసీలు, మండల స్థాయి అధికారులు, హాజరు కావాలని ఎంపీడీవో కోరారు.

విద్యార్థులకు రూబెల్లా టీకాలు

డిచ్‌పల్లి: మండలంలోని ధర్మారం(బి) ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, అంగన్ వాడీ కేంద్రాల్లో సోమవారం రూబెల్లా, ఎం ఎంఆర్ వ్యాక్సినేషన్ టీకాలను డిప్యూటీ డీ ఎంహెచ్‌వో తుకారాం రాథోడ్, సర్పంచ్ ఈ దర కస్తూరి పిచ్చేశ్వర్‌రావు, ఉపసర్పంచ్ ఎ డవెల్లి సోమనాథ్‌లు విద్యార్థులకు టీకాలను వేశారు. ఈ టీకాల ద్వారా విద్యార్థులకు ఎ లాంటి వ్యాధులు సంక్రమించవని విద్యార్థు లకు ఉన్న అపోహాలను తొలగించుకోవాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో తుకారాం పిలుపునిచ్చారు.

ఎంఈవోకు సన్మానం

జక్రాన్‌పల్లి: మండలకేంద్రంలోని విద్యావనరుల కార్యాలయంలో సోమవారం ఎంఈ వో శ్రీనివాస్‌ను తెలంగాణ ఎస్సీ, ఎస్టీ ఉపా ధ్యాయ సంఘం నాయకులు సన్మానించారు. జిల్లాస్థాయిలో ఉత్తమ ఎంఈవో శ్రీనివాస్‌ను తెలంగాణ ఎస్సీ, ఎస్టీ మండలశాఖ అధ్య క్షు డు శుభారత్నం, కార్యదర్శి సూర్యాకాంత్, జిల్లాకోశాధికారి లింగయ్య, జిల్లా బాధ్యులు రా జయ్య, సుధాకర్, ఆత్మారామ్, ఉపాధ్యాయు లు శాలువ, పూలమాలలతో సన్మానించారు.

'సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి'

ప్రభుత్వం సీపీఎస్ విధానాన్ని రద్దుచే యాలని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం మండలశాఖ అధ్యక్షుడు శుభరత్నం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మట్లాడుతూ కొత్త పెన్షన్ వి ధానాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లింగ య్య, రాజయ్య, సుధాకర్ పాల్గొన్నారు.

'గ్రామీణ విత్తనోత్పత్తితో అధిక లాభాలు'

బాల్కొండ: ఆధునిక వ్యాపాయంలో రైతులు విత్తనోత్పత్తి ద్వారా లాభాలు సాధించవీలుంటుందని వ్యవసాయ శాస్త్రవేత్త పవన్‌చంద్రారెడ్డి అన్నారు. సోమవారం బాల్కొండ మండలం చిట్టాపూర్ గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన విత్తనోత్పత్తిపై రైతు శిక్షణ శిబిరానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం విత్తనోత్పత్తి కోసం రైతులకు ప్రోత్సాహం అందిస్తోందని, అందులో భాగంగా జూన్‌లో 50 శాతం సోయా విత్తనాలను రైతులకు అందజేశామని గుర్తుచేశారు. సోయాగా లద్దె పురుగు నివారణ కోసం విషపు ఎరలను వాడాలని సూచించారు. దీనికి 500 మి.లీ క్లోరోపైరిపాస్, 5 కేజీల తవుడు, కిలో బెల్లం కలిపి విషపు ఉండలను తయారు చేసి సాయంత్రం పూట చల్లాలని అన్నారు. పల్లాకు తెగుళ్ల నివారణకు ట్రైజోపాస్ 400 మి. లీ లేదా ఎసిఫేట్ 300 గ్రాములు ఎకరాకు 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలని మండల వ్యవసాయాధికారి మహేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తలారి నర్సు గంగాధర్, ఉప సర్పంచ్ సాయన్న, ఆత్మ డైరెక్టర్ నర్సయ్య, వీఆర్వో శంకర్, ఏఈవో నిహారిక, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.


రైతు శిక్షణ శిబిరంలో మాట్లాడుతున్న ఏవో

హలో..హలో.. వేల్పూర్ మండల అధికారుల ఫోన్ నెంబర్లు

ఎంపీడీవో	7095510983	ఏపీఎం	8790990142	మం.పశువైద్యాధికారి	9603625163
తహసీల్దార్	9491036905	పీహెచ్‌సీ డాక్టర్	9440795469	ఈజీఎస్ఏపీవో	7095510130
ఈవోపీఆర్డీ	9347356708	ఎంఈవో	8341146834	ట్రాన్స్‌కో ఈవో	9440811636
ఎస్సై	9440795469	ఐకేపీ ఏపీఎం	8790990142	ఆర్‌డబ్ల్యూఎస్ ఈవో	8885553302
వ్యవసాయాధికారి	7288894585	ఇరిగేషన్ ఏవో	9701367502		

వినాయక మండపాల వద్ద ఘనంగా పూజలు



గురడిరెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి వద్ద పూజలు చేస్తున్న భక్తులు



అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు



రెడ్డీస్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన పాల్గొన్న గ్రామస్థులు

మోర్తాడ్ : మండల కేంద్రంలోని పలు గణేష్ మండల్ల వద్ద సోమవారం మహిళలు, భక్తులు ఘనంగా పూజలు నిర్వహించారు. బద్దం వాడ గురడ్డిరెడ్డి సంఘం ఆధ్వర్యంలో గణేష్ మండపాలల్లో మహిళలు , భక్తులు బారీగా పూజలు నిర్వహించారు. రజకులు ఏర్పాటు చేసినా గణేష్ మండలి వద్ద శ్రీరామ యూత్ ఆధ్వర్యంలోని గణేష్ మండలివద్ద, మహదేవుని ఆలయం వద్ద ఏర్పాటు చేసినా వెంకటేశ్వర్ ఆలయం వద్ద ఏర్పాటు చేసినా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బద్దం వాడ గురడి సంఘంలో భారీఎత్తునా అన్నదానం నిర్వహించారు. భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఏర్గట్లలో :

ఏర్గట్ల: మండల కేంద్రంలో సోమవారం ముదిరాజ్ యువ చైతన్య యూత్ వారి ఆధ్వర్యంలో వినాయకుడి వద్ద భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వినాయకుడి వద్ద ప్రత్యేక పూజాలు నిర్వహించి అన్నధాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో గ్రామలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మెండోరలో:

మెండోర: మండలంలో మెండోర, సావెల్, బుస్సాపూర్, కోడిచర్ల, వెల్కటూర్, చాకిర్యాల్, దూదిగం, పోచంపాడ్ గణేష్ మండపాల వద్ద వినాయకుని అధిక సంఖ్యలో భక్తులు భక్తి శ్రద్ధలతో పూజలో పాల్గొని తమ పాడిపంటలు బాగుండాలని ఆయు ఆరోగ్యాలతో సల్లగా ఉండాలని వినాయకుని పూజించి వేడుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో సోమవారంరెడ్డి యూత్ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో రెడ్డి యూత్ గణేష్ మండపం వద్ద సావెల్ వినాయకుడి వద్ద తెరాస నాయకుడు ముత్యాల సునీల్‌రెడ్డి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి యూత్ అధ్యక్షుడు సాయరెడ్డి, రమేష్, సతీష్, రవి, రంజిత్, యువజన సంఘము సభ్యులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లిలో:

కమ్మర్‌పల్లి: వినాయక చవితి ఉత్సవాల్లో బాగంగా మండలంలోని గ్రామాలలో ప్రతిష్టించిన వినాయక మండపాలవద్ద ప్రతిరోజు ప్రత్యేక పూజలు, భజన కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రజా ప్రతినిధులు వారి వారి గ్రామాల వినాయకులకు నిర్వహించే ప్రత్యే పూజల్లో పాల్గొంటున్నారు. సోమవారం మండలంలోని హసాకొత్తూర్ రెడ్డీస్ యూత్ అద్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించగా పడిగెల ప్రవీన్, గోపిడి లింగారెడ్డి, గడ్డం రఘురాజ్, గడ్డం సంతోష్, యూత్ సభ్యులుబంగంల శివ, వినోద్, సాయిరెడ్డి, హరీష్, దినేష్, సామ నవీన్ పాల్గొన్నారు. చౌట్‌పల్లి జీకే రెడ్డీయూత్ వినాయక మండపంవద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించగా వీడీసీ మాజీ అద్యక్షుడు గోపి రమేష్ యూత్ సభ్యుల పాల్గొన్నారు. ఉప్లూర్‌లో గుడక్కడి సంఘం వినాయక మండపంవద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించగా గ్రామ సర్పంచ్ రేగుంటభూమాయి దేవేందర్, సంఘ పెద్దలు సభ్యులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. గ్రామంలో 2011-12 బ్యాచ్ వినామకుడు, చిల్కూరి సంఘం వినాయక మడపంవద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

చౌట్‌పల్లిలో:

కమ్మర్‌పల్లి: మండంలోని చౌట్‌పల్లి గ్రామంలో శరత్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన మట్టవినాయక విగ్రహంవద్ద టీఆర్ఎస్ నాయకుడు ముత్యాల సునీల్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆగ్రామానికి చెందిన శరథ్ యూత్ సభ్యులు గత కొన్ని సంవత్సరాలు పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టివనాయకుడిని ప్రతిష్టించి అందరికి ఆదర్శంగా నిలుస్తున్నరు. ఈ సారి 120 కిలోల కలకత్తాపురి గంగమట్టితో తయారు చేసిన వినాయకుడిని ప్రతిష్టించి పుజలు నిర్వహిస్తున్నారు. సోమవారం చౌట్‌పల్లి వచ్చిన సందర్భంగా వినాయక మండపంలో ఆయన ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మట్టివినాయకుడిని ప్రతిష్టిస్తున్న శరత్‌యూత్ సభ్యులను ఆయన అభినందించారు. ప్రతి ఒక్కరు మట్టివినాయక విగ్రహాలను ప్రతిష్టించి పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాలెపు నర్సయ్య, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

పాలెంలో నలుగురికి సీఎం రిలిఫ్ ఫండ్ చెక్కుల అందజేత

మోర్తాడ్ : మండలంలోని పాలెం గ్రామంలో నలుగురు బాధిత కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎంపీపీ కల్లెడ చిన్నాయ్య పంపిణీ చేశారు. సోమవారం పాలెం గ్రామానికి చెందిన గద్దె శ్రీనివాస్‌కు 60 వేలు, గంగుబాయికి 45వేలు, పిప్పెర పృధీరాజ్ 50 వేలు, రవి కి 35 వేలు చెక్కులను ఎంపీపీ చిన్నాయ్య , మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఏలియా అందజేశారు. పేద కుటుంబాలు కావడంతో మిషన్ భగీరథ వైస్ ఛైర్మన్, ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి ముఖ్యమంత్రి సహాయం నుండి ఆర్థిక సహాయం మంజూరు చేయించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అశోక్, శ్రీనివాస్, హరీష్, రవి, సాయన్న, శంకర్ పాల్గొన్నారు.

నంద్యాల గెలుపుతో టీడీపీ శ్రేణుల సంబరాలు



చాకిర్యాల్‌లో టపాకాయలు కాల్చుతున్న టీడీపీ కార్యకర్తలు

మెండోర : అమరావతి రాష్ట్రంలో నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మాణందారెడ్డి విజయం సాధించడంతో మండలంలో చాకిర్యాల్ గ్రామంలో సోమవారం టీడీపీ కార్యకర్తలు టపకాయలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ ఛైర్మన్ నర్సారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రాలు వేరైనా కానీ ప్రజలు టీడీపీ పార్టీని ఆదరిస్తున్నారనడానికి నంద్యాల ఉప ఎన్నికల్లో విజయం నిదర్శనమన్నారు. అమరావతిలో టీడీపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి టీడీపీ అభ్యర్థిని గెల్పించుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.

సురేందర్‌రెడ్డి స్మారకార్థం విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

వేల్పూర్ : వేల్పూర్‌లోని ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులకు వేముల సురేందర్‌రెడ్డి స్మారకార్థం సోమవారం నోటు పుస్తకాలను వైస్ ఎంపీపీ రేగుల్ల రాములు పంపిణీ చేశారు. ఒక్కొవిద్యార్థికి మూడు నోటుపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్గీయ వేముల సురేందర్ రెడ్డికి పేదల పట్ల వారి పిలల చదువు కొనసాగింపు పట్ల ప్రత్యేక శ్రద్ధ ఉండేదన్నారు. విద్యార్థులు బాగా చదువుకోవాలని అప్పుడే సురేందర్ రెడ్డి కన్న కళలు నెరవేర్చిన వారమవుతామన్నారు. దీ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు దయాకర్, సామ మహిపాల్, తాళ్ళరాజన్న, శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

మలేషియాలో బుర్రకథ ప్రదర్శనకు చౌకే లింగం

ఆర్మూర్ అర్బన్: ఆర్మూర్ పట్టణానికి చెందిన జానపద కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు చౌకే లింగం ఆయన తనయుడు చౌకే వివేక్ ఈ నెల 30న మలేషియాలో బుర్రకథ ప్రదర్శనకు వెళ్లనున్నారు. ఈ మేరకు కల్చరల్ బుక్‌ఆఫ్ రికార్డ్స్ ఇండియా నోబ్‌లు ఆర్డర్ ఆఫ్ రికార్డ్స్ హుమన్ ఎక్స్‌లెన్స్ ఫౌండేషన్ సీఈవో సునీత, డైరెక్టర్‌లు ఇఎస్‌రావ్, విన్‌సెంట్ టెక్ చాంజ్ నుంచి బుర్రకథ ప్రదర్శనకు ఆహ్వానం పత్రం పంపారు. ఈ నెల 30 నుంచి సెప్టెంబర్ 2వ తేదీ వరకు మలేషియాలోని కౌలాలాంపూర్ లో ప్రదర్శన ఇవ్వనున్నారు. తనపాట తనయుడుని కల్చరల్ బుక్‌ఆఫ్ రికార్డ్స్ సంస్థ మలేషియాలో బుర్రకథ ప్రదర్శనకు ఆహ్వానించడం ఆనందంగా ఉందని చౌకే లింగం తెలిపారు. తనయుడు చౌకే వివేక్‌తో పాటు మరో కుమారుడు చౌకే ప్రసాద్‌ను వెంట తీసుకెళ్తనన్నారు. ప్రదర్శనకు ఆహ్వానించిన కల్చరల్ బుక్‌ఆఫ్ రికార్డ్స్ ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



మలేషియాకు బయలుదేరుతున్న చౌకే లింగంతో పాటు తనయులు

విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి



తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

భీమ్‌గల్: సెప్టెంబర్ 17 న విమోచన దినోత్సవం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహాంచాలని డిమాండ్ చేస్తూ భీమ్‌గల్ లో సోమవారం బీజేపీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వం విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని స్థానిక అతిథి గృహం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు పెద్దోళ్ళ గంగారెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ కొనసాగింది. అనంతరం తహసీల్దార్ బావయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షుడు నాగార్జునరెడ్డి , గంగస్వామి, కిసాన్ మోర్చ అధ్యక్షుడు పులి లక్ష్మణ్, నరేశ్, ఈశ్వర్ పాల్గొన్నారు.

చౌట్‌పల్లిలో సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత

కమ్మర్‌పల్లి:మండంలోని చౌట్‌పల్లి గ్రామానికి చెందిన రెండు కుటుంబాలకు మంజూరైన సీఎంరిలీఫ్‌ఫండ్ చెక్కులను సోమవారం గ్రామ సర్పంచ్ అల్ల కొండ రాజన్న బాధిత కుంటుబాలకు పంపిణీ చేశారు. ఆనారోగ్యంతో అసుపత్రిలో చికిత్స చేయించుకోగా ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం గ్రామానికి చెందిన గుండోజీ శ్రీదేవి 60 వేలు, బెజ్జారపు సత్తెమ్మకు 35 వేల రూపాయలు మంజూరుకాగా చెక్కులను బాదితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీఆర్ఎస్ అధ్యక్షుడు ఏశాల(ఎల్ఐసి) నర్సయ్య, నాయకులు కొమ్ముల శ్రీనివాస్, ఏలేటి భూమన్న తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబాలకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేస్తున్న సర్పంచ్ రాజన్న

కోనాసముందర్ పాఠశాలలో టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీపీ



విద్యార్థులకు రూబెల్లా టీకాలు వేస్తున్న వైద్యసిబ్బంది

కమ్మర్‌పల్లి: మండంలోని కోనాసముదర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సోమవారం రుబెల్లా,తట్టువ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యసిబ్బంది మాట్లాడుతూ 9 నెలల నుంచి 15 సంవత్సరాల వయస్సున్న పిల్లలకు ఈ వ్యాధి సోకుతుందని ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా వ్యాధి నిరోధక టీకాలు వేస్తున్నారని తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకుడు కలెరి శేఖర్, ప్రధానోపాధ్యాయుడు టీచర్లు, వైద్యసిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు,

వేల్పూర్: మీజిల్స్, రుబెల్లా వ్యాధులు రాకుండా ఉండేందుకు ప్రారంభించిన ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమం గ్రామాలలో కొనసాగుతుంది. రామన్నపేట్ గ్రామ పాథమిక పాఠశాలలో విద్యార్థులకు కమ్మర్‌పల్లి మెడికల్ ఆఫీసర్ ప్రత్యూష ఆధ్వర్యంలో ఎంఆర్ టీకాను ఇచ్చారు. 9 నెలల నుంచి 15 సంవత్సరాలలోపు పిల్లలకు ఎంఆర్ టీకాలను తప్పకుండా వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు జంగం అశోక్, ఉపాధ్యాయులు విజయ్‌కుమార్, గిరధర్, శంకర్, పుష్ప, ఆరోగ్య కార్యకర్తలు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

The new Chairman of Railway Board?

Current Affairs & GK



A. Ravi Prakash Reddy
Senior Faculty

1. **Who is the winner of World Food Prize for 2017?**
1) David Grossman
2) Alvin Carl Plantinga
3) Yves Meyer 4) Akinwumi Adesina
5) None of these

2. **Find the correct statement?**
1) Ram Nath Kovind is the 14th President of India, assumed office on 25 July 2017.
2) Venkaiah Naidu is the 13th Vice-President of India, assumed office on 11 August 2017.
3) Justice Dipak Mishra is the 45th Chief Justice of India, assumed office on 28 July 2017.
4) Achal Kumar Jyoti is the 21st Chief Election Commissioner of India, assumed office on 6 July 2017. 5) All of the above

3. **Shanghai Cooperation Organisation (SCO) summit 2017 was held in Astana, Kazakhstan. Who is the President of Kazakhstan?**
1) Nursultan Nazarbayev
2) Almazbek Atambayev
3) Emomali Rahmon
4) Shavkat Mirziyoyev 5) None of these

4. **International Day Against Drug Abuse and Illicit Trafficking is observed on…**
1) June 26 2) July 26 3) August 26
4) September 26 5) October 26

5. **Which state government has launched an exclusive 24×7 helpline '181' for women?**
1) Andhra Pradesh 2) Karnataka
3) Kerala 4) Tamil Nadu 5) Telangana

6. **Which state chief minister has been chosen for the National Agriculture Leadership Award-2017 by the Indian Council of Food and Agriculture (ICFA) under the chairmanship of well known agriculture scientist Prof.M.S. Swaminathan?**
1) Uttar Pradesh 2) Madhya Pradesh
3) Telangana 4) Maharashtra
5) Andhra Pradesh

7. **The ONGC board recently approved the acquisition (51.11% equity stake) of which of the following public sector companies?**
1) IOC 2) BPCL 3) HPCL 4) OIL 5) None

8. **Who is the author of the book "I am HIV positive, so what"?**
1) Ch.Pradip Kumar Singh
2) Jayanta Kalita 3) Arundhati Roy
4) Chetan Bhagat 5) Salman Rushdie

9. **At present the number of Regional Rural Banks (RRBs) in India?**
1) 36 2) 46 3) 56 4) 66 5) None of these

10. **The winners of Rajiv Gandhi Khel Ratna Award for 2017?**
1) Viswanathan Anand and Karnam Malleswari
2) Sachin Tendulkar and Mahendra Singh Dhoni
3) P.V.Sindhu and Dipa Karmakar
4) Jitu Rai and Sakshi Malik
5) Devendra Jhajharia and Sardara Singh

11. **The first regional office of New Development Bank (NDB) was opened in..**
1) Sao Paulo 2) Moscow 3) Mumbai
4) Shanghai 5) Johannesburg

12. **Who is the Pakistan's new High Commissioner to India?**
1) Shahid Khaqan Abbasi
2) Sohail Mahmood
3) Khawaja Muhammad Asif
4) Mamnoon Hussain
5) Khurram Dastgir Khan

13. **The Government of India's Disin vestment Target for 2017-18?**
1) Rs 42,500 crore 2) Rs 52,500 crore
3) Rs 62,500 crore 4) Rs 72,500 crore
5) None of these

14. **The Andhra Pradesh Grameena Vikas Bank(APGVB) is a regional rural bank sponsored by….**
1) State Bank of India 2) Andhra Bank
3) Syndicate Bank 4) Indian Bank
5) None of these

15. **Which of the following countries is NOT a member of G7 group?**
1) Germany 2) Britain 3) France
4) Italy 5) Sweden

16. **Who is the winner of Men's Singles in 2017 Rogers Cup?**
1) Alexander Zverev 2) Roger Federer
3) Pierre-Hugues Herbert
4) Nicolas Mahut 5) None of these

FOR ALL COMPETITIVE EXAMS

17. **Match the following?**

Summit	Hosting Place
A. G7 Summit 2017	(i) Taormina, Italy
B. G20 Summit 2017	(ii) Hamburg, Germany
C. SCO Summit 2017	(iii) Astana, Kazakhstan
D. APEC Summit 2017	(iv) Da Nang, Vietnam
E. BRICS Summit 2017	(v) Xiamen, China

	A	B	C	D	E
1)	(ii)	(iii)	(iv)	(v)	(i)
2)	(v)	(i)	(iii)	(ii)	(iv)
3)	(iv)	(ii)	(i)	(v)	(iii)
4)	(iii)	(iv)	(ii)	(i)	(v)
5)	(i)	(ii)	(iii)	(iv)	(v)

18. **Which city will host the Summer Olympics in 2028?**
1) Rio de Janeiro 2) Tokyo 3) Paris
4) Los Angeles 5) None of these

19. **Who is Hun Sen?**
1) The Prime Minister of Singapore
2) The Prime Minister of Australia
3) The Prime Minister of Bhutan
4) The Prime Minister of Cambodia
5) The Prime Minister of China

20. **The new Chairman of Railway Board?**
1) Suresh Prabhu 2) Ashwani Lohani
3) K.K.Venugopa 4) Achal Kumar Jyoti
5) Rajiv Kumar

21. **Which of the following is the Super Regulatory Body and the idea to create was first mooted by the Raghuram Rajan Committee on Financial Sector Reforms in 2008?**
1) Reserve Bank of India (RBI)
2) Securities and Exchange Board of India (SEBI)
3) Insurance Regulatory and Development Authority of India (IRDAI)
4) Pension Fund Regulatory and Development Authority (PFRDA)
5) Financial Stability and Development Council (FSDC)

22. **Who occupies top place in the Forbes' list of highest paid female athletes of 2017, with $27 million in earnings between June 2016 and June 2017?**
1) Serena Williams 2) Maria Sharapova
3) Venus Williams 4) Martina Hingis
5) Garbine Muguruza

23. **World's largest Gold consuming country?**
1) China 2) India 3) USA 4) Turkey
5) None of the above

24. **Who resigns as MD & CEO of Infosys?**
1) Vishal Sikka 2) U.B.Pravin Rao
3) Natarajan Chandrasekaran
4) Rajesh Gopinathan 5) None of these

25. **Which of the following statements is correct regarding 2017 Global Retirement Index?**
1) This Index is published by French asset management company Natixis Global.
2) Norway topped the list followed by Switzerland and Iceland.
3) India was ranked last at 43rd position.
4) The index ranks 43 countries on the basis of four factors viz. the material means to live comfortably in retirement (Material Well-being); access to quality health services (Health); access to quality financial services to help preserve savings value and maximize income (Finances) and a clean and safe environment (Quality of Life).
5) All of the above

26. **Who is the President of Argentina?**
1) Mauricio Macri 2) Michel Temer
3) Raul Castro 4) Michelle Bachelet
5) Enrique Pena Nieto

27. **Which of the following statements is correct about Vice-President of India?**
1) The Vice-President of India (article 63) is the second-highest constitutional office in India after the President of India.
2) The Vice-President of India is also ex officio Chairperson of the Rajya Sabha.
3) The Vice-President is elected indirectly by members of an electoral college consisting of the members of both Houses of Parliament.
4) The Vice-President holds office for five years. 5) All of the above.

28. **As per Census 2011 Final data, India's Literacy Rate?**
1) 72.98% 2) 80.9% 3) 64.6% 4) 94%
5) 61.8%

29. **The day which is celebrated as the Good Governance Day in India is...**
1) 28 February 2) 21 April 3) 29 June
4) 31 October 5) 25 December

30. **Who is the new non-executive Chairman of Infosys?**
1) N.R.Narayana Murthy
2) Nandan Nilekani 3) S. Gopalakrishnan
4) S. D. Shibulal 5) Vishal Sikka

31. **Which of the following novel won the 2017 Man Booker International Prize?**
1) A Horse Walks into a Bar
2) The Vegetarian
3) A Brief History of Seven Killings
4) The Sellout 5) None of the above

32. **The Union government has recently hiked OBC creamy layer ceiling limit to how much for central government jobs?**
1) Rs 6 lakh 2) Rs 8 lakh 3) Rs 10 lakh
4) Rs 12 lakh 5) None of the above

33. **Who is the author of book "I Do What I Do: On Reform, Rhetoric & Resolve"?**
1) Urjit Patel 2) Raghuram Rajan
3) D.Subbarao 4) Y.V.Reddy
5) Bimal Jalan

34. **As per 2017 UNWTO report on least-visited countries, which is the least visited country in 2016?**
1) Tuvalu 2) Kiribati
3) Sao Tome and Principe
4) Montserrat 5) Comoros

35. **As per 2017 UNWTO report on most-visited countries, which is the most visited country in 2016?**
1) France 2) USA 3) Spain
4) China 5) Italy

36. **Who is the new Chairman and Managing Director of Air India?**
1) Rajiv Kumar 2) Rajiv Bansal
3) Shashi Shanker 4) Ashwani Lohani
5) None of the above

37. **The 8th World Renewable Energy Technology Congress summit was held in..**
1) New Delhi 2) Mumbai 3) Kolkata
4) Chennai 5) Bengaluru

38. **Rural Infrastructure Development Fund (RIDF) was set up by the Government in 1995-96 for financing ongoing rural Infrastructure projects. RIDF is maintained by..**
1) RBI 2) SBI 3) NABARD
4) NHB 5) None of these

39. **The current member countries of Asia Pacific Economic Cooperation (APEC)?**
1) 17 2) 19 3) 21 4) 23 5) None of these

40. **Which of the following countries has topped the sustainable development goals (SDGs) index 2017?**
1) Sweden 2) Denmark 3) Finland
4) Norway 5) None of the above

Answers

			19) 4	27) 5	35) 1
			20) 2	28) 1	36) 2
1) 4	7) 3	13) 4	21) 5	29) 5	37) 1
2) 5	8) 2	14) 1	22) 1	30) 2	38) 3
3) 1	9) 3	15) 5	23) 1	31) 1	39) 3
4) 1	10) 5	16) 1	24) 1	32) 2	40) 1
5) 5	11) 5	17) 5	25) 5	33) 2	
6) 3	12) 2	18) 4	26) 1	34) 1	

స్కాలర్‌షిప్స్

పోస్ట్ మెట్రిక్ స్కీమ్

మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులు పిహెచ్‌డి వరకు అన్ని రకాల ఉన్నత విద్య అభ్యసించడానికి వీలు కల్పిస్తూ వారి ప్రతిభ ఆధారంగా ప్రోత్సహించేందుకు ఉద్దేశించిన **పోస్ట్ - మెట్రిక్ స్కాలర్‌షిప్ స్కీమ్**కు ప్రకటన వెలువడింది. ఈ స్కీమ్‌లో బాలికలకు 30 శాతం రిజర్వేషన్ వర్తిస్తుంది.

అర్హత: గుర్తింపు పొందిన పాఠశాలల్లో పదోతరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే ఇప్పటివరకు అన్ని తరగతుల్లో కనీసం 50 శాతం మార్కులు సాధించి ఉండాలి. కుటుంబ వార్షికాదాయం రూ.2 లక్షల లోపు ఉండాలి.

రివార్డు: విద్యార్థులు అభ్యసించే కోర్సును అనుసరించి అడ్మిషన్ ఫీజు, ట్యూషన్ ఫీజు, మెయింటెనెన్స్ ఫీజు చెల్లిస్తారు.

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31

వెబ్‌సైట్: www.b4s.in/edge/PMS21

మెరిట్ కం మీన్స్

మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, భారత ప్రభుత్వం ఉమ్మడిగా నిర్వహిస్తున్న **మెరిట్ కం మీన్స్ స్కాలర్‌షిప్**నకు ప్రకటన వెలువడింది. అసమాన ప్రతిభ గల మైనారిటీ వర్గాల విద్యార్థులకు ఆర్థికంగా తోడ్పాటు నందించేందుకుగాను ఈ స్కాలర్‌షిప్‌ను ఉద్దేశించారు.

అర్హత: గుర్తింపు పొందిన కళాశాలల్లో టెక్నికల్ & ప్రొఫెషనల్ కోర్సులు చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఇంటర్/ పన్నెండో తరగతి స్థాయిలో కనీసం 50 శాతం మార్కులు సాధించి ఉండాలి. కుటుంబ వార్షికాదాయం రూ.2.5 లక్షలకు మించరాదు

రివార్డు: హాస్టల్ విద్యార్థులకు మెయింటెనెన్స్ అలవెన్స్ కింద ఏడాదికి రూ.10,000, డే స్కాలర్స్‌కు రూ.5000 ఇస్తారు. కోర్సు ఫీజు కింద రూ.20,000/ కళాశాల ఫీజు రెంటిలో ఏది తక్కువగా ఉంటే ఆ మొత్తాన్ని చెల్లిస్తారు.

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31

వెబ్‌సైట్: www.b4s.in/edge/MCM9

ఒక పదార్థ అయస్కాంతీకరణ అవధిని ఏమంటారు?

అయస్కాంతత్వం

పోటీ పరీక్షల ప్రత్యేకం - ఫిజిక్స్


శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

1. కిందివాటిలో ఫెర్రో అయస్కాంత పదార్థాలు కానివి ఏవి ?
ఎ) లోహాలు బి) ఘన
సి) వాయు డి) మిశ్రమ లోహాలు

2. అయస్కాంతం చుట్టూ అయస్కాంతత్వం-----
ఎ) ఏక మితీయం బి) త్రిమితీయం
సి) ద్విమితీయం డి) పైవేవీకావు

3. ఒక సమదైశిక యానకంలో B, μ_0, H, M ల మధ్య ఉన్న సంబంధం?
ఎ) $H = \mu_0[B + M]$ బి) $M = \mu_0[B + H]$
సి) $B = \mu_0[H + M]$ డి) $B - M = \mu_0 H$

4. అయస్కాంత అభివాహాన్ని ఏ ప్రమాణంలో కొలుస్తారు?
ఎ) ఆంపియర్/ మీటర్ బి) ఆంపియర్ - మీటర్
సి) వెబర్ డి) న్యూటన్ - ఆంపియర్ /మీటర్

5. సర్వ సమానాలైన మూడు దండయస్కాంతాలను ఒక త్రిభుజంగా అమర్చారు. ఒక్కోదానికి M అయస్కాంత భ్రామకం ఉంది. ఒక అయస్కాంత ఉత్తర ధృవాన్ని తరవాతి దాని దక్షిణ ధృవంతో కలిసేటట్లుగా అమరిస్తే ఫలిత అయస్కాంత భ్రామకం?
ఎ) 0 బి) $\sqrt{3}$ M సి) 3 M డి) $\sqrt{2}$ M

6. 400 యూనిట్లు అయస్కాంత భ్రామకం ఉన్న ఒక దండయస్కాంతాన్ని రెండు ముక్కలుగా విభజించారు. అయితే ఇపుడు ఒక్కో ముక్క అయస్కాంత భ్రామకం ఎంత?
ఎ) 100 బి) 200 సి) 300 డి) 400

7. ఒక దండయస్కాంతంలో తటస్థ బిందువులు, దాని మధ్య లంబరేఖ మీద లభించాలంటే దాని ఉత్తర ధృవాన్ని ఉంచాల్సిన భూమి ధృవం?
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) తూర్పు డి) పడమర

8. రెండు అయస్కాంత బలరేఖలు--------
ఎ) ఒక చోట కలుసుకోవాలి
బి) ఒకదానినొకటి ఖండించుకోవు
సి) ఎప్పుడూ సమాంతరంగా ఉండాలి
డి) లంబంగా ఉండాలి

9. అయస్కాంత ససెప్టిబిలిటి ఉష్ణోగ్రత మీదగానీ, అనువర్తిత అయస్కాంత క్షేత్రం మీదగానీ ఆధారపడని పదార్థం?
ఎ) పారా అయస్కాంత బి) ఫెర్రో అయస్కాంత
సి) డయా అయస్కాంత డి) అనయస్కాంత

10. M అయస్కాంత భ్రామకం ఉన్న ఒక దండయస్కాంతాన్ని అర్ధ వృత్తాకారంగా వంచినపుడు దాని అయస్కాంత భ్రామకం------
ఎ) M/π బి) $M/2\pi$ సి) $4M/\pi$ డి) $2M/\pi$

11. అయస్కాంతత్వానికి అసలైన పరీక్ష?
ఎ) వికర్షణ బి) ప్రేరణ
సి) ఆకర్షణ డి) ఏకస్పర్శ

12. ఒక సాధారణ ఇనుప ముక్కలో-----
ఎ) అయస్కాంత ద్వి ధృవాలు ఒక నియమిత దిశలో అమరి ఉంటాయి
బి) అయస్కాంత ద్వి ధృవాలు క్రమరహితంగా అమరి ఉంటాయి
సి) అయస్కాంత ద్వి ధృవాలు ఉండవు
డి) పైవేవీకావు

13. అయస్కాంతీకరణ తీవ్రతకు అయస్కాంతీకరణ క్షేత్ర తీవ్రతకు గల నిష్పత్తి?
ఎ) ప్రవేశ్యశీలత బి) అయస్కాంత తీవ్రత
సి) ససెప్టిబిలిటి డి) అయస్కాంత ప్రేరణ

14. దండయస్కాంతం మధ్య లంబరేఖ మీద అయస్కాంత ప్రేరణ-----
ఎ) $B = (\mu_0/4\pi)(2M/d^3)$
బి) $B = (\mu_0/2\pi)(M/d^3)$
సి) $B = (\mu_0/2\pi)(2M/d^3)$
డి) $B = (\mu_0/4\pi)(M/d^3)$

15. లోడ్ స్టోన్స్ అంటే?
ఎ) ఇనుప ఖనిజాలు బి) వజ్రాలు
సి) ఆకర్షణ గల పదార్థాలు డి) బొగ్గు

16. విద్యుదయస్కాంతం తయారు చేయడానికి ఉపయోగించే పదార్థం?
ఎ) మెత్తని ఇనుము బి) గట్టి ఇనుము
సి) నికెల్ డి) ఫాస్ఫర్ బ్రాంజ్

17. కింది వాటిలో భిన్నంగా ఉన్న పదార్థం?
ఎ) నికెల్ బి) కోబాల్ట్
సి) క్రోమియం డి) ఉక్కు

18. ఆకర్షించే స్వభావం గల ఇనుప ఖనిజం?
ఎ) మాగ్నటైట్ బి) మాగ్నసైట్
సి) హెమటైట్ డి) డోలమైట్

19. శూన్యంలో అయస్కాంత ప్రవేశ్య శీలత(μ_0) = ----- హెన్రీ/ మీటర్
ఎ) $4\pi \times 10^{-7}$ బి) $4\pi \times 10^{7}$
సి) $2\pi \times 10^{-7}$ డి) 10^{-7}

20. ఒక పదార్థ అయస్కాంతీకరణ అవధిని ఏమంటారు?
ఎ) ప్రవేశ్య శీలత బి) అయస్కాంత సంతృప్తత
సి) రిటెంటివిటి డి) అయస్కాంతత్వం

21. I, V, H ల మధ్య సంబంధం?
ఎ) $H = I + V$ బి) $H^2 = I^2 + V^2$
సి) $I^2 = H^2 + V^2$ డి) $V^2 = I^2 + H^2$

22. ఏదైనా ఒక వైశాల్యంలో ఉన్న అయస్కాంత బలరేఖల సంఖ్య------
ఎ) అయస్కాంత ప్రేరణ
బి) అయస్కాంత అభివాహం
సి) అయస్కాంత క్షేత్ర తీవ్రత
డి) అయస్కాంత అభివాహ సాంద్రత

23. ఒక అయస్కాంత ధృవం, మరో అయస్కాంత ధృవాన్ని ఆకర్షించే లేదా వికర్షించే స్వభావాన్ని ఏమంటారు?
ఎ) ధృవసత్వం బి) అయస్కాంతత్వం
సి) అయస్కాంతీకరణం డి) ప్రవేశ్యశీలత

24. ఒక ధృవం నుంచి ఒక మీటర్ దూరంలో ఉన్న మరో సర్వ సమాన ధృవం 10^{-7} న్యూటన్ల బలంతో వికర్షిస్తే ఆ ధృవం ధృవసత్వం?
ఎ) 10^{-7} ఆంపియర్ - మీటర్
బి) 10^{7} ఆంపియర్ - మీటర్
సి) 1 ఆంపియర్ - మీటర్
డి) $1/10^4$ ఆంపియర్ - మీటర్

25. శూన్యంలో విలోమ వర్గ నియమం------
ఎ) $F = (\mu/4\pi)(m_1 m_2/r^2)$
బి) $F = (\mu_0/4\pi)(m_1 m_2/r^2)$
సి) $(4\pi/\mu)(m_1 m_2/r^2)$
డి) $F = m_1 m_2/r^2$

26. ఒక ప్రదేశంలోని భూ అయస్కాంత క్షేత్రాన్ని నిర్ణయించే రాశులు
ఎ) భూ అయస్కాంత అయస్కాంత రాశులు
బి) భూ అయస్కాంత మూల రాశులు
సి) భూ అయస్కాంత దిశా రాశులు
డి) భూ అయస్కాంత ఉప రాశులు

27. భూమి లోపల ఊహించిన దండయస్కాంత ఉత్తర ధృవం ఏ భౌగోళిక దిశ వైపు ఉంటుంది?
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) తూర్పు డి) పడమర

28. అయస్కాంతంలో అయస్కాంతత్వం ఎక్కువగా ఉండే ప్రదేశం?
ఎ) ధృవాల వద్ద బి) మధ్యలో
సి) కేంద్రం వద్ద డి) పైవన్నీ

29. అయస్కాంత భ్రామకం ఎస్ఐ ప్రమాణం
ఎ) ఆంపియర్ - మీటర్ బి) ఆంపియర్ / మీటర్
సి) ఆంపియర్ / మీటర్ ^{2}
డి) ఆంపియర్ - మీటర్ ^{2}

30. ఆంధ్రప్రదేశ్‌లో B_0 విలువ?
ఎ) 0.25×10^{-4} టెస్లా బి) 0.39×10^{-4} టెస్లా
సి) 0.29×10^{-4} టెస్లా డి) 0.35×10^{-4} టెస్లా

31. కింది వానిలో యానకం ఆధారపడనిది?
ఎ) అయస్కాంత ప్రేరణ
బి) అయస్కాంత క్షేత్ర తీవ్రత
సి) విలోమ వర్గ నియమం డి) పైవేవీకావు

32. ధృవసత్వం m, పొడవు 2l గల దండయస్కాంత భ్రామకం M ?
ఎ) m/2l బి) m x 2l
సి) 2l/m డి) 2m/l

33. భౌగోళిక ఉత్తర ధృవాన్ని చూస్తున్న ఒక దండయస్కాంత దక్షిణ ధృవం వల్ల ఏర్పడే తటస్థ బిందువుల సంఖ్య?
ఎ) 1 బి) 3 సి) 2 డి) 4

34. తటస్థ బిందువులు దండయస్కాంత మధ్య బిందువు 'o' నుంచి అక్షీయ రేఖపై 'd' దూరంలో ఉన్నపుడు అయస్కాంత భ్రామకం-----
ఎ) $M = 390\, d^3$ ఆంపియర్ - మీటర్^{2}
బి) $M = 250\, d^3$ ఆంపియర్ - మీటర్^{2}
సి) $M = 210\, d^3$ ఆంపియర్ - మీటర్^{2}
డి) $M = 195\, d^3$ ఆంపియర్ - మీటర్^{2}

35. స్వేచ్ఛగా వేలాడదీసిన దండయస్కాంతం సూచించే దిక్కులు?
ఎ) తూర్పు- పడమర బి) ఉత్తరం - దక్షిణం
సి) ఉత్తరం - తూర్పు డి) దక్షిణం - పడమర

36. 1 టెస్లా = -------గాస్
ఎ) 10^{7} బి) 10^{-7} సి) 10^{4} డి) 10^{-4}

37. అయస్కాంత వికర్షణకు లోనయ్యే పదార్థాలు?
ఎ) కాపర్ బి) బిస్మత్ సి) ఇనుము డి) ఎ, బి

38. అయస్కాంత ధృవాల ధృవసత్వాలు ఎలా ఉంటాయి?
ఎ) అసమానంగా
బి) కొన్ని సమానంగా, మరికొన్ని అసమానంగా
సి) సమానంగా డి) ఏదీకాదు

39. సాపేక్ష ప్రవేశ్య శీలత ప్రమాణాలు?
ఎ) హెన్రీ/ మీటర్ బి) హెన్రీ మీటర్
సి) ఉండవు డి) ఏదీకాదు

40. ఇనుప కడ్డీని అయస్కాంతంగా మారిస్తే దాని పొడవు?
ఎ) కొద్దిగా పెరుగుతుంది బి) పెరిగి తగ్గుతుంది
సి) కొద్దిగా తగ్గుతుంది డి) మారదు

41. భూమి భౌగోళిక అక్షానికి, అయస్కాంత అక్షానికి మధ్య గల కోణం?
ఎ) అవపాతం బి) దిక్పాతం
సి) అనుపాతం డి) క్షేత్ర తీవ్రత

42. భూ అయస్కాంత క్షేత్రం భూమి ఉపరితలం నుంచి ఎంత ఎత్తు వరకు విస్తరించి ఉంటుంది?
ఎ) 2,58,000 కి.మీ. బి) 2,85,000 కి.మీ.
సి) 5,28,000 కి.మీ. డి) 8,20,000 కి.మీ.

43. ఒకే అవపాతం గల ప్రాంతాలను కలుపుతూ గీసిన రేఖలను ఏమంటారు?
ఎ) ఐసోబార్లు బి) ఐసోక్లినిక్
సి) ఐసోగోనిక్ డి) ఐసోటోన్

44. పరమ శూన్య ఉష్ణోగ్రతను కొలిచేందుకు ఉపయోగించే అయస్కాంత ఉష్ణోగ్రత మాపకంలో దేనిని వాడతారు?
ఎ) నియాన్ బి) పాదరసం
సి) ద్రవస్థితిలోని హీలియం డి) ఆల్కహాల్

45. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ జియో మేగ్నటిజం సంస్థ గల ప్రదేశం?
ఎ) బెంగళూరు బి) ముంబై
సి) ఢిల్లీ డి) చెన్నై

46. ఫెర్రైట్స్ అంటే?
ఎ) పారా అయస్కాంత పదార్థాలు
బి) ఫెర్రో అయస్కాంత పదార్థాలు
సి) డయా అయస్కాంత పదార్థాలు డి) ఎ, సి

సమాధానాలు

1) సి	9) సి	17) సి
2) బి	10) డి	18) ఎ
3) సి	11) ఎ	19) ఎ
4) సి	12) బి	20) బి
5) ఎ	13) సి	21) సి
6) బి	14) డి	22) బి
7) ఎ	15) సి	23) ఎ
8) బి	16) ఎ	24) సి

25) బి	34) డి	43) బి
26) బి	35) బి	44) సి
27) బి	36) సి	45) బి
28) ఎ	37) డి	46) బి
29) సి	38) సి	
30) బి	39) ఎ	
31) బి	40) ఎ	
32) బి	41) బి	
33) సి	42) సి	

ఉద్యోగాలు

ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్

ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ - **అసిస్టెంట్స్, అసిస్టెంట్ మేనేజర్స్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు:** 264

అసిస్టెంట్ మేనేజర్
ఖాళీలు: 100 **ట్రైనింగ్ వ్యవధి:** ఏడాది
అర్హత: 60 శాతం మార్కులతో ఎంబిఏ ఉత్తీర్ణత + కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి
వేతనం: నెలకు రూ.49,805

అసిస్టెంట్
ఖాళీలు: 164(తెలంగాణకు 5, ఆంధ్రప్రదేశ్‌కు 11 పోస్టులను కేటాయించారు)
ట్రైనింగ్ వ్యవధి: ఆరు నెలలు
అర్హత: 60 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణత + కంప్యూటర్ స్కిల్ ఉండాలి.
వయసు: జూలై 1 నాటికి 21 నుంచి 28 ఏళ్ల మధ్య ఉండాలి.
వేతనం: నెలకు రూ. 21,236
ఎంపిక: ఆన్‌లైన్ ఎగ్జామినేషన్, ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా
ఆన్‌లైన్ ఎగ్జామ్‌కు కాల్ లెటర్ డౌన్‌లోడింగ్: సెప్టెంబరు 26 నుంచి
ఆన్‌లైన్ ఎగ్జామ్: అసిస్టెంట్ మేనేజర్‌కు అక్టోబరు 10న, అసిస్టెంట్‌కు అక్టోబరు 12న
తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు: హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 7
వెబ్‌సైట్: www.lichousing.com

ఇండియన్ కోస్ట్ గార్డ్

ఇండియన్ కోస్ట్ గార్డ్ - **నావిక్ (జనరల్ డ్యూటీ) 10 + 2** ఎంట్రీ పోస్టులకు దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో ఇంటర్ (మేథ్స్, ఫిజిక్స్) లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులైన పురుషులు దరఖాస్తుకు అర్హులు.
వయసు: 18 నుంచి 22 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్ట్, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా
పరీక్ష కేంద్రాలు: తెలుగు రాష్ట్రాల అభ్యర్థులకు సికింద్రాబాద్, విశాఖపట్నం కేంద్రాలను కేటాయించారు.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4
వెబ్‌సైట్: www.joinindiancoastguard.gov.in

సిఎస్ఐఆర్ - సిఇఇఆర్ఐ

సిఎస్ఐఆర్ - సెంట్రల్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (సిఇఇఆర్ఐ) - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 20

సైంటిస్ట్ **ఖాళీలు:** 16
వయసు: దరఖాస్తు నాటికి 32 ఏళ్లు మించరాదు
వేతనం: రూ.77178

సీనియర్ సైంటిస్ట్ **ఖాళీలు:** 2
వయసు: దరఖాస్తు నాటికి 37 ఏళ్లు మించరాదు
వేతనం: రూ.89832

ప్రిన్సిపల్ సైంటిస్ట్ **ఖాళీలు:** 2
వయసు: దరఖాస్తు నాటికి 45 ఏళ్లు మించరాదు
వేతనం: రూ.135090

అర్హత: సంబంధిత విభాగంలో ఎంఇ/ ఎంటెక్/ పిహెచ్‌డి పూర్తిచేసి ఉండాలి
ఎంపిక: అనుభవం, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్‌లో ఇచ్చిన దరఖాస్తు ఫారం నమూనాను డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి
దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
చిరునామా: Controller of Administration, CSIR - Central Electronics Engineering Research Institute, Pilani - 333031
వెబ్‌సైట్: www.ceeri.res.in

అర్హులందరికీ బతుకమ్మ చీరలు పంపిణీ చేయాలి

● వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులను ఆదేశించిన ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న ఇన్‌చార్జి కలెక్టర్

నిజామాబాద్ అర్బన్: బతుకమ్మ చీరలను మున్సిపాలిటీలు, గ్రామాల్లో ఆగస్టు 1, 2017 నాటికి 18 సంవత్సరాలు నిండిన మహిళలందరికీ సెప్టెంబరు 18, 19 తేదీల్లో పంపిణీ చేయాలని ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ మేరకు కలెక్టరేట్ నుంచి ఆర్డీవోలు, ఎంపీడీవోలు, తహసీల్దార్లతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. బతుకమ్మ చీరల పంపిణీతోపాటు వ్యక్తిగత మరుగుదొడ్లు, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, ఇతర పథకాలపై ఆయన మాట్లాడారు. బతుకమ్మ చీరల పంపిణీలో ఎక్కడా ఎటువంటి ఇబ్బంది లేకుండా, పారదర్శకంగా జరగాలని సూచించారు. జిల్లాకు అవసరమైన 5లక్షల 13 వేల 739 బతుకమ్మ చీరలు సెప్టెంబరు 15 తేదీకి వస్తాయని, వాటిని వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాంలో నిలువ ఉంచి, అక్కడినుంచి రూట్‌మ్యాప్ ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రతీ గ్రామంలో ఆయా పంచాయతీ కార్యాలయం, కమ్యూనిటీ హాళ్ల వద్ద పంపిణీ చేసేలా ఏర్పాట్లుచేయాలని సూచించారు. సెప్టెంబరు 18, 19 తేదీల్లో వీటి పంపిణీని పూర్తిచేయాలని ఆదేశించారు. ఇంకా ఎవరైనా మిగిలివుంటే వారికి 20వ తేదీనాడు పంపిణీ చేయాలన్నారు. పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, స్థానిక ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేయాలని తహసీల్దార్లను ఆదేశించారు. గ్రామాల్లో సర్పంచ్, ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని, ఏవైనా తప్పులు జరిగితే వీఆర్వో, పంచాయతీ కార్యదర్శి, స్పెషల్ అధికారులు బాధ్యులవుతారని హెచ్చరించారు. గ్రామాల్లో నిర్వహించే పంపిణీ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్, రేషన్‌డీలర్లు ఉండాలని, మున్సిపాలిటీల్లో అయితే బిల్ కలెక్టర్, మున్సిపల్ సిబ్బంది ఉండే విధంగా కమిషనర్ బాధ్యత వహించాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి పేద మహిళలకూ బతుకమ్మ చీర అందేవిధంగా చూడాలన్నారు. ఆధార్, ఆహార భద్రత కార్డు ద్వారా లబ్ధిదారులను గుర్తించాలని సూచించారు. చీరలను నిలువ చేసే స్థలాన్ని ముందుగా గుర్తించాలని, రూప్‌మ్యాప్ తొందరగా సిద్ధం చేసి అందజేయాలన్నారు. ఇదిలావుండగా, గ్రామాల్లో అసంపూర్తిగా ఉన్న మరుగుదొడ్ల నిర్మాణాన్ని పూర్తిచేయాలన్నారు. మూడో విడత హరితహారం కింద మరో 10 లక్షల మొక్కలు జిల్లాలో నాటితే లక్ష్యం పూర్తవుతుందని, అవసరమైన 10లక్షల టేకుస్టంపులు రెండురోజుల్లో జిల్లాకు వస్తాయని, లక్ష్యాన్ని పూర్తిచేయాలన్నారు. షాదీముబారక్, కల్యాణలక్ష్మి దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలని, కొందరు తహసీల్దార్లు దరఖాస్తులను నెలల తరబడి పెండింగ్‌లో ఉంచుతున్నారన్నారు. దరఖాస్తులను వారంలోగా విచారణ జరిపి, పంపిణీ చేసే విధంగా చూడాలన్నారు. నిర్మించిన గృహాల విచారణ దరఖాస్తులు 6,700 పైగా పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డీఆర్‌డీవో పీడీ వెంకటేశ్వర్లు, ఎఫ్‌డీవో వేణుబాబు, అధికారులు పాల్గొన్నారు.

మహిళలకు అండగా డయల్ 181

మహిళా, శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళలకు హెల్ప్‌లైన్ కోసం ఏర్పాటుచేసిన 181 డయల్ పోస్టర్‌ను ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి సోమవారం ప్రగతిభవన్‌లో ఆవిష్కరించారు. ప్రభుత్వం మహిళల కోసం ఈ హెల్ప్‌లైన్‌ను ఏర్పాటుచేసిందని, వారికి సలహాలు, కౌన్సెలింగ్, ఇతర అంశాలను ప్రభుత్వం అందజేస్తూ, అండగా ఉండేందుకు ఈ సౌకర్యం కల్పిస్తుందన్నారు. వరకట్నం, వేధింపులు, ఇతర సమస్యలను ఈ నెంబర్‌కు డయల్ చేసి తెలియజేయవచ్చన్నారు. ఆపదలోనున్న ప్రతి మహిళా ఈ హెల్ప్‌లైన్‌ను ఉపయోగించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ స్రవంతి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

గణేష్ నిమజ్జన రూట్‌మ్యాప్ పరిశీలన

ఖిల్లా: గణేష్ నిమజ్జన శోభాయాత్ర సెప్టెంబరు ఐదో తేదీన నిర్వహించనున్న దృష్ట్యా రూట్‌మ్యాప్‌ను సోమవారం ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి, సీపీ కార్తికేయతో కలిసి పరిశీలించారు. గణేష్ నిమజ్జన శోభాయాత్ర జరిగే గుర్బాబాదిరోడ్, దుబ్బ నుంచి వినాయకుల బావి వరకు సౌకర్యాలను పరిశీలించారు. రథయాత్ర సాఫీగా సాగేందుకు గుంతలున్నచోట రోడ్లను చదును చేయించాలని అధికారులను ఆదేశించారు. ఇబ్బందికరంగానున్న విద్యుత్ తీగలను సరిచేయించాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గణేష్ నిమజ్జనాన్ని పురస్కరించుకుని మూడడగుల పైబడి ఎత్తున్న వినాయక విగ్రహాలను బాసర గోదావరిలో నిమజ్జనానికి తరలించాలన్నారు. మూడడుగుల్లోపున్న విగ్రహాలను వినాయక్‌నగర్‌లోని బావిలో నిమజ్జనం చేసేందుకు అనుమతించామని, ఇందుకోసం ఏర్పాట్లుచేశామన్నారు. శాంతియుతంగా, ప్రశాంత వాతావరణంలో వినాయకుల నిమజ్జనం కార్యక్రమాన్ని చేపట్టాలని కోరారు. ఇప్పటివరకు జరిగిన నిమజ్జన కార్యక్రమాలను ప్రజలు శాంతియుతంగా జరుపుకున్నారని, అదే పద్ధతిని కొనసాగించాలన్నారు. రథయాత్ర సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లుచేశామన్నారు. సమర్థవంతంగా నిమజ్జన శోభాయాత్ర జరిపేందుకు పలుసార్లు అధికారులతో సమావేశం నిర్వహించి, చర్చించామన్నారు. ఆయా చోట్ల జరిగే నిమజ్జన కార్యక్రమాలను పరిశీలించేందుకు అధికారులను నియమించామని పేర్కొన్నారు. సున్నితమైన ప్రాంతాల్లో ఎక్కువగా పోలీస్ సిబ్బందిని ఉంచి, ప్రశాంతంగా రథయాత్ర జరిగేలా ఏర్పాటు చేశామన్నారు. పట్టణంలోని దుబ్బ ప్రాంతం నుంచి రైల్వేగేట్, గాంధీగంజ్, గాంధీచౌక్, బోధన్ రోడ్, బోధన్ బస్టాండ్, గాజుల్‌పేట్, గురుద్వార్, పెద్దబజార్, జెండాగల్లీ, గోల్‌హనుమాన్, పులాంగ్ చౌరస్తా నుంచి వినాయకుల బావి వరకు కలెక్టర్, సీపీ కార్తికేయలు, నగర పాలక సంస్థ కమిషనర్ నాగేశ్వర్, ఆర్డీవో వినోద్‌కుమార్, మున్సిపల్ ఇంజనీరింగ్, టౌన్‌ప్లానింగ్ అధికారులు, అగ్నిమాపక సిబ్బంది, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, తహసీల్దార్లు, అధికారులు రూట్‌మ్యాప్‌ను పరిశీలించారు. అనంతరం బాసరకు వెళ్లి గోదావరిలో నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. నిమజ్జనం సందర్భంగా బాసర బ్రిడ్జి వద్ద విద్యుద్దీపాలు, జనరేటర్, మూడు క్రెయిన్లు ఏర్పాటుచేయాలని కలెక్టర్ నగర పాలక కమిషనర్‌ను ఆదేశించారు. పులాంగ్ నుంచి బాసర బైపాస్ వరకు పట్టణంలో చేపట్టనున్న పనులను సెప్టెంబరు రెండో తేదీలోగా పూర్తిచేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

'లక్ష్మీ కాలువకు నీటిని విడుదల చేయాలి'

● మాజీ స్పీకర్ కేఆర్.సురేష్‌రెడ్డి



ప్రాజెక్టును పరిశీలిస్తున్న మాజీ స్పీకర్

మెండోర: లక్ష్మీ కాలువకు వెంటనే నీటిని విడుదల చేయాలని మాజీ స్పీకర్ కేఆర్.సురేష్‌రెడ్డి డిమాండ్ చేశారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టును ఆయన సోమవారం పరిశీలించారు. పది రోజులుగా ప్రాజెక్టులోకి వరద నీరు వచ్చి చేరడంతో సోమవారం ప్రాజెక్టు అధికారులను ఇన్‌ఫ్లో వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం లక్ష్మీలిఫ్ట్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పదిరోజులుగా ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు ప్రాజెక్టుకు 20 టీఎంసీలు రావడం సంతోషకరమైన విషయమని, అయితే లక్ష్మీకాలువకు ఎందుకు నీటిని విడుదల చేయడం లేదని ప్రశ్నించారు. వరిపంట వేసుకునేందుకు లక్ష్మీ కాలువ ఆయకట్టు రైతులు నీళ్లడిగితే ఏ ఒక్క నాయకుడు, అధికారి కూడా స్పందించిన దాఖలాలు లేవన్నారు. వరి పంట వేయడం ఎత్తిపోయిందని, కనీసం వేసవిలో మూగజీవుల తాగునీటి కోసం ఎండిపోయిన చెరువులను నింపుకుంటామని రైతులు మొర పెట్టుకున్నా ఏఒక్కరూ పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే లక్ష్మీ కాలువకు నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు కోట్ల రూపాయలతో పనులకు శంకుస్థాపన చేసి వెళ్లిపోవడం కాదని, పవిత్ర పుణ్యక్షేత్రం పోచంపాడ్ శ్రీరాంసాగర్ ప్రాజెక్టును అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ఆయనవెంట కాంగ్రెస్ నాయకులు బద్దం ప్రవీణ్‌రెడ్డి, జక్క రాజేశ్వర్, బద్దం నడపన్న, సుమో రాజేశ్వర్, నాగంపేట్ ముత్తెన్న తదితరులున్నారు.

నేడు జిల్లాలో ఎంపీ కవిత పర్యటన

● డొంకేశ్వర్‌లో మన ఊరు - మన ఎంపీ కార్యక్రమం

ఇందూరు: జిల్లాలోని నిజామాబాద్, నందిపేట మండలాల్లో మంగళవారం ఎంపీ కవిత పర్యటించనున్నారు. ఆయా మండలాల్లో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ముఖ్య అతిథిగా ఆమె విచ్చేసి ప్రారంభించనున్నారు. కార్యక్రమంలో భాగంగా నిజామాబాద్ ఎంపీడీవో కార్యాలయంలో నూతనంగా నిర్మించిన స్త్రీశక్తి భవనాన్ని, అనంతరం జరిగే సమావేశాన్ని ఉదయం పదకొండు గంటలకు ప్రారంభించనున్నారు. పన్నెండు గంటలకు నందిపేట మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొని, అనంతరం గొల్లకుర్మలకు గొర్రెలను పంపిణీ చేయనున్నారు. మన ఊరు-మన ఎంపీ కార్యక్రమంలో భాగంగా నందిపేట మండలం డొంకేశ్వర్ గ్రామంలో లిఫ్ట్ ఆధునికీకరణ పనులను నాలుగు గంటలకు ప్రారంభించనున్నారు. అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మించనున్న రేణుకా ఎల్లమ్మ దేవాలయ నిర్మాణానికి భూమిపూజ చేయనున్నారు. గొర్రెల షెడ్ల నిర్మాణం పనులను ప్రారంభించనున్నారు. అదేవిధంగా మిషన్ భగీరథ పథకంలో భాగంగా 45వేల లీటర్ల సామర్థ్యంతో నూతనంగా నిర్మించనున్న వోహెచ్ఎస్ఆర్ పనులను ఎంపీ కవిత ప్రారంభించనున్నారు. ఆ తరువాత గ్రామంలో నిర్మించనున్న గౌడ సంఘం నూతన భవన నిర్మాణ పనులను ఎంపీ కవిత ప్రారంభించనున్నారు. అనంతరం అక్కడే గ్రామస్థులతో సమావేశం నిర్వహించి, డొంకేశ్వర్ గ్రామంలో ఎంపీ రాత్రి బస చేయనున్నారు.

రైతు బజార్ — కూరగాయల ధరలు (హోల్‌సెల్)

టమాట	రూ. 16	కాకరకాయ	రూ. 20	కొత్తిమీర	రూ. 25
బెండకాయ	రూ. 13	మునిగెకాయ	రూ. 25	పుదీన	రూ. 25
బీరకాయ	రూ. 20	వంకాయ	రూ. 25	క్యాప్సికం	రూ. 15
దొండకాయ	రూ. 13	పాలకూర	రూ. 25	గాజరుగడ్డ	రూ. 30
బిన్నిసుకాయ	రూ. 25	మెంతికూర	రూ. 30	పచ్చిమిర్చి	రూ. 15
				నిమ్మకాయ	రూ. 01



యజ్ఞం చేస్తున్న దృశ్యం

భక్తిశ్రద్ధలతో చక్రంగుడిలో సుదర్శనయాగం

◆ యజ్ఞంలో పాల్గొన్న మార్కెట్ కమిటీ డైరెక్టర్ దంపతులు

నిజామాబాద్ కల్చరల్: వర్షాలు సమృద్ధిగా కురవాలని లోక కల్యాణార్థం నగరంలో ప్రసిద్ధ వైష్ణవాలయం చక్రం గుడి వెంకటేశ్వర ఆలయంలో భక్తిశ్రద్ధలతో సుద ర్శనయాగం నిర్వహించారు. సోమవారం ఆలయ అర్చకులు నర్సింహామూర్తి (నాని) నేతృత్వంలో జరిగిన యాగంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాధాని శ్రీధర్ దంపతులు పాల్గొని యజ్ఞకృతులను జరిపారు. సాయంత్రం మహాలక్ష్మీ యాగం నిర్వహించారు. ఈనెల 11 నుంచి 31 వరకు ప్రతీ రోజు యాగం జరుగుతుందని అర్చకులు నర్సింహామూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

'భూమి అమ్మ దలిచిన వారి వివరాలను అందించాలి'

నిజామాబాద్ అర్బన్: జిల్లాలో దళితులకు మూడు ఎకరాల భూమి కొనుగోలు పథకం కింద భూమి అమ్మదలిచిన పట్టాదారు తమ పేరు, భూమి వివరాలను వెబ్‌సైట్‌లో నమోదు చేయాలని జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఇంచార్జి అధికారి మోహన్‌రెడ్డి ఒక ప్రకటనలో కోరారు. దళితులకు ప్రభుత్వం భూమి ఇవ్వదలిచిన దృష్ట్యా ఎవరైనా భూమి అమ్మే పట్టాదారులు డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. ఐపీఎల్‌డీఎస్.సీజీజీ.జీవోవీ.ఇన్ వెబ్‌సైట్‌లో పేర్లను నమోదు చేసుకోవాలన్నారు.

బీసీ యువజన సంఘ నగర అధ్యక్షుడిగా గణేష్ యాదవ్

ఇందూరు: బీసీ యువజన సంఘం నగర అధ్యక్షుడిగా జాల్న గణేష్ యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు సో మవారం జిల్లా బీసీ భవన్‌లో జరిగిన కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షుడు రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వెంకులు గణేష్ యాదవ్ తదితరులకు నియామక పత్రాలు అందజేశారు. ఉపాధ్యక్షుడిగా రంజిత్ కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. విద్యార్థి నాయకుడిగా తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న గణేష్‌యాదవ్‌ను అధ్యక్షుడిగా నియమించామని జిల్లా అధ్యక్షుడు రమేష్ తెలిపారు.




అధ్యక్ష, ఉపాధ్యక్షులు గణేష్, రంజిత్

నగరం.. చెత్తమయం

◆ పట్టించుకోని పాలకవర్గం ◆ అరకొర సిబ్బందితో పనులు ◆ ఇబ్బంది పడుతున్న ప్రజలు

జర దేఖో..



పూసలగల్లిలో రోడ్డుపైనే పారవేసిన చెత్తచెదారం

ఖిల్లా: నగర పాలక వర్గం ప్రజలకు నరకం చూపుతున్నారు. అరకొర సిబ్బందితో పనులు చేయించి చిత్ర హింసల పాలు చేస్తున్నారు. నగరంలో పేరుకపోతున్న చెత్తను తొలగించేందుకు చర్యలు చేపట్టడం లేదని ప్రజలు ఆవేదనవ్యక్తం చేస్తున్నారు. పాలక వర్గం పట్టించుకోక పోవడంతో సంస్థలో పని చేసే సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యహరిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. స్వచ్ఛ భారత్‌లో భాగంగా ఇంటింటికీ చెత్తబుట్టలు పంపిణీ చేతులు దులుపుకున్నారు. కాని వాటిని ఆచరణలో పెట్టేందుకు ప్రణాళికలు రూపొందించడంలో సిబ్బంది పూర్తిగా విఫలమయ్యారని ప్రజల నుంచి విమర్శలు వస్తున్నాయి. పాలక వర్గం ఏర్పడి మూడేళ్లు గడిచిన నగర పాలక సంస్థ పనితీరును మెరుగు పర్చలేదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నగరపాలక సంస్థ విధులు నిర్వహించడంలో బాధ్యతలను విస్మరించడం వల్ల ప్రజలు నరకం అనుభవిస్తున్నారు. నిజామాబాద్ మున్సిపాలిటీ నుంచి నగరపాలక సంస్థగా ఎదిగింది. దీంతో నగరపాలక సంస్థకు ఎన్నికలు జరిగి పాలకవర్గం ఏర్పడింది. అప్పుడు ఏర్పడ్డ పాలక వర్గం సిబ్బంది నియామకాలను చేపట్టలేదు. అప్పటి నుంచి సంస్థలో పని చేస్తున్న సిబ్బందే ఇప్పటికి కొనసాగుతుందని తెలుస్తోంది. కొత్త పాలక వర్గం ఏర్పడిన అనంతరం నగరపాలక సంస్థలో మార్పులు తీసుకొస్తారని భావించారు. అది ప్రజలకు ఆశ నిరాశగానే మిగిలిపోయింది. నగర పాలక సంస్థకు, నిజామాబాద్ అర్బన్ నియోజక వర్గానికి అధికార పార్టీ నేతలే కొనసాతున్నా నగరాన్ని అభివృద్ధి చేయడానికి చిత్తశుద్ది చూపకపోవడం ప్రజలకు శాపంగా మారింది.

వీధి వీధిలో చెత్త

నగరంలోని ప్రధాన వీధుల్లో ఎటు చూసిన చెత్తకుప్పలు దర్శనమిస్తున్నాయి. ప్రధానంగా చీర్‌హన్మాన్, గోల్‌హన్మాన్ వెనుక గల వాటర్‌ట్యాంక్ సమీపంలో, జవహర్ రోడ్డు, వీక్లీబజార్, కసాబ్‌గల్లీలతో పాటు అనేక వీధుల్లో చెత్తకుప్పలు కుప్పలు కుప్పలుగా కనిపిస్తున్నాయి. అసలే వర్షాకాలం అందులో గత రెండు రోజులుగా నగరంలో వర్షాలు ఆశించిన మేర కురుస్తున్నాయి. వర్షం నీరు చెత్త కుప్పలను తడువడం వల్ల అందులో నుంచి దుర్వాసన వస్తుంది. వాసనను భరి స్తూ ప్రజలు వాటి పక్కనుంచే వెళ్తున్నారు. పైగా వర్షా కాలంలో వచ్చే సీజనల్ వ్యాధులతో భయపడుతున్న ప్రజలు అదనంగా చెత్త ద్వారా వచ్చే వ్యాధుల పట్ల ఆందోళన చెందుతున్నారు. నగరంలో ప్రధాన వీధుల్లోనే పరిస్థితి ఇలా ఉంటే నగర శివారులో ఇక చెప్పలేని పరిస్థితి ఉంటుంది. నగర శివారు లో ప్రజలు చెత్త తోనే సహవాసం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. శివారులో చెత్త తీయడానికి సిబ్బంది ఎప్పుడు వస్తారో ఎప్పుడు రారో అర్థం కాని పరిస్థితి ఉందని ప్రజలు పేర్కొంటున్నారు. నగరంలో ప్రధాన వీధుల్లో చెత్త వేయడానికి చెత్త కుండీలు సైతం ఏర్పాటు చేయక పోవడంతో ప్రజలు చెత్తను రోడ్లపైనే వేస్తున్నారు. చెత్త వేసే సమయంలో దాని వల్ల ప్రమాదం ఉంటుందని తెలిసినా పట్టించుకోకుండా చెత్తను రోడ్లపైనే వేసి చేతులు దులుపుకుంటున్నారు. కనీసం చెత్త వేసే ముందు సిబ్బంది రావడంలేదు చెత్తను ప్రత్యేకంగా ఒక చోట వేయాలన్న ఆలోచన కూడా రావడం లేదు. దీంతో ప్రజలు, నగర పాలక సంస్థ పాలకవర్గం, సిబ్బంది వెరసి నగరం చెత్తమయంగా మారుతుంది. ఇప్పటికైనా నగరపాలక సంస్థ పాలకవర్గం, సిబ్బంది చెత్తపై సమరం చేయాల్సి ఉందని ప్రజలు కోరుతున్నారు.

అందుబాటులో లేని అధికారులు

ఈ విషయమై నగర పాలక సంస్థ కమిషనర్ నాగేశ్వర్‌ను వివరణ కోరగా ఆయన అందుబాటులో లేరు. వారం రోజుల పాటు సెలవుపై వెళ్లినట్లు తెలిసింది. గతంలో నగర పాలక సంస్థకు మెడికల్ ఆఫీసర్ ఉండే వారు. ప్రస్తుతం ఆయన ఉద్యోగ విరమణ చేయడంతో పూర్తి స్థాయి అధికారిని నియమించలేదు. దీంతో సిబ్బంది విధులు నిర్వహించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నట్లు తెలుస్తుంది. పైగా ఇన్‌చార్జీగా ఉన్న అధికారి సైతం ఆ దిశగా పర్యవేక్షించకపోవడంతో నగరంలో చెత్త నిండిపోయింది.




నర్సాగౌడ్ వీధి, మహిళా పోలీసు స్టేషన్‌ల వద్ద చెత్తచెదారం ఇలా..

పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని వినతి

నిజామాబాద్ అర్బన్: సీపీఎస్ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యచరణ సమితి ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఏవోకు వినతిపత్రం అందజేశారు. కేంద్ర ప్రభుత్వం సెప్టెంబర్ 1, 2004 నుంచి అమలు చేస్తున్న సీపీఎస్ పెన్షన్ విధానం వల్ల ఎంతో మంది ఉద్యోగ, ఉపాధ్యాయులు నష్టపోతున్నారని కావున పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలన్నారు. జాక్టో ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన అనంతరం ఉపా ధ్యాయ సంఘాలు వినతిపత్రం అందజేశారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు శివచరణ్, శ్రీకాంత్, బాలచంద్రం, ధర్మేందర్ పాల్గొన్నారు.

విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమిద్దాం

◆ సీపీఎం జిల్లా కార్యదర్శి గంగాధరప్ప



మాట్లాడుతున్న గంగధరప్ప

పెద్దబజార్: ప్రపంచీకరణ విధానాలకు వ్యతిరేకంగా విద్యుత్ అమరుల స్ఫూర్తితో ఉద్యమిద్దామని సీపీఎం జిల్లా కార్యదర్శి గంగాధరప్ప అన్నారు. సోమవారం నగరంలోని నామ్‌దేవ్‌వాడలో గల సీపీఎం కార్యాలయంలో అమరులైన విద్యుత్ పోరాట అమరవీరులు విష్ణువర్ధన్, రామకృష్ణ, బాలస్వామిల 17వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి గంగాధరప్ప మాట్లాడుతూ నాడు చంద్రబాబునాయుడు అవలంబించిన ప్రపంచ బ్యాంకు విధానాల్లో భాగంగా విద్యుత్ రంగంలో అనేక సంస్కరణలు తీసుకవస్తే దాన్ని ప్రతిఘటిస్తూ జరిగిన ప్రజా ఉద్య మంలో 2000లో ముగ్గురిని నాటి ప్రభుత్వం పొట్టనపెట్టుకుందన్నారు. వేలాది మందికి గాయాలయ్యాయి. నాడు వెల్లువెత్తిన ప్రజా ఆగ్రహంతో చంద్రబాబునాయుడు పదేళ్ల పాటు అధికారానికి దూరంగా నెట్టి వేయబడ్డారు. నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రపంచీకరణ విధానాలను అవలంభిస్తున్న ప్రభుత్వరంగ సంస్థలను విస్మరిస్తున్నారని విమర్శించారు. మోదీ కేసీఆర్ సర్కార్‌లు ఇదే విధానాలను అవలంభిస్తే వీరికి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు పెద్ది వెంకట్‌రాములు, రమేశ్‌బాబు, నూర్జహాన్, నగర కార్యదర్శి మల్యాల గోవర్దన్, నాయకులు కృష్ణ, ఆనంద్, సుజాత, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

30న ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయం ఎదుట ధర్నా



మాట్లాడుతున్న విఠల్‌గౌడ్

పెద్దబజార్: ఈ నెల 30న సుభాష్‌నగర్‌లోని ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర గీత పనివారాల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.విఠల్‌గౌడ్ పిలుపు నిచ్చారు. సోమవారం నగరంలోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2017-18 పాలసిలో వృత్తి-వనం-ఉపాధి గ్యారంటీ-శాశ్వత లైసెన్స్ సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం కృషి చేయడం లేదన్నారు. ప్రతి సంవత్సరం మాదిరిగా అబ్కారి(కల్లు) పాలసీ అక్టోబర్‌లో ప్రారంభం కానున్నదని రాష్ట్రమంతట కల్లుగీత సహకార సంఘాల టీఎఫ్‌టీల లైసెన్స్‌ల కాలవ్యవధి ముగిసి మళ్లి రెన్యూవల్ చేసుకోవలసిన తరుణం ఆసన్నమైందని ఈ లెసెన్స్ రెన్యూవల్ వలన ప్రతీ ఐదేళ్లకు ఒకసారి ఎక్సైజ్ అధికారులు గీత కా ర్మికుల నుంచి ఆశించినంత అందకపోవడం వల్ల వేధింపులకు గురిచేస్తున్నారని అన్నారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం ఈ పాలసీకి స్వస్తిపలకాలని శాశ్వత లైసెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సహకార సంఘాల్లో అర్హులందరికీ సభ్యత్వం కల్పించాలని, నగరంలో మూసివేసిన కల్లు సొసైటీలను తెరిపించి కార్మికులను ఆదుకోవాలన్నారు. ఈ సమావేశంలో గంగాధర్ గౌడ్, నారాగౌడ్, శంకర్‌గౌడ్, లక్ష్మి, నారాయణగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

నేడు ఐఎన్‌టీయూసీ 327 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాక

సుభాష్‌నగర్: తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం 327 ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీధర్ మంగళవారం నిజామాబాద్‌కు రానున్నట్లు తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గంగాధర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని పవర్ హౌజ్‌లోని కార్యాలయంలో ఎన్నికల ప్రచారానికి ముఖ్యఅతిథిగా రానున్నారని తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి ఎన్నికల ప్రచార కార్యక్రమం ప్రారంభం అవుతుందని తెలిపారు. జిల్లాలోని విద్యుత్ ఉద్యోగులు కాంట్రాక్టు కార్మికులు కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

కలెక్టరేట్ ఎదుట కేజీబీవీ టీచర్ల ధర్నా



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న కేజీబీవీ టీచర్లు

నిజామాబాద్ అర్బన్: కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్లు, స్పెషల్ ఆఫీసర్లు, బోధనేతర సిబ్బంది పట్ల ప్రభుత్వం వివక్ష చూపుతుందని తమకు న్యాయం చేయాలని కోరుతూ సోమవారం టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా, నిరసన కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రమేష్, సత్యానంద్‌లు మాట్లాడుతూ కేజీబీవీల సమస్యలపై ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించిన ఫలితం లేదన్నారు. కాంట్రాక్టు పద్దతిలో పనిచేస్తున్న వీరిని రెగ్యూలర్ చేయాలని కనీస వేతనం చెల్లించాలని ఎన్నిసార్లు ప్రభుత్వానికి విన్నవించిన ప్రభుత్వం నుంచి స్పందన లేదన్నారు. పదవ పీఆర్‌సీ ప్రకారం వేతనాలు అందించాల్సి ఉన్నా ఇంకా 9వ పీఆర్‌సీ ప్రకారం వేతనాలు అందిస్తున్నారని అన్నారు. సమాన పనికి సమాన వేతనం అందించాలని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. కేజీబీవీలలో 6,7,8 తరగతులకు పాఠాలు చెప్పాల్సిన ఉపాధ్యాయులతో 9,10 తరగతులకు కూడా పాఠాలు చెప్పిస్తూ జీతాలు తక్కువ పని ఎక్కువగా చేయిస్తున్నా రన్నారు. ఇతర రాష్ట్రాల్లోని కేజీబీవీల కంటే మన రాష్ట్రంలోని కేజీబీవీల వేతనాలు తక్కువగా ఉన్నాయని ఇప్పటికైనా ప్రభుత్వం 10వ పీఆర్‌సీ ప్రకారం వేతనాలు చెల్లించాలన్నారు. మహిళా ఉపాధ్యాయులకు వర్ధించే 20 ఆకస్మిక సెలవులను, 7 ప్రత్యేక ఆకస్మిక సెలవులను వీరికి వర్తింపజేయాలని, వేతనంతో కూడిన ఆరు నెలల ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని, ఉచిత వైద్యం కోసం హెల్త్‌కార్డు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఆదివారం, ఇతర సెలవులో పనిచేసిన వారికి మరుసటి రోజు సెలవు ఇవ్వాలని, వేసవి సెలవుల వేతనాన్ని చెల్లించాలని కోరారు. ధర్నా అనంతరం ఇంచార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కేజీ బీవీ ఉపాధ్యాయులు, టీఎస్ యూటీఎఫ్ నాయకులు పాల్గొన్నారు.



గణేషుడిని దర్శించుకుంటున్న ఎమ్మెల్సీ ఆకుల లలిత దంపతులు

లాల్‌బాగ్ గణేషుడిని దర్శించుకున్న ఎమ్మెల్సీ ఆకుల లలిత దంపతులు

నిజామాబాద్ అర్బన్: ఎమ్మెల్సీ ఆకుల లలిత దంపతులు సోమవారం ముంబైలోని ప్రతిష్టాత్మక లాల్‌బాగ్ గణేష్ విగ్రహాన్ని దర్శించుకున్నారు. సమృద్ధిగా వర్షాలు కురిసి ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని భగవంతుడిని కోరుకున్నట్లు ఎమ్మెల్సీ ఆకుల లలిత తెలిపారు. ప్రతీ సంవత్సరం లాల్‌భాగ్ గణేష్ విగ్రహాన్ని దర్శిస్తానని ఈ యేడాది కూడా కుటుంబసభ్యులతో కలిసి దర్శించినట్లు ఆమె తెలిపారు.

రేపు సీపీఎస్ రద్దు చేయాలని నిరసన



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఇందూరు: కాంట్రిబ్యూటరీ పింఛన్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 30న చేపట్టే నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్ పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలోని టీఎన్‌జీవోస్‌ల సంఘం భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉద్యోగుల హక్కులను కాలరాస్తూ సీపీఎస్ విధానాన్ని ప్రవేశపెట్టిందన్నారు. దీనిని ఎత్తి వేసి పాత పింఛన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమంలో భాగంగా ఈ నెల 30న రాష్ట్రశాఖ పిలుపు మేరకు జిల్లా, డివిజన్, మండల కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహించను న్నామన్నారు. ర్యాలీలు చేపడుతామన్నారు. అలాగే సెప్టెంబర్ ఒకటిన మధ్యాహ్న భోజన విరామం సమయంలో ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలపాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు అన్యాయం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిపై పెద్ద ఎత్తున నిరసన చేపట్టాలని ఉపాధ్యాయ, ఉద్యోగులు, గజిటెడ్ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. అనంతరం నిరసన కార్యక్రమ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌జీవోస్ జిల్లా కార్యదర్శి సతీష్‌రెడ్డి, ప్రతినిధులు సుమన్, నరహరి, ప్రసాద్, గంగారాం, రాంజీ, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ విమోచన జిల్లా కమిటీ చైర్మన్‌గా రాజుగౌడ్

పెద్దబజార్: సుక్క రాజుగౌడ్‌ను తెలంగాణ విమోచన జిల్లా కమిటీ చైర్మన్‌గా ఎన్నుకున్నందుకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు పల్లె గంగారెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం నగరంలోని బీజేపీ కార్యాలయంలో జాతీయ నాయకులు మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ నాయకత్వంలో జరిగిన తెలంగాణ విమోచన జిల్లా కమిటీ చైర్మన్ ఎన్నిక ప్రకటనలో తనపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందుకు బీజేపీలో ఐక్యపరచి జిల్లా కమిటీ సాధనకు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ, పల్లె గంగారెడ్డి మిగతా వారికి కృతజ్ఞతలు తెలిపారు.



నియామకపత్రం అందజేస్తున్న దృశ్యం

బూత్ కమిటీలను త్వరగా పూర్తి చేయాలి

◆ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు తాహెర్



పార్టీ నాయకులతో మాట్లాడుతున్న తాహెర్

నిజామాబాద్ అర్బన్: జిల్లా వ్యాప్తంగా బూత్‌లెవల్ కాంగ్రెస్ కమీటీలను త్వరగా పూర్తిచేయాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు తాహెర్ బిన్ హుందాన్ పార్టీ నాయకులను కోరారు. సోమవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ముఖ్య నేతలతో సమావేశం నిర్వహించారు. పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా బూత్ స్థాయిలో 18మందితో కలిసి కమిటి వేయాలని ఒక డివిజన్ పరిధిలోని బూత్ కమిటీలన్నీ కలిసి డివిజన్ కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. గ్రామస్థాయిలో బూత్ కమిటీలను ఏర్పాటు చేసి గ్రామ కమిటీని కూడా ఎన్నుకోవాలన్నారు. పార్టీ బలోపేతంలో భాగంగా ఈ కమిటీలను త్వరగా పూర్తిచేయాలని నాయకులంతా కలిసికట్టుగా నిర్మాణంలో భాగస్వాములు కావాలన్నారు. ఈ సమావేశంలో నగర అధ్యక్షుడు కేశ వేణు, నాయకులు నరేందర్ గౌడ్, ఆకుల శ్రీనివాస్, నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

గణేష్ మండళ్లలో మాజీ మేయర్ పూజలు



గణేష్ మండలి సభ్యులతో సంజయ్

నిజామాబాద్ కల్చరల్: నగర మాజీ మేయర్ సంజయ్ సోమవారం నగరంలోని పలు గణేష్ మండళ్లను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. మొదట రైల్వే గేటు వద్దగల గణేష్ మందిరంలో ప్రత్యేక పూజలు చేసిన ఆయనను ఆలయ కమిటీ ఘనంగా సన్మానించింది. అనంతరం నాందేవ్‌వాడలోని రావూజి సంఘం, రైల్వే గణపతి, హమాల్‌వాడి గణపతి, నాందేవ్‌వాడ, హమాల్‌వాడి, సంజీవయ్యకాలని, అంబేద్కర్ కాలనీ, సుభాష్‌నగర్‌లతో పాటు పలు కాలనీలలో ఏర్పాటు చేసిన వినాయకులను ఆయన సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. వివిధ గణేష్ మండళులు ఆయనను ఘనంగా సన్మానించాయి. నగర ప్రజలంతా శాంతియుతంగా పండగ జరుపుకోవాలని ఆయన కోరారు. ఆయన వెంట మాజీ కార్పోరేటర్‌లు నరేందర్, అరుణ, సాయిలు, నాయకులు అరవింద్, వెంకట్, తదితరులు ఉన్నారు.

రైల్వేస్టేషన్‌లో స్వచ్ఛభారత్ కార్యక్రమం



రైల్వేస్టేషన్‌లో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

ఇందూరు: వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని రైల్వేశాఖ ఎలక్ట్రికల్ విభాగం ఎస్ఎస్ఈ గంగారాం అన్నారు. సోమవారం స్వచ్ఛభారత్ పక్షోత్సవాల్లో భాగంగా ప్రధాన రైల్వే స్టేషన్‌లో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఎలక్ట్రికల్ విభాగం అధికారులు రోడ్లు ఊడ్చి ప్రయాణికులకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఇన్‌స్పెక్టర్ అశోక్‌కుమార్ యాదవ్, స్టేషన్ మేనేజర్ బబ్లూమీన, రామన్, మన్‌మోహన్, ప్రభాకర్, మార్వాడి యు వమంచ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌పీపై ప్రభుత్వ ఆసుపత్రిలో సెమినార్

పెద్దబజార్: ప్లేట్‌లేట్స్ రిచ్ ప్లాస్మా తయారీ, దాని ఉపయోగం వాడకం తీరు పని తనంపై సోమవారం జిల్లా ప్రభుత్వ జనరల్ దవఖానాలో కాన్ఫరెన్స్ మెడికల్ ఎడ్యూకేషన్ (సీఎంఈ) నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌కు అమెరికాకు చెందిన కెన్నాస్ యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్‌లు డాక్టర్‌లు కోరే ఓరవ, చరణ్ రెడ్డిలు పరిశోధన కోసం తెలంగాణలోని నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. ఇందులోభాగంగా జిల్లా జనరల్ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్లేట్‌లెట్స్ రిచ్ ప్లాస్మా పీఆర్‌పీపై సీఎంఈ నిర్వహించారు. ఈ సందర్భంగా యూఎస్ఏ నుంచి వచ్చిన ప్రొఫెసర్‌లు డాక్టర్ కోరే ఓరవ, చరణ్‌రెడ్డిలు మాట్లాడుతూ ఒకరి నుంచి 20 ఎంఎల్ సిరంజీలో 20ఎంఎల్ రక్తాన్ని తీసుకుని దాని సెంట్రీఫిజ్ చేసిన తర్వాత దాని నుంచి వెలువడే ప్లేట్‌లేట్స్ రిచ్ ప్లాస్మా ఇతరత్రా అన్ని కణాలను తీయగా అందులో చివరకు మిగిలిఉండే 2.5 ఎంఎల్ రక్త కణాలే పీఆర్‌పీ కణాలని వారన్నారు. ఈ సందర్భంగా వారు పీఆర్‌పీ కిట్‌లను విడుదల చేశారు. ఈ సెమినార్‌లో ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇందిర, సూపరింటెండెంట్ డాక్టర్ రాములు, ఎముకల వైద్య విభాగం అధిపతి డాక్టర్ తిమ్మారెడ్డి, బన్సీలాల్, హరిప్రసాద్, ప్రొఫెసర్‌లు, అసోసియేటెడ్ ప్రొఫెసర్‌లు పాల్గొన్నారు.



డెమో ఇస్తున్న ప్రొఫెసర్



కిట్‌లను అందజేస్తున్న దృశ్యం

ముబారక్‌నగర్ వద్ద రెండు బస్సులు ఢీ

నిజామాబాద్ రూరల్: మండలంలోని ముబారక్ నగర్ వద్ద ఆర్టీసీ బస్సు, ప్రైవేటు స్కూల్ బస్సు ఢీకొన్నాయి. సోమవారం సాయంత్రం ఆర్మూర్ నుంచి నిజామాబాద్ వైపు వస్తున్న బస్సు ఒక ప్రైవేటు విద్యా సంస్థకు చెందిన బస్సును ఓవర్‌టైక్ చేయబోయి స్వల్పంగా వెనకనుంచి ఢీకొంది. దాంతో బస్సులోని విద్యార్థులు భయభ్రాంతులకు గురయ్యారు. ఈ ఘటనలో ఎవరు గాయపడలేదు. ఇరు వాహనాల డ్రైవర్లు బస్సులను రోడ్డపైనే నిలిపివేసి వాగ్వాదానికి దిగడంతో అర కిలోమీటర్ మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. రూరల్ పెట్రోలింగ్ పోలీసులు వచ్చి ట్రాఫిక్‌ను నియంత్రించారు. ఎవరు ఫిర్యాదు చేయకపోవడంతో కేసు నమోదు చేయలేదని రూరల్ ఎస్‌హెచ్‌వో జగదీశ్ తెలిపారు.

ఇంటర్వ్యూ

రోడ్డు నిర్మాణ పనులు వేగవంతం చేస్తాం



నర్సయ్య, ఏఈ,
రోడ్లు, భవనాల శాఖ, సిరికొండ

ఆంధ్రజ్యోతి : సిరికొండ మండలంలో ప్రధాన రోడ్ల నిర్మాణ పనులు నత్తక నడక సాగుతున్నాయి ఎందుకు?

ఏఈ: సిరికొండ, వాల్గోట్ క్రాసింగ్, సిరికొండ చీమన్‌పల్లి, సిరికొండ నార్సిగ్ పల్లి రోడ్ల పనులు నత్తక నడక నడుస్తూ మాట వాస్తవమే. వాటి పనులు త్వరలో వేగం పుంజుకుంటాయి. నార్సింగ్‌పల్లి- సిరికొండ రోడ్డు పనులు జరుగుతున్నాయి. ఈ రోడ్డు విస్తరణ పనులకు ఆరుకోట్లు నిధులు మంజూరయ్యాయి.

ఆంధ్రజ్యోతి : సిరికొండ-వాల్గోట్ క్రాసింగ్ రోడ్డు పనులు జరగక పోవడానికి కారణమేమిటి?

ఏఈ: సిరికొండ-వాల్గోట్ క్రాసింగ్ వరకు గల రోడ్డు విస్తరణకు ఆరు కోట్లు మంజూరయ్యాయి. కొండూర్ వద్ద వాగులపై రెండు వంతెన నిర్మాణ పనులకు రూ.9 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసింది. పనులు నత్తనడక కావడానికి వాగులపై వంతెన నిర్మాణాలకు అలైన్‌మెంట్ కాకపోవడమే ప్రధాన కారణం. అఐన్‌మెంట్ అయిపోతే పనులు ప్రారంబమవుతాయి. కొండూర్ నుంచి వాల్గోట్ క్రాసింగ్ వరకు వంక టింకర గల రోడ్డును స్టేట్‌గా చేయడానికి కొన్ని ఇబ్బందులు ఏర్పడిన నేపథ్యంలో పనులు ప్రారంబం కాలేదు.

ఆంధ్రజ్యోతి: సిరికొండ - చీమన్‌పల్లి రోడ్డు పనులు ఆగిపోవడానికి కారణమేమిటి?

ఏఈ: ఈ రోడ్డు పనులు ప్రారంభంలో వేగంగానే జరిగాయి. నాలుగు కిలో మీటర్ల వరకు మట్టి పనులు చాలా వరకు పూర్తి కావచ్చాయి. మిగిలిన పనులు ఆలస్యమవుతున్నందున కాంట్రాక్టర్ మార్పు జరిగింది. వేరే కాంట్రాక్టర్ పనులు చేయడానికి ముందుకు వచ్చారు. త్వరలో పనులు వేగం పుంజుకుంటాయి.

- సిరికొండ

కొత్తపేటలో యోగా శిబిరం

నిజామాబాద్ రూరల్: మండలంలోని కొత్తపేట్‌లో ఉచిత యోగా శిబిరం నిర్వహించారు. సోమవారం రోజు సర్పంచ్ నాగాగౌడ్ అధ్యక్షతన నిర్వహించిన యోగా శిబిరంలో గ్రామంలోని యువత, విద్యార్థులు, మహిళలు పాల్గొన్నారు. పది రోజుల పాటు జరిగే ఈ ఉచిత శిబిరంలో యోగా నేర్చుకుని తమ దైనందిన జీవితంలో వ్యాధులు లేకుండా ఆరోగ్యంగా జీవించాలని సర్పంచ్ అన్నారు.

కేసీఆర్ ఇచ్చిన హామీల విస్మరణపై ప్రజలకు వివరించాలి

• బీజేపీ కార్యకర్తలకు జాతీయ కార్యవర్గ సభ్యుడు యెండల లక్ష్మీనారాయణ పిలుపు



సమావేశంలో మాట్లాడుతున్న యెండల లక్ష్మీనారాయణ

డిచ్‌పల్లి: కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమ పనుల కోసం లక్షలాది రూపాయల నిధులు ఇచ్చిన టీఆర్ఎస్ ప్రభుత్వ ప్రజాప్రతినిధులు గానీ, నాయకులు గానీ నరేంద్రమోదీ పేరును చెప్పడం లేదని బీజేపీ కార్యకర్తలు సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలను విస్మరిస్తుండటంపై ప్రజలను చైతన్యవంతులను చేయాల్సిన బాధ్యత ప్రతీ బీజేపీ కార్యకర్తపై ఎంతైనా ఉందని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు అర్బన్ మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీ నారాయణ పిలుపు నిచ్చారు. సోమవారం డిచ్‌పల్లి మండలంలోని మెంట్రాజ్‌పల్లి శివారులో కేశ్‌పల్లి గంగారెడ్డి ఫాం హౌజ్‌లో డిచ్‌పల్లి, జక్రాన్‌పల్లి మండలాల కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశానికి రూరల్ బీజేపీ ఇన్‌చార్జి గడ్డం ఆనంద్‌రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా యెండల మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నట్లు గొప్పలు చెప్పుకుంటున్న టీఆర్ఎస్ నాయకుల వైఖరిని ఎండగట్టి ప్రజలకు ప్రధానమంత్రి మోదీ చేపడుతున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అర్థమయ్యే విధంగా చెప్పాలన్నారు. ఈ సమావేశంలో బీజేపీ ప్రతినిధులు కేపీ రెడ్డి యాదవ్, పాత మనోహర్, నక్క రాజేశ్వర్, రవిగౌడ్, బాగారెడ్డి, రమేష్, వెంకటేశ్, శ్రీరాం, రాజన్న, సర్దార్, రెండు మండలాల నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

రైతు సమస్యలపై పోరాడాలి

• రైతులందరూ ఏకం కావాలి
• బలరాం జయంతి వేడుకల్లో నాయకులు



ఉత్తమ రైతును సన్మానిస్తున్న కిసాన్ సంఘ్ నాయకులు

మోపాల్: దేశానికి రాజు రైతు అంటున్నారే తప్ప రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై పాలకులు పట్టించుకోవడం లేదని భారతీయ కిసాన్ సంఘ్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మోపాల్ మండలంలోని ఠాణాకుర్దు గ్రామంలో కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో బలరాం జయంతి, రైతు దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కిసాన్ సంఘ్ రాష్ట్ర కార్యదర్శి సాయిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొండ ఆశన్నలు మాట్లాడుతూ రైతులు కష్టపడి పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతు పరిస్థితి దయనీయంగా తయారైందన్నారు. రైతులందరూ ఐక్యంగా ఉంటేనే రైతు సమస్యలను పరిష్కరించుకోగలుగుతామని అన్నారు. బలరాం ఏ పార్టీకి సంబంధం లేకుండా రైతు సమస్యలపై పోరాటం చేశారని గుర్తుచేశారు. గ్రామాల్లో రైతుకు ఏ కష్టం వచ్చిన భారతీయ కిసాన్‌సంఘ్ దృష్టికి తీసుకురావా లన్నారు. అనంతరం ఉత్తమ రైతుగా గంగారెడ్డిని ఎంపిక చేసి ఘనం గా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నారాయణరెడ్డి, కిసాన్ సంఘ్ నాయకులు సూర్యరెడ్డి, భూమ్‌రెడ్డి, గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

'ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించాలి'

సిరికొండ: తమ కమ్యూనిటీ భవన చుట్టూ ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించాలని ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్దన్‌కు విజ్ఞప్తి చేశారు. సిరికొండ మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన అన్ని తండాలకు చెందిన గిరిజన పెద్దలు ఉపసర్పంచ్ రాంచందర్ ఆధ్వర్యాన సోమవారం ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్దన్‌ను కలిసి నిధులు మంజూరు చేయాలని కోరారు. గిరిజనుల ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కీర్యా, లస్కర్ తదితరలు ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఉన్నారు.

సోయా పంటను పరిశీలించిన ఏవో

మోపాల్: మండలంలోని కంజర్ గ్రామంలో రైతులు సుమారు 60ఎకరాల సోయా పంట వేసి రోజులు గడుస్తున్న పూత, కాయకాయకపోవడంతో రైతులు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకవచ్చారు. సోమవారం మండల వ్యవసాయ అధికారి వీరన్న ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు పూత, కాయకాయాలని పంటను పరిశీలించారు. రైతులు ఎదుర్కొన్న సమస్యపై వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకవచ్చి తమకు న్యాయం చేయాలని రైతులు ఏవోను కోరారు.

తొర్లికొండలో మట్టి గణపతి ప్రతిష్ఠాపన

• పూజలు చేస్తున్న భక్తులు • గణేష్ మండపాల వద్ద జోరుగా అన్నదాన కార్యక్రమాలు



తొర్లికొండలో మట్టి గణపతిని ప్రతిష్ఠించి పూజలు చేస్తున్న భక్తులు



గణేష్ మండలి వద్ద పూజలు చేస్తున్న గ్రామస్థులు

జక్రాన్‌పల్లి: మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం గణేష్ ఉత్సవాలను భక్తులు, మండపాల సభ్యులు భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను ఘనంగా జరుపుకుంటున్నారు. తొర్లికొండలో రెడ్డీస్ యూత్ ప్రతిష్ఠించిన మట్టి గణపతికి భక్తులు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. లక్ష్మాపూర్‌లో టైగర్ యూత్ సభ్యులు భారీ వినాయకుడిని ప్రతిష్ఠించారు. మండపంలో సర్పంచ్ గాజుల సవిత, ఎంపీటీసీ కవిత, నాయకులు గాజుల నర్సయ్య, కైలాస్‌నాయక్, టైగర్ యూత్ సభ్యులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఫ్రెండ్స్ యూత్ సభ్యులు దేవరాజ్, సభ్యులు పాల్గొన్నారు. మండలంలోని ఏ గ్రామంలో చూసిన గణేష్ మండపాల్లో భక్తులతో కిటకిటలాడుతున్నాయి. వివిధ గ్రామాల్లో 7, 9, 11 రోజుల్లో గణేష్ నిమజ్జనం ఉత్సవాలను నిర్వహిస్తారు.

గణేష్ మండలి వద్ద పూజలు

మోపాల్: మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రతిష్ఠించిన గణేష్ మండలీల వద్ద మూడు రోజుల నుంచి గ్రామస్థులతో పాటు మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేస్తున్నారు. మండలంలోని బోర్గాం(పి), ఠాణాకుర్దు, మోపాల్, మంచిప్ప, నర్సింగ్‌పల్లి, బాడ్సి, సిర్పూర్, కంజర్, ముల్లంగి, కులాస్‌పూర్, న్యాల్‌కల్ గ్రామాల్లో ఉదయం, సాయంత్రం వేళలో ప్రత్యేక పూజలు చేస్తున్నారు.



భూమిపూజ చేస్తున్న ఎంపీపీ

అన్ని పాఠశాలల్లో వంట గదుల ఏర్పాటు

• ఎంపీపీ ఇమ్మడి గోపి

ధర్పల్లి: మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో వంట గదులను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపిపి ఇమ్మడి గోపి అన్నారు. సోమవారం మండలంలోని దనంబండ తండా ప్రాథమిక పాఠశాలలో రూ.2లక్షల 10వేలతో నిర్మించే వంట గది, స్టోర్ రూంలకు ఆయన భూమిపూజ చేశారు. ఎన్ఆర్ఈజీఎస్ కింద వంటగది నిర్మాణం కోసం ఈ నిధులు మంజూరయ్యాయని ఆయన పేర్కొన్నారు. అన్ని పాఠశాలల్లో వంటగది, స్టోర్ రూంలను ఏర్పాటు చేసేందుకు నిధులు మంజూరవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ప్రేమలత, సర్పంచ్ లక్కీబాయి, స్వామి పాల్గొన్నారు.

విద్యార్థులకు రూబెల్లా టీకాలు

డిచ్‌పల్లి: మండలంలోని ధర్మారం(బి) ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, అంగన్‌వాడీ కేంద్రాల్లో సోమవారం రూబెల్లా, ఎంఎంఆర్ వ్యాక్సినేషన్ టీకాలను డిప్యూటీ డీఎంహెచ్‌వో తుకారాం రాథోడ్, సర్పంచ్ ఈదర కస్తూరి పిచ్చేశ్వర్‌రావు, ఉపసర్పంచ్ ఎడవెల్లి సోమనాథ్‌లు విద్యార్థులకు టీకాలను వేశారు. ఈ టీకాల ద్వారా విద్యార్థులకు ఎలాంటి వ్యాధులు సంక్రమించవని విద్యార్థులకు ఉన్న అపోహాలను తొలగించుకోవాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో తుకారాం పిలుపునిచ్చారు.

ఎంఈవోకు సన్మానం

జక్రాన్‌పల్లి: మండలకేంద్రంలోని విద్యావనరుల కార్యాలయంలో సోమవారం ఎంఈవో శ్రీనివాస్‌ను తెలంగాణ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నాయకులు సన్మానించారు. జిల్లాస్థాయిలో ఉత్తమ ఎంఈవో శ్రీనివాస్‌ను తెలంగాణ ఎస్సీ, ఎస్టీ మండలశాఖ అధ్య క్షుడు శుభారత్నం, కార్యదర్శి సూర్యాకాంత్, జిల్లాకోశాధికారి లింగయ్య, జిల్లా బాద్యులు రాజయ్య, సుధాకర్, ఆత్మారామ్, ఉపాధ్యాయులు శాలువ, పూలమాలతో సన్మానించారు.

'సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి'

ప్రభుత్వం సీపీఎస్ విధానాన్ని రద్దుచేయాలని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం మండలశాఖ అధ్యక్షుడు శుభరాత్నం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మట్లాడుతూ కొత్త పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లింగయ్య, రాజయ్య, సుధాకర్ పాల్గొన్నారు.

రేపు ఎంపీ కవిత పర్యటన

మోపాల్: మండలంలో ఈ నెల 30న ఎంపీ కవిత, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్దన్ పర్యటిస్తున్నట్లు టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్యామ ముత్యంరెడ్డి తెలిపారు. సిర్పూర్ గ్రామంలో సుమారు కోటి రూపాయలతో నిర్మించిన విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ఎంపీ కవిత ప్రారంభిస్తారన్నారు.

హలో..హలో.. కోటగిరి అధికారుల ఫోన్ నెంబర్లు

తహసీల్దార్	9491036918	ఏపీవో	9000102485	విద్యుత్ ఏఈ	9440811654
ఎంపీడీవో	9989050846	ఎంఈవో	9392210555	ఎస్ఐ	9440795470
ఏడీఏ	8886613220	హౌసింగ్ ఏఈ	7799722964	ఏఎస్ఐ-1	9885448948
ఏపీఎం	8790990140	పశువైద్యాధికారి	7396161012	ఏఎస్ఐ-2	9908661217

నిత్య పూజలందుకుంటున్న లంబోదరుడు

● వాడవాడలా కొలువుదీరిన గణనాథులు ● అబ్బురపరుస్తున్న సెట్టింగ్‌లు

బోధన్ టౌన్: భక్తుల నుంచి విశేష పూజలందుకునేందుకు గణనాథుడు వాడవాడలా కొలువుదీరాడు. ఎక్కడచూసినా గణేష్ మండపాలే దర్శనమిస్తున్నాయి. ఉదయం, సాయంత్రం వేళ మండపాల్లో నిర్వాహకులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. పట్టణంలోని రాకాసిపేట, బోధన్, పాత బోధన్, శక్కర్‌నగర్, హనుమాన్‌టెకిడి తదితర ప్రాంతాల్లో భారీసెట్టింగ్‌లతో గణనాథుడి ప్రతిమలను ప్రతిష్ఠించారు. అంబేద్కర్ చౌరస్తాలోని మహారాజా గణేష్ మండలి వద్ద సీతమ్మ అగ్నిప్రవేశం, బతుకమ్మ ఆటలతో చేసిన సెట్టింగ్ భక్తులను విశేషంగా ఆకట్టుకుంటుంది. తట్టికోటలోని నిఖిల్ దామ్‌లో సిద్ధిబుద్ధి వినాయకుడు, శుభ్, లాభ్‌తో ఏర్పాటుచేసిన విగ్రహాలు అదర్స్‌గా నిలుస్తున్నాయి. బ్రాహ్మణగల్లీలో సార్వజనిక్ గణేష్ మండలి ఆధ్వర్యంలో గోవధ నిషేధమంటూ గోమాతను పూజించాలంటూ ఏర్పాటుచేశారు. అలాగే రాకాసిపేట, శక్కర్‌నగర్ ఇలా అనేక ప్రాంతాల్లో గణనాథుడి ప్రతిమలు, సెట్టింగ్‌లు ఆహూతులను అబ్బురపరుస్తున్నాయి. శివపార్వతులతో కలిసి బొజ్జ గణపయ్య, లంబోదరుడిగా భారీకాయంలో గణనాథుడు, ఇలా అనేక రూపాల్లో గణనాథుడి ప్రతిమలు ఆకట్టుకుంటున్నాయి. వినాయక చవితి నవరాత్రుల్లో భక్తుల నుంచి విశేష పూజలందుకుంటున్న గణపయ్యను కొలిచేందుకు భక్తులు తహతహలాడుతున్నారు. సాయంత్రం వేళ భజన కార్యక్రమాలతో యువత సందడి చేస్తున్నారు. భక్తిపారవశ్యంలో ముంచెత్తే గీతాలతో మండపాలు మార్మోగుతున్నాయి.


సీతమ్మ అగ్ని ప్రవేశం, బతుకమ్మ ఆటలతో ఏర్పాటుచేసిన సెట్టింగ్

ఇంటర్వ్యూ
రెవెన్యూ రికార్డుల శుద్ధీకరణ


విఠల్, తహసీల్దార్, కోటగిరి

ఆంధ్రజ్యోతి: మండలంలో రెవెన్యూ రికార్డుల శుద్ధీకరణ ఎంతవరకు వచ్చింది?

తహసీల్దార్: మండలంలో ఇప్పటి వరకు 12 గ్రామాల్లో రెవెన్యూ రికార్డుల సర్వే పూర్తయింది. రైతుల పేర్లు, సర్వే నెంబర్లు సవరించే కార్యక్రమం కొనసాగుతుంది.

ఆంధ్రజ్యోతి: మండలంలో సాదాబైనామా ప్రక్రియ ఎంతవరకు పూర్తయింది?

తహసీల్దార్: సాదాబైనామా కింద మండలంలో 590 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో 60శాతం ప్రక్రియను పూర్తిచేశాం.

ఆంధ్రజ్యోతి: మండలంలో ఇసుక అక్రమ రవాణా కొనసాగుతుందా? అక్రమ రవాణాను అరికట్టేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

తహసీల్దార్: మండలంలో ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు కఠిన చర్యలు చేపట్టాం. ఆర్ఐ, పట్వారీలు రాత్రివేళ తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఎవరైనా ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం.

- కోటగిరి

లెన్స్ స్టోరీ
రహదారి పక్కన ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించరూ..



వర్ని మండలంలోని తగిలేపల్లి బస్టాండ్ సమీపంలోని వర్ని-కోటగిరి ప్రధాన రహదారిపై ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా మారింది. వర్ని, కోటగిరి, రుద్రూరు మండలాల రహదారి పక్కనే ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్ ఉండటంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వెంటనే ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

- వర్ని

అలీసాగర్ చెరువు నీటి విడుదల

ఎడపల్లి: నిజామాబాద్ మండలంలోని మాసానిచెరువుకు సోమవారం ఎడపల్లి మండలంలోని అలీసాగర్ చెరువు నీటిని విడుదల చేసినట్లు ఇరిగేషన్ ఏఈ షరీఫ్ తెలిపారు. ఆ శాఖ ఎస్ఈ, డీఈ, ఇతర ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నీటిని కిందికి విడిచిపెట్టినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం చెరువులో పూర్తిస్థాయి నీటినిల్వవుందని, ఇంకా చెరువుకు ఇన్‌ఫ్లో కొనసాగుతుందన్నారు.

శివాలయం హుండీ లెక్కింపు

బోధన్ టౌన్: పట్టణంలోని శివాలయం హుండీని సోమవారం లెక్కించారు. ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి హుండీ లెక్కింపును ప్రారంభించారు. లక్షా 81వేల 712రూపాయల ఆదాయం హుండీ ద్వారా సమకూరినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పాలేవార్ సాయినాథ్, దేవాదాయ ఇన్స్‌పెక్టర్ కమల, బీర్కూర్ బుజ్జి, హరికాంత్‌చారి, భరత్‌యాదవ్, కొండ్ర వెంకటి తదితరులు పాల్గొన్నారు.

రేపు ఫుడ్ అండ్ టెక్నాలజీ కళాశాల నూతన భవనం ప్రారంభం

రుద్రూరు: స్థానికంగా రెండేళ్ల కిందట ఏర్పాటైన ఫుడ్ అండ్ టెక్నాలజీ కళాశాల విద్యార్థుల చదువులు పాత భవనంలోనే కొనసాగాయి. గతేడాది నుంచి నూతన భవనం పనులు ప్రారంభమై పూర్తికావడంతో ఈ నెల 30వ తేదీన రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభిస్తున్నట్లు రుద్రూరు వరి, చెరకు పరిశోధనా కేంద్రం అధిపతి శ్రీనివాస్ తెలిపారు.

'సమష్టి కృషితో గ్రామాభివృద్ధి'


రోడ్లపై మొరం పోయిస్తున్న సర్పంచ్

రుద్రూరు: సమష్టి కృషితో రుద్రూరు గ్రామాన్ని అభివృద్ధి చేసుకుంటామని సర్పంచ్ ఇందూరి చంద్రశేఖర్ అన్నారు. వర్షాలకు బురదమయమైన మండలం రుద్రూరు గ్రామ కాలనీల్లోని రోడ్లపై సోమవారం మొరం వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాభివృద్ధికి ప్రతీఒక్కరు సహకరించాలన్నారు. వినాయకచవితి, బక్రీద్ పండుగలను కలిసి మెలిసి ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. పండుగలకు కావాల్సిన ఏర్పాట్లను చేస్తున్నట్లు ఆయన తెలిపారు. గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సర్పంచ్ చేస్తున్న కృషి అభినందనీయమని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సంజీవ్‌రెడ్డి, ఉప సర్పంచ్ మొద్దుల నర్సయ్య, మాజీ సర్పంచ్ తోట శంకర్, కొడె శంకర్, గంగారాం తదితరులు పాల్గొన్నారు.

'మధుమలాంచ జూనియర్ కళాశాలను తరలిస్తాం'

బోధన్: స్థానిక అంబేద్కర్ చౌరస్తాలోనున్న మధుమలాంచ ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనాలు శిథిలావస్థకు చేరుకోవడంతో విద్యార్థులకు అసౌకర్యంగా మారాయని, కళాశాలను వేరే చోటుకు తరలించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆర్‌జేడీ సుహాసిని అన్నారు. సోమవారం కళాశాలను పరిశీలించిన ఆమె విలేకరులతో మాట్లాడుతూ, కళాశాలలోని తరగతి గదులు పెచ్చులూడి శిథిలావస్థకు చేరుకున్నాయన్నారు. కళాశాలను మధుమలాంచ ఉన్నత పాఠశాల ఆవరణలోకిగానీ, అజాంగంజ్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలోకిగానీ మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందుకుగానూ ఆయా పాఠశాలలను పరిశీలించడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు సౌకర్యవంతంగా ఉండే విధంగా కళాశాలను మారుస్తామన్నారు. కళాశాల మార్పుపై ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు. అనంతరం కళాశాల అధ్యాపక బృందం ఆర్‌జేడీని పూలమాలలు, శాలువలతో సన్మానించారు. కార్యక్రమంలో డీవీఈవో ఒడ్డెన్న, ప్రిన్సిపాల్ లత, అధ్యాపకులు ఉన్నారు.

కోటగిరి ఆసుపత్రిలో కు.ని శస్త్రచికిత్సలు

కోటగిరి: స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు నిర్వహించారు. కుట్టు లేకుండా 44మందికి ఈ శస్త్రచికిత్సలు జరిపారు. 54మందికి కుటుంబ నియంత్రణ చికిత్సలు జరపాల్సివుండగా, పదిమందికి వివిధ కారణాలతో శస్త్రచికిత్సలు నిర్వహించలేదని వైద్యాధికారిణి విద్య తెలిపారు. కోటగిరి ఆసుపత్రిలో ఒకేరోజు ఇన్ని చికిత్సలు నిర్వహించడం ఇదే ప్రథమమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణులు శ్వేత, సమత, వైద్యసిబ్బంది రవి, దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

పేదింటి పెళ్లికి యూత్ సభ్యుల చేయూత

రుద్రూరు: మండల కేంద్రంలోని అంగడిబజార్‌కాలనీకి చెందిన ఎండీ.సలీం నిరుపేద కుటుంబం కావడంతో ఇంట్లో ఆడబిడ్డ పెళ్లి ఉండటంతో ఇబ్రా వీఎంఆర్ యూత్ ఆధ్వర్యంలో సోమవారం చేయూతనందించారు. పెళ్లికి కావాల్సిన టెంటు సామాగ్రి, భోజన ఖర్చులు తాము చూసుకుంటామని ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు. నిరుపేద కుటుంబంలోని ఆడబిడ్డ పెళ్లి చేయడం భారంగా మారడంతో తమ వంతు సహకారాన్ని అందిస్తున్నట్లు యూత్ సభ్యులు పేర్కొన్నారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు ఫెరోజ్‌పటేల్, అమ్జద్, ముక్త్యార్, ఇస్మాయిల్, షేక్‌గౌస్ తదితరులు పాల్గొన్నారు.

రేపు టీఆర్ఎస్ బోధన్ నియోజకవర్గ సమావేశం

బోధన్: టీఆర్ఎస్ బోధన్ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం ఈ నెల 30న నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి వెంకటేశ్వర్‌రావుదేశాయ్ తెలిపారు. ఉదయం పదకొండు గంటలకు అప్పా ఫంక్షన్ హాలులో సమావేశం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే షకీల్ ముఖ్య అతిథిగా హాజరవుతారని, నియోజకవర్గంలోని రెంజల్, నవీపేట, ఎడపల్లి, బోధన్ మండలాల, బోధన్ పట్టణ కార్యకర్తలు, నాయకులు హాజరుకావాలన్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

రెంజల్: మండలంలోని కూనేపల్లి పంచాయతీ పరిధి కిసాన్‌తండా వద్ద సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో కూనేపల్లికి చెందిన రొడ్డా సాయిలు అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. నవీపేట నుంచి స్వగ్రామం కూనేపల్లికి వెళుతున్న ఆయనను గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ఆతని రెండు కాళ్లు విరిగిపోయాయి. గాయపడిన ఈతనిని సమీపంలోనివారు 108 వాహనంలో నిజామాబాద్ జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. ఆయన కోమాలో ఉన్నట్లు 108 సిబ్బంది తెలియజేశారు.

యంచ గోదావరి వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన


నిమజ్జన ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఇన్‌చార్జి కలెక్టర్, పోలీసు కమిషనర్

నవీపేట: మండలంలోని యంచ గోదావరి వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్లను ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి, పోలీసు కమిషనర్ కార్తికేయ సోమవారం పరిశీలించారు. వచ్చే నెల 5న నిర్వహించే గణేష్ నిమజ్జనాన్ని పురస్కరించుకుని గోదావరి వద్ద నాలుగు భారీ క్రేన్‌లు, లైటింగ్, బోటింగ్‌తోపాటు గజ ఈతగాళ్లను ఏర్పాటుచేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే గణేష్ నిమజ్జనం సందర్భంగా గోదావరి బ్రిడ్జి సమీపంలో బారికేడ్లను ఏర్పాటుచేయాలని సూచించారు. గతేడాది యంచ గోదావరిలో జిల్లాలోని వివిధ ప్రాంతాలతోపాటు పలు జిల్లాల నుంచి సుమారు 3,500 భారీ విగ్రహాలను నిమజ్జనం చేశారని, ఈయేడాది అంతకంటే ఎక్కువగా నిమజ్జనానికి తరలివచ్చే అవకాశముందని అధికారులు పేర్కొన్నారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా యంచ గోదావరి వద్ద అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లను పూర్తిచేయాలని స్థానిక అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ఆర్డీవో వినోద్‌కుమార్, నిజామాబాద్ కార్పొరేషన్ కమిషనర్ నాగేశ్వర్‌రావు, ఏసీపీ ఆనంద్‌కుమార్, నిజామాబాద్ నార్త్ రూరల్ సీఐ బుచ్చయ్య, ఎస్ఐ రవీందర్‌నాయక్, తహసీల్దార్ అనిల్‌కుమార్, ఎంపీడీవో సయ్యద్‌సాజిద్‌అలీ, రెవెన్యూ, ఆర్ అండ్ బీ, ఫిషరీస్, విద్యుత్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్రగాయాలు

నవీపేట: మండల కేంద్రంలోని స్కాలర్స్ పాఠశాల సమీపంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఖదీర్ అనే యువకుడికి తీవ్ర గాయాలయ్యాయని ఎస్ఐ రవీందర్‌నాయక్ తెలిపారు. నవీపేటకు చెందిన ఖదీర్, షేక్ ఇర్ఫాన్ బైక్‌పై నిజామాబాద్ నుంచి నవీపేట వైపు వెళ్తుండగా తమ ముందున్న ఆటోను ఓవర్‌టేక్ చేసే సమయంలో బైక్ అదుపు తప్పి గాయాలపాలయ్యారన్నారు. ఖదీర్‌కు తీవ్రగాయాలు కాగా, షేక్ ఇర్ఫాన్ స్వల్ప గాయపడ్డాడని, వీరిని 108లో జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించామన్నారు.